Scott. II—48—21,640-19-1-17.

# Home (1917) Department.
(Education)

Ordinary SERIES.

**G.O. No.** 959.

**DATED** 20-7-1917

INDEXED

[Despatch Abstract.]

Books and publications.

Informing the Assistant Secretary Balasaraswati Library, Angaluru, Kistna district, that Government regret their inability to sanction the free supply to the Library of the official publications other than those already sanctioned .

PAPERS PUT UP WITH CURRENT No.

Papers of the department to which the current belongs.

| Number. | Date. | Original (=O) or spare copy (=S.C.). | Remarks. (In this column such of the papers as have been removed for copying, printing, etc., should be marked with a cross.) | Initials of Referencer with date in token of return to Reference department |
|---|---|---|---|---|
| | | | | |

Papers of other departments.

| Department. | Number | Date. | Original (=O.) or spare copy (=S.C.) | Initials with date of (1) Referencer acknowledging returns of the paper concerned or (2) Despatcher to denote the return of the papers to the department concerned. |
|---|---|---|---|---|
| | | | | |

1

7 - JUL 1917

To
The Secretary of the Government of Madras

2

Edu
C. No. 580 R
Reg 7.7.17

Most honoured Sir,

We the managing Committee of Balasaraswati Library have unanimously passed a resolution to express our heartful thanks to the government of Madras and to M.R.Ry R. Ramachendrarao garu the secretary of Madras government for the helps they rendered of sanctioning freely all the telugu publications of Madras government to the above said Library.

V. Ref G.O. No. 791 Home Edn 14.6.17 (R)

We remain

Yours obediently

Angalur.
2. 7 - 1917

The managing Committee

A. Ramasastrulu.
Assist secretary.
Balasaraswaty pustaka Bhandagaram
Angalur.
Kistna district.

శ్రీ బాలసరస్వతీ పుస్తకభాండాగారము.
అంగలూరు.
కృష్ణాజిల్లా.

MADRAS HOME DEPARTMENT
8 JUL 1917

Edu^n
C. No. 587
Regd 9.7.17

To The Secretary of the government of Madras.

The humble request of the managing Committee of the Balasaraswati library of Angaluru, Kistna Dt:

Most honoured Sir,

(R) 1) We have received with heartful thanks the G.O. no 791 of 14th June of 1917. We could not show some other gratitude for the helps your honour have rendered, except mere thanks.

But to day to our greatest surprise we received only 4 books cost of 0-6-3 from the Press superintendent of Madras with a letter telling that the others are not available in telugu. We never thought of receiving such a small number of books from the government.

2) Now we request your honour to be kind enough to sanction all the books (acts with amendments; regulations; agricultural. Educational and sanitary etc books, published in the catalogue by the governments of Madras & India.

If the above books are not available in telugu please let us have them even in ~~telugu~~ English. This is the only boon that we request your honour to be kind enough to sanction.

3) The books sent by the Press superintendent of Madras.

| | | |
|---|---|---|
| Rs 0-1-0 | one copy of | studies for elementary schools for boys |
| 0-4-0 | " | portions of the Madras educational rules which relate to elementary schools. |
| 0-1-0 | " | Plague regulations in fource outside the Presidency Town. |
| 0-0-3 | " | A lesson on malaria. |

4) With this we enclosed our last year's annual report to your kind perusal. Specially we request your honour

to glance at the opinions of district Collectors & others.

For this act of kindness we shall everbound to pray God

Angaluru
2-7-1917

We remain
Yours obediently
The managing Committee
. . . . . . . . .

A. Ramasastrulu.
Assistant Secretary.

Bala saraswaty pustaka Bhandagaram
Angalur.
Kistna district

శ్రీ బాలసరస్వతీపుస్తకభాండాగారము
అంగలూరు
కృష్ణాజిల్లా

శ్రీ

# బాల సరస్వతీ పుస్తక భాండాగారము,

## అంగలూరు.

స్థాపితము 1912 సం.

---

## పంచమ వార్షికచర్య.

(1916 సం॥ ర కార్యనివేదనము.)

కృష్ణాస్వదేశీముద్రాక్షరశాల,
మచిలీపట్టణము.

1917.

# ఉద్దేశములు.

1. బాలికలకును బాలురకును విద్యయందుఁ బ్రోత్సాహముఁ గల్గించుట. పరీక్షించి బహుమతు లిచ్చుట.

2. గ్రంథములను, వార్తాపత్రికలను సంపాదించి యందఱకును ఉచితముగాఁ జదువనిచ్చుట.

3. ఉపన్యాసకులను, విద్వాంసులను బ్రార్థించి జ్ఞానదాయకములగు యుపన్యాసముల నిప్పించుట. మ్యాజిక్ లాంతరు ప్రదర్శించుట.

4. ఆంధ్రదేశమునఁగల భాండాగారముల మాశాఖాసంఘములుగాఁ జేర్చుకొని శక్తికొలఁది చేయూత నొసఁగుట.

5. నీతిబోధకములైనట్టియు, దేశాభివృద్ధికరములైనట్టియు వ్యాసములను, పత్రికలను, పుస్తకములను వ్రాయించి అచ్చువేయించి ...లరకుఁ బంచిపెట్టుట, విక్రయించుట.

6. ఇంటికిఁ గ్రంథములఁ దీసికొనిపోవువారియొద్ద స్వల్పమగు చందాను తీసికొని భాండాగారమును పోషించుచు చందాదారులకు లాభముఁ జేయుట.

7. స్త్రీలకుఁ గోరినగ్రంథముల నుచితముగా నిండ్లకు జదువనిచ్చి స్త్రీవిద్యను బ్రోత్సాహపరచుట మొ॥

8. బీద విద్యార్థుల కుచితముగా విద్య చెప్పించుట. రాత్రిపాఠశాలలు స్థాపించుట.

9. తాళపత్రగ్రంథములను సంపాదించి అందు బ్రసిద్ధములగు వాని ముద్రించుట.

10. ఆంధ్రదేశోద్ధరణకై జీవితము ధారవోసిన మహామహులను కవులను స్మరించుచు వారి జ్ఞాపకార్థ మేదేని చేయ శక్తికొలఁది బ్రయత్నించుట మొ॥

శ్రీ

# బాల సరస్వతీ పుస్తక భాండాగారము,

## అంగలూరు.

స్థాపితము 1912 సం.

### ప్రధాన పోషకులు

శ్రీయుత అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య ప్రొప్రయిటరుగారు, సిద్ధాంతం.

### పోషకులు

శ్రీయుత జమ్ముల నరసింహారావుగారు, తుళ్లూరు.

శ్రీయుత లింగం. సు. వీరభద్రుడుగారు, బొమ్ములూరు.

### కార్యనిర్వాహకసంఘము

1 త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు, అధ్యక్షుడు.

2 తిపిర్నేని రామయ్యగారు, కోశాధిపతి.

3 దుగ్గిరాల పూర్ణయ్యగారు, కార్యదర్శి.

4 ఆరెకపూడి రామశాస్త్రులుగారు, సహాయకార్యదర్శి.

5 తిపిర్నేని వెంకటాద్రయ్యగారు.

6 యర్నేని నాగయ్యగారు.

7 తిపిర్నేని లక్ష్మీపెరుమాళ్లుగారు.

8 ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు, మునిసిఫ్.

9 త్రిపురనేని లక్ష్మీపెరుమాళ్లుగారు.

10 దుగ్గిరాల చినసర్సయ్యగారు.

11 గొట్టిపాటి సూర్యనారాయణగారు.

12 త్రిపురనేని సుబ్రహ్మణ్యముగారు.

13 బొప్పన వెంకటసుబ్బయ్యగారు.

14 త్రిపురనేని రామశాస్త్రుల్లుగారు.

15 దుగ్గిరాల వెం. పూర్ణయ్యగారు.

సహాయులు.

1 వీరపనేని బసవయ్యగారు, అడ్డాడ.

2 ధూళిపాళ్ల మురహరిరావుగారు, మొగలరాజపురం.

3 వల్లూరుపల్లి సర్సయ్యగారు, పెరిసేపల్లి.

4 శింగవరపు వెంకటరత్నముగారు, కొమరవోలు.

5 మంద సుబ్బయ్యగారు, డోకిపర్రు.

6 ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు.

7 పాలావర్థుల కామేశ్వరరావుగారు.

---

శ్రీ

# బాలసరస్వతీ పుస్తక భాండాగారము.

## సంగ్రహ చరిత్ర.

ఆర్యమహాజనులారా!

మన భారత సామ్రాజ్యలక్ష్మికి దివ్యతర శోభాకృతిని కల్గింపవలెనన్న, మన మాతృదేవతాశ్రుధారాస్రవంతి నింకించి, ఆనంద రసప్రవాహమున నోలలాడింపవలెనన్న, భారతీయుల శేముషీ విశేష మిట్టిదని పరదేశీయుల హృదయదర్పణములం ప్రతిబింబిత మొనర్పవలెనన్న, ఆర్థిక, నైతిక, మత, రాజ్యాంగాది వివిధవిషయముల నుద్బోధించు, కళాశాలలు, సేవా సంఘములు, గ్రంథ భాండాగారములు, సముద్ర తరంగముల వలె విజృంభింపవలెను. దేశీయు లెల్లరు దేశకల్యాణమునకు మూలస్వరూపిణియగు సరస్వతీ మహాదేవిని తాండవింపజేయుటకు, ఏ ప్రతిష్ఠాపనలు, ఏ యుద్యమములు, ఏ సూత్రములు గలవో, వాటినన్నింటిని స్థాపించి, స్వీకరించి, మాతృదేవి నారాధించి, ఆమె వినిర్మల కటాక్షవీక్షణములకు పాత్రులు గండు. మా పుర బాలకు లీ సదుద్దేశముచేతనే బాలసరస్వతీ దేవిపేర (సంక్రాంతిపండుగ) 1912 సం॥ జనవరి 14 వ తేదీని 248 గ్రంథములతో నొక పుస్తకాలయమును నెలకొల్పిరి. 1915 వ వత్సరాంతమునకే 2057 గ్రథములను, 3000 గజముల స్థలమును సంపాదించితిమి. 76 గురు చందాదారులును, 42 రు స్త్రీ పాఠకురాండ్రును గలరు.

## —♦ చతుర్థ వార్షికవృత్తాంతము ♦—

ఇట్టిస్థితికిఁ గొనితేబడిన మాభాండాగారపు చతుర్థ వార్షికోత్సవము, ఆంధ్రదేశోద్ధారక శిరోమణులగు శ్రీయుత కొండ వెంకటప్పయ్య పంతులుగారి యాధిపత్యముక్రింద జరుపబడునని ఆహ్వానపత్రికల నంపితిమి. ఇంతలో శ్రీ వెంకటప్పయ్యపంతులుగారు "నేను తీవ్రమగు జ్వరబాధచే లేవలేని దుస్థితియందున్నాను" అని పిడుగువంటి తంతివార్త నంపిరి. మరుసటి దినంబున పంతులుగారు తమ యధ్యక్షోపన్యాసమునుఁ బంపిరి. ఇట్టిస్థితిలో సాంఘికుల హృదయతాపమును వర్ణింప నేరితరము? మధ్యాహ్నము 1 గంటకు పలు పురముల నుండి విచ్చేసిన మహనీయులతోడను, విద్యార్థిబృందముతోడను, చిత్రవిచిత్రవర్ణ రంజితములగు జాతీయపతాకములతోడను, సకల వాద్యములతోడను, జాతీయగీతములతోడను, జయజయ ధ్వనులతోడను నగరసంకీర్తనముఁ గావించి, బహువిధ తోరణాద్యలంకృతమై, మహాపురుషుల చిత్రపట విరాజితమై, పండితశిఖామణులతో, కవీశ్వరులతో, నారీలోకముతో, విరాజిల్లు పెద్ద పందిరియందు ప్రవేశించిరి. అత్తరి శ్రీయుత ముట్నూరి కృష్ణారావుపంతులుగారును, భోగరాజు పట్టాభి సీతారామయ్య బి. ఎ. యమ్. బి. సి. యమ్ గారును, ఎ. సూర్యనారాయణ, బి. ఏ. యల్. టి. గారును, పిళ్లారిశెట్టి నారాయణరావునాయడు బి. ఎ. బి. యల్. (డిస్ట్రిక్టుకోర్టుమునిసిఫ్) గారును, కె. మార్కండేయశాస్త్రి బి. ఏ. గారును, అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, మల్లెల శివరామకృష్ణయ్య ప్రొప్రయిటర్లు గారును, పర్వతనేని మల్లిఖార్జునుడుగారును, లింగం నాగభూష



ణముగారును, కోవెలమూడి గోపాలకృష్ణయ్య బి. ఏ. బి. ఎల్. గారును, సూరి వెంకటనరసింహము బి. ఏ. బి. ఎల్. గారును, కోన సీతారామరావు ఎం. ఎ. గారును, ఉన్నత సింహాసనారూఢులైరి. ఈశ్వర ప్రార్థనతోడను, జాతీయగీతములతోడను, సభాకార్యక్రమము ప్రారంభింపఁబడెను. పిమ్మట మా భాండాగార సంఘాధ్యక్షులగు శ్రీయుత త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు తమయుపన్యాసమును ముగించినపిదప వచనరచనావిశారదులును, దేశాభిమాన శిరోమణులును, స్వార్థత్యాగులును, అగు శ్రీయుత ముట్నూరి కృష్ణారావుపంతులుగారిని సభాపీఠ మలంకరింపుడని సభ్యులెల్ల రేకగ్రీవముగ వేడిరి. పదంపడి శ్రీ కృష్ణారావుగారు భావోద్రేకముగ, జనరంజకముగ, మృదుమధురముగ, సంక్షిప్తముగ నుడివి, ప్రారంభోపన్యాసమునుఁ జదివిరి. ఆరసము నాస్వాదించి సభ్యులెల్లరు భ్రమితులై కరతాళధ్వనులు సల్పుచుండ, శ్రీకృష్ణుడు లేచి "మీ కరతాళధ్వనుల నేనపేక్షించుటలేదు. మాతృపూజకై, మాతృప్రసాదమునకై పిడికెడుభిక్ష పెట్టుడని" యధరాగ్రము నుండి బహిర్గతమైనప్పుడే ధనవర్షము వర్షించినదో యన్నటుల 680 రూప్యంబులు ప్రోగైనవి. అధ్యక్షుని యంత్యోపన్యాసానంతరము, సభికులకును, అగ్రాసనాధిపతికిని కృతజ్ఞతాపూర్వక వందనంబులఁ దెల్పినపిదప వందేమాతరధ్వనులతో సభ ముగిసినది. నాటిరాత్రి శ్రీయుత తి. మద్దిరామదాసుగారు హరికథాకాలక్షేపముఁ గావించిరి. నాటిరాత్రి శ్రీ పొట్లూరి వీరరాఘవయ్యగారి మృదంగ వాద్యప్రభావము వర్ణనాతీతము. ఈవత్సరము మా భాండాగారమున 2600 ఆంధ్రగ్రంథములును, 135 పత్రికా

సంపుటములును, 25 తాళపత్రగ్రంథములును, 120 సంస్కృత కావ్యములును, 300 ఆంగ్లేయ గ్రంథములును గల్గవు. మరియు 71 రు చందాదార్లతోడను, 75 స్త్రీ పాఠకురాండ్రతోడను విరాజిల్లుచున్నది. జనసామాన్యమునకు రాజకీయమునుగూర్చియు, శారీర భూగోళ శాస్త్రముల గురించియు బోధించుటకు పెద్దపెద్ద పటములను సముపార్జించితిమి. దీని యభివృద్ధినిఁ గాంచి ప్రభుత్వమువారు కొంత సాయపడు చెంతయు సంత సంబ. ఈ భాండాగార పక్షమున స్థాపింపఁబడిన గోక్లే రాత్రి ధర్మపాఠశాలను ప్రభుత్వమువా రనుమతించి 64 రూపాయల గ్రాంటు నొసంగిరి. భాండాగారాభివృద్ధికిఁ దోడ్పడుచున్న సాంఘికుల దేశసేవ ముందు నివేదింపఁబడును.

1915 సంవత్సరము జనవరి లగాయతు అక్టోబరువరకును, 1915 సంవత్సరము నవంబరు లగాయతు 1917 సంవత్సరము మార్చివరకును భాండాగారము పొందిన వృద్ధిక్షయములు.

| విషయము. | | 1915. | 1916. |
|---|---|---|---|
| చందాదారులు | ... | 76 | 71 |
| గ్రంథము లిండ్లకుఁ దీసికొనిపోయి పఠించు స్త్రీలు | ... | 42 | 75 |
| ప్రతిదినము సరాసరి భాండాగారమునకువచ్చు చదువరులు | ... | 26 | 30 |
| భాండాగారపు తెలుగు గ్రంథములు | ... | 1850 | 2384 |
| సంస్కృత గ్రంథములు | ... | 88 | 120 |
| తాళపత్రి గ్రంథములు | ... | 25 | 25 |
| పత్రికాసంపుటములు | ... | 94 | 135 |
| పత్రికలు, గ్రంథమాలలు | ... | 32 | 33 |
| ఇతర గ్రంథములు | ... | 50 | 100 |
| ఇంగ్లీషు గ్రంథములు | ... | ... | 300 |



1915 సంవత్సరం నవంబరు లగాయతు 1917 సంవత్సరము మార్చి 33 తేదీవరకు ఆదాయ వ్యయముల పట్టిక.

| విషయము. | | జమ. | | | ఖర్చు. | | |
|---|---|---|---|---|---|---|---|
| గతసంవత్సరపు నిలవ | ... | 95 | 9 | 4 | | | |
| చందాదారులవల్ల జమ | ... | 85 | 0 | 0 | | | |
| విరాళములు, ఉత్సవముకు | ... | 22 | 8 | 0 | | | |
| వివాహపు కట్నములు | ... | 17 | 0 | 0 | | | |
| వార్షికోత్సవమునకు తెచ్చిన వస్తువులు, వగైరా అమ్మకంవల్ల | ... | 29 | 2 | 9 | | | |
| గోక్లే రాత్రిధర్మపాఠశాలకు ప్రభుత్వమువా రొసంగిన గ్రాంటు | ... | 64 | 0 | 0 | | | |
| ఇంతవరకు జిల్లాబోర్డు వా రొసంగినది | ... | 49 | 14 | 0 | | | |
| 1915 సం॥ కు కమ్మమహాజన సంఘమువా రిచ్చినది | ... | 35 | 0 | 0 | | | |
| భాండాగారపు స్థలములో పంటవల్ల | ... | 38 | 9 | 0 | | | |
| మొత్తము | ... | 436 | 11 | 1 | | | |
| ఖర్చులు:—కాగితములు వగైరాకు | ... | | | | 5 | 2 | 3 |
| పత్రికలకు | ... | | | | 30 | 15 | 6 |
| ఉత్సవముకు | ... | | | | 145 | 7 | 9 |
| దీపపు ఖర్చు | ... | | | | 9 | 2 | 6 |
| పోస్టేజి | ... | | | | 13 | 15 | 3 |
| బైండింగు | ... | | | | 22 | 4 | 3 |
| ఉపకరణములు | ... | | | | 17 | 2 | 0 |
| గ్రంథములు | ... | | | | 20 | 11 | 6 |
| చిల్లరఖర్చు రాత్రిపాఠశాల | ... | | | | 25 | 13 | 6 |
| కోశాధిపతికిచ్చిన ఖర్చు | ... | | | | 12 | 8 | 0 |
| అద్దె | ... | | | | 32 | 2 | 0 |
| భాండాగారాధిపతికి 5 మాసములకిచ్చినజీతం | | | | | 40 | 0 | 0 |
| మొత్తము | ... | | | | 375 | 4 | 6 |
| ఖర్చు పోను నిలవ | ... | 61 | 6 | 7 | | | |
| కోశాధిపతిగారి యొద్ద నిలవ అసలు | ... | 170 | 14 | 0 | | | |
| మొత్తము నిలవ | ... | 232 | 4 | 7 | | | |
| రావలసిన బాకీలు | ... | 400 | 0 | 0 | | | |

## 1916 సం॥ కార్యక్రమము.

### కార్యనిర్వాహక సభలు, సార్వజనిక సభలు.

ఈవర్షమున భాండాగార కార్యములను నిర్వర్తించుటకు 3 సభలు మాత్రమే జరుపబడినవి. మత, సాంఘిక, రాజకీయాది విషయములగూర్చి పండ్రెండు సభలు జరుపబడినవి. జాతీయవికాసప్రదంబులగు పర్వదినంబులందుగూడ సభల గావించితిమి.

### పరీక్షలు, బహుమతులు, తాళపత్ర గ్రంథసంపాదన.

గతసంవత్సరము లందువలెనే మాగ్రామ పాఠశాలయం దుత్తీర్ణులగు బాలికలకు బహుమతులొసంగితిమి. కాని పరిషత్తును నెలకొల్పలేనందులకు జింతిల్లుచున్నారము. గతవత్సరమున నెల దినములు, ఎండయు, వానయుననక బాల విద్యార్థి సాంఘికులు గుంటూరు మండలమున పలు నష్టకష్టముల సహించి సంచారముజేసి 25 తాళపత్ర గ్రంథముల సంపాదించిరి. ఈవత్సరమున తత్సాంఘికులం దొకరు మృతిజెందుటజేసి వెచ్చటకు బోవుటకు వీలుపడినదికాదు. తద్విషయమును ముందు విన్నవింతు.

### గోఖ్లే రాత్రిపాఠశాల.

ది 28-2-1915 వ తేదీని కీర్తిశేషులగు గోపాలకృష్ణ గోఖ్లేగారి జ్ఞాపకార్థమును, నిమ్నజాత్యుద్ధరణ కొరకును, రాత్రి ధర్మపాఠశాలను, యిద్దరు విద్యార్థులతో స్థాపించితిమి. గతవత్సరమున 32 విద్యార్థులు గలరు. అందీవత్సరమున కొందరు విద్యార్థులు అన్యగ్రామములకు పోవుటచే విద్యార్థుల సంఖ్య



తగ్గినది. ప్రభుత్వమువా రాపాఠశాలాభివృద్ధికి సంతసిలి తద్వత్సరమునందే యీపాఠశాలను రికగ్నైజుచేసి యీవత్సరమున రు 64-0-0 గ్రాంటు నిచ్చిరి. రెండు వత్సరములందే కొందరు బాలురు మూడవ తరగతియం దున్నారని తెల్పుటకు గర్వించుచున్నారము. వేతనము గొనకయే, గతవత్సరంబున పాఠశాలోపాధ్యాయ పదవి నధిష్ఠించి కార్యశూరత్వము జూపిన యుపాధ్యాయులకు మేమెంతయు కృతజ్ఞులము. ఈవత్సరము ప్రత్యేకమొక యుపాధ్యాయుని వేతనముపై నేర్పాటుజేసితిమి. అందలి విద్యార్థులకు, కావలసిన పొత్తములను, పలకలను, కాగితములనుగూడ ధర్మముగ నొసంగుచున్నాము. పాఠశాలాభివృద్ధికై సర్వేశ్వరుని ప్రార్థింపుచున్నారము.

ఈక్రింది పత్రికలును, గ్రంథమాలలును మాభాండాగారము నలంకరించుచున్నవి.

(1) ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక (2) వ్యవసాయ (3) దివ్యజ్ఞాన దీపిక (4) హిందూసుందరి (5) గృహలక్ష్మి (6) కృష్ణా జిల్లా గజెట్ (7) జ్ఞానప్రసాదిని.

### ఆంధ్రాంగ్లేయ పత్రికలు.

ఆంధ్ర దినపత్రిక, శశిలేఖ, కృష్ణా పత్రిక, రవి, దేశమాత, ఆంధ్రప్రకాశిక, ఆంధ్రచంద్రిక, New India, Epiphany (weekly), The Central Hindu College Magazine, (Monthly).

### గ్రంథమాలలు.

1) విజ్ఞానచంద్రిక, (2) ఆంధ్రప్రచారిణి, (3) అనుబంధ గ్రంథమాల, (4) ఆంధ్రభాషాభి వర్ధనీ, (5) లీలావతి,

(6) సుబోధిని, (7) ఆంధ్రసరస్వతీ, (8) ఆయుర్వేదాశ్రమ, (9) వేగుచున్న, (10) నవలా గ్రంథమాల, (11) ప్రొద్దుపొడుపు పువ్వులు, (12) సారస్వతీ నికేతనము, (13) వివేకవర్ధనీ, (14) గ్రంథాలయ సర్వస్వము, (15) విజ్ఞాన సర్వస్వము, (16) ప్రపంచచరిత్ర.

ఇందు ఆంధ్రసాహిత్య, వ్యవసాయ, జ్ఞానప్రసాదిని, ఆంధ్ర దినపత్రిక, శశిలేఖ, కృష్ణా, దేశమాత, Epiphany, The Central Hindu College Magaxine, పత్రికలును విజ్ఞాన చంద్రిక, సుబోధినీ, ఆయుర్వేదాశ్రమ, వేగుచుక్క, నవలా గ్రంథమాల, ప్రొద్దుపొడుపు పువ్వులు, సారస్వత నికేతనము, వివేక వర్ధనీ, గ్రంథాలయ సర్వస్వము, గ్రంథమాలలును భాండాగార సంఘముచే దెప్పింపబడుచున్నవి.

వందనములు.

ఇవిగాక, దివ్యజ్ఞాన పత్రిక తత్పత్రికాధిపతిగారిచేతను రవి, ఆంధ్రప్రకాశిక, ఆంధ్రభాషాభివర్ధని, లీలావతి ఆరెకపూడి రామశాస్త్రులుగారిచేతను, ఆంధ్రచంద్రిక జూపూడి నాంచారయ్యగారిచేతను, New India సరస్వతి లిటరేచర్ సొసైటీ వారిచేతను, పలుగ్రంథమాలలు కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి గారిచేతను, విజ్ఞాన సర్వస్వము దుగ్గిరాల వెంకట సుబ్బయ్య గారిచేతను, ప్రపంచచరిత్ర తిపిర్నేని వెంకట సుబ్బయ్యగారిచేతను మాభాండాగారమునకు దెప్పింపబడుచున్నవి.

మరియు, హిందూసుందరి, గృహలక్ష్మి, పత్రికల సత్యాతాదరముతో మాభాండాగారమునకు దెప్పించుచున్న శ్రీమతి అట్లూరి శేషమ్మగారికిని, ఉచితముగను, సగము ఖరీదునకును



పత్రికల నంపుచున్న దివ్యజ్ఞాన, ఆంధ్రప్రకాశిక మొదలగు పత్రికాధిపతులకును, పైపత్రికలను దెప్పించి యిచ్చుచున్న మహనీయులకును వందనసహస్రము లర్పించుచున్నాము.

శాశ్వతభవన ప్రయత్నము.

స్వగృహంబులులేని భాండాగారములు శాశ్వతప్రతిష్ఠాపనలు కావనియెంచి భాండాగారభవన నిర్మాణప్రయత్నమునకై ప్రత్యేకసంఘమొకటి యేర్పరుపబడినది. ఈ సాంఘికులు గతవార్షికోత్సవ సమయమున రు 680 లు చందా వేయించిరి. తర్వాత మాపురజనులు కొందరు 400 రూపాయలు యిచ్చునటుల వాగ్దానముం జేసిరి. ఇంకను మూడు నాలుగువందల రూప్యములు లొసగనై యున్నారు. ఇటుకఁ దీయుటకు బాలుర పాఠశాలలోని పాటిమట్టికిని, ఆ యిటుకను కాల్చుటకు మాగ్రామ బోరంబోకలలోనున్న తుమ్మచెట్లకును, దరఖాస్తును చేసియున్నాము. తప్పక మంజూరగునని తమకు దెల్పుటకు గుతూహలమగుచున్నది. ఏదివ్యమూర్తి దేశహితైక కార్యములకు దోడ్పడుచున్నాడో, ఏభక్తాగ్రేసరుడు, విద్యాలయములకు, గ్రంథాలయములకు జేయూతనొసంగుచున్నాడో, ఆ దివ్యతరమూర్తి, ఆ వితరణఖని, అడుసుమిల్లి వంశసంభవుడగు గోపాలకృష్ణయాఖ్యుడు యీభాండాగారమునకు ప్రధానపోషకులుగ జేరి, విశాలమగు మరొక్కభవనమును తనయగ్రజునిపేరిట నిర్మించియిత్తునని వాగ్దానము జేసినారని వెల్లడించుటకు మిక్కిలి సంతసమగుచున్నది. ఆడినమాట తప్పక భవననిర్మాణనిరతులై, సర్వజనసంస్తుతిపాత్రులై, యశోవంతులై, నాచంద్రార్కముగ ప్రకాశితులగుదురుగాక!

పరమేశ్వరుడు వారికి, ఆయురారోగ్యైశ్వర్యములొసగి బ్రోచుగాత! ఈ మాసారంభమున లక్ష్మీపుత్రులును, వితరణఖనియు నగు లింగం నాగభూషణముగారిచే మా భాండాగారభవనమునకు శంఖుస్థాపన చేయబడినది. మా బాలసరస్వతి, యిట్లెంతకాల మీయద్దెకొంపల, పరులపంచల నాశ్రయింపవలయునో? భాషాభిమానులారా! దేశాభిమానులారా! మీశక్తికొలది, మీయుత్సాహముకొలది దానము జేసి మా బాలామణిని రాబోవు వత్సరారంభమున నూతనగృహప్రవేశమును గావింప కడుంగడు ప్రార్థింపుచున్నారము.

### కృష్ణాజిల్లా బోర్డువారి యౌదార్యము.

కృష్ణాజిల్లా కలెక్టరుగారగు శ్రీ (H. H. Burket) దొర వారు ది 17 4-16 తేదీని మా భాండాగారమునకు దయ చేసి మా భాండాగారాభివృద్ధిని గాంచిరి. తరువాత మేము జిల్లా బోర్డువారిని కొంతసహాయమును వేడ శ్రీకలెక్టరు గారును, భాషాభిమానులగు మాజిల్లా బోర్డు సభ్యులును నెలకు రు 10 వంతున నొసంగుటకు సమ్మతించి తమ దేశభాషాభిమానములం జూపిరి. కొలదిరోజుల క్రిందట ప్రత్యేకము మా భాండాగారాభివృద్ధిని విని కృష్ణా కలెక్టరు శ్రీ క్యాంపుబెల్ దొరగారు దయచేసి స్వయముగా గాంచి సంతసించి జిల్లాబోర్డువారి సాహాయ్యమును శాశ్వత సహాయముగ జేయింతునని జెప్పి మాకమిత ప్రోత్సాహమును గల్గించిరి.

### శ్రీ కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డిగారి ధర్మము.

వీరు నెల్లూరు మండలమందున్న అల్లూరు గ్రామకాపురస్థులు, శ్రీమంతులు, విద్యావంతులు, సద్వర్తనులు, దేశాభి



మానులు. వీరు గత కృష్ణామండల సభకు గుడివాడ దయచేసి శ్రీ దివాన్ బహద్దర్ పి. కేశవపిళ్లగారితోడను, పి. నారాయణ రావునాయుడు బి ఏ., బి ఎల్. (డిస్ట్రిక్టు మున్సిఫ్ గుడివాడ)గారి తోడను మా గ్రామమునకు దయచేసి మా గ్రామాభివృద్ధిని విద్యాభివృద్ధిని గాంచినతోడనే మా భాండాగారాభివృద్ధికి రెండువందల రూపాయలు, స్త్రీల భాండాగారమునకు నూరు రూపాయలు నొసంగిరి. మరియు మా భాండాగార భవన నిర్మాణమున కింకను సాహాయమొసగెదనని వాగ్దానము జేసిరి. వారొసగిన ధనముతో మాకడలేని యుద్గ్రంథంబుల స్వీకరించి వారి పేరుతో నొక బీరువా నుంచితిమి.

### మ్యాజిక్ లాంతరు.

జనసామాన్యమునకు జ్ఞానాభివృద్ధిని జేయుటకు మ్యాజిక్ లాంతరుకన్న సత్సాధనంబు వేఱొక్కటి లేదనియెంచి కొందరు దేశాభిమానులు సుమారు రు 300 విలువగల మంచి లాంతరు నీభాండాగారమునకు గొనియిచ్చుటకు సిద్ధముగా నున్నారని తెల్పుటకు మోదమొదవుచున్నది.

### గ్రంథప్రచురణము.

మేమింతవరకు శ్రీ సూర్యరాట్ ప్రభుసమర్పిత తారహారము, శ్రీ వెంకటేశ్వర చెంచయ్య జీవితము, అను రెండు గ్రంథముల మాత్రము ప్రకటింపకల్గితిమి. తద్గ్రంథ విషయములను తన్నామములే బోధింపుచున్నవి. కాన వేరుగ జెప్పుటనవసరము. గ్రంథకర్తలగు శ్రీయుత త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారికిని, దుగ్గిరాల వెంకటసుబ్బయ్యగారికిని మాకృతజ్ఞతాపూర్వక వందనముల దెల్పుచున్నారము. కొలదికాలము

లో జీవధనరక్షిణియును, మహాపశువైద్య గ్రంథమును, అచ్చొత్తింపనై యున్నారము. తద్గ్రంథమును మాభాండాగార పక్షమున ప్రకటించుటకు కాపీరైటు నొసంగిన శ్రీయుత జి. వి. చలపతినాయుడు గారికి మేము కృతజ్ఞులము.

### బైండింగు.

ఈభాండాగారమునకు తెప్పింపబడు గ్రంథముల కన్నింటికిని యిచటనే చక్కని బైండింగు చేయబడుచున్నది. ప్రత్యేకమా పని నొకరు నేర్పుకొనినారు. భాండాగారమునకొక యంత్రముగూడ దెప్పింపబడినది. అందువలన 700 సంపుటములీ వత్సరమున బైండు చేయబడినవి. ప్రస్తుతమీపనిని మా బాల విద్యార్థి సాంఘికులెల్లరు నేర్చుకొని పనిజేయుచున్నారు.

### దేశసేవ.

మా బాలవిద్యార్థిసాంఘికులీ భాండాగారమును స్థాపించినదాది గ్రామాభివృద్ధికిని, భాషాభివృద్ధికిని దోడ్పడుచున్నారు. ఈసంవత్సరము కృష్ణానదీప్రవాహోపద్రవ సమయమున కృష్ణా గుంటూరుమండల బీదజనులకు గలిగిన యిడుముల బాపనెంచి యీ సాంఘికులు కొంతద్రవ్యమును ప్రోవుచేసి బెజవాడలోని సేవకాసంఘమునకు బంపిరి. ఇంటింటికిని దిరిగి ధనమునుగడించు నపుడు వీరుపడిన శ్రమ వర్ణనాతీతము. అత్తరిని వీరి కత్యంత సాహాయ్యమొసంగిన శ్రీ దుగ్గిరాల నాగయ్యగారికి వందనములు. మరియు కలరా మొదలగు అంటువ్యాధులకు తగిన ఔషధముల దెచ్చి స్వగ్రామవాసులకును యితర గ్రామస్థులకును గూడ నుచితముగా నొసగుచున్నారు. వీరు కొలదిరోజుల క్రిందట నొక గ్రామమునుండి వచ్చుచు మార్గమధ్యమున కలరావల్ల బాధ



పడుచున్న ముదుసలిని గొనివచ్చి ఔషధసేవ జేసి రక్షించి పంపినారని తెల్పుటకు సంతసమగుచున్నది. అంతియగాక వీరు పలుగ్రామములకేగి గొప్పగొప్పయుపన్యాసముల నొసంగి ప్రోత్సహించి పలుభాండాగారముల గూడ స్థాపించిరి. శక్తికొలది సర్వకార్యములకును దోడ్పడుచున్నారు.

### విషాదములు.

ఈ భాండాగారమును 5 వత్సరములక్రిందట స్థాపించి యిట్టియభివృద్ధికిం గొనితెచ్చిన పొట్లూరి శ్రీ వెంకటేశ్వర చెంచయ్యగారు బాల్యముననే కాలధర్మమునొందినారని తెల్పుటకెంతయు చింతిల్లుచున్నారము. వీరి జీవిత మత్యద్భుతమును, అనుసరణీయమును, అగుటచే ప్రత్యేకమొక గ్రంథమును వ్రాయించితిమి. అద్దాని నెల్లరు పఠించి చరితార్థులగుదురు గాకయని వేడుచున్నాము. మరియు రెండువత్సరములనుండి మాభాండాగారమునకు సహాయులుగ నుండి మిక్కిలి తోడ్పడిన కలగర వెంకటసుబ్బయ్యగారి మరణమువల్ల మాకు గలిగిన విచారమును దెల్పుచున్నాము. వారల యాత్మలకు పరమేశ్వరుడు శాంతి నొసంగునుగాక!

### కృతజ్ఞత.

ఈ భాండగారమును స్థాపించి యిట్టియభివృద్ధికి దెచ్చిన మాబాల విద్యార్థులకు దేవుడు చిరాయు వొసంగుగాక!

అత్యంతాభిమానముతోడను, ప్రేమతోడను; సంఘాభివృద్ధి కెట్టిలోటుపాటులు గాకుండ జాగ్రతతో జూచుచున్న మా సంఘాధ్యక్షులగు శ్రీ త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారికిని, చతుర్థవార్షికోత్సవ సభాధ్యక్షతవహించి సభను జయప్రదము

గా జరిపిన శ్రీ ముత్నూరి కృష్ణారావు పంతులుగారికిని, గ్రంథములను పత్రికలను, ఉపకరణములను ఉచితముగా నొసంగిన మహనీయులకును, అట్టి గ్రంథములను పఠించి సారమును గ్రహించి, కార్యాచరణమందున్న మా సోదర సోదరీమణులకును, మా భాండాగారాభివృద్ధికి సదా తోడ్పడుచు శక్తికొలది సాయము జేయుచున్న శ్రీయుతులు, అల్లూరు రామకృష్ణరాజు, టి. తిరుమలరావునాయుడు, పిళ్ళారిసెట్టి నారాయణరావునాయుడు గార్లకును, మేము కోరకపోయినను మ్యాజిక్ లాంతరుద్వారా ఆరోగ్యశాస్త్రమును బోధింపుడని శ్రీ దివాకరనాయుడుగారిని పంపిన కలెక్టరు శ్రీ క్యాంపుబెల్ దొరవారికిని, నెలకు పదిరూపాయల నొసంగుచున్న జిల్లాబోర్డువారికిని, వ్యవసాయ కరపత్రముల నన్నిటిని పంపిన వ్యవసాయశాఖాధికారులకును, రెండుమాసములు రాత్రింబవళ్ళు కష్టపడి, శారీరశాస్త్ర సంబంధమగు పెద్దపెద్దపటములను, ఆదర్శకముగా నుంచుకొనదగిన పల్వురు మహాపురుషుల చిత్రపటములను చేతితో వ్రాసి దయతో నొసంగిన శ్రీ దాసరి లక్ష్మీనారాయణగారికిని, భాండాగారోపకరణముల నెప్పటికప్పుడు ప్రతిఫలమును గోరక తయారుచేసి యిచ్చుచున్న శ్రీ మొర్నేని సీతారామయ్యగారికిని, మాచే గావింపబడు సార్వజనికసభల కన్యగ్రామములనుండి దయచేసిన మహనీయుల కాదరముతో నాతిథ్య మొసగి సాయపడుచున్న శ్రీ దుగ్గిరాల అమరయ్య, దాసరి వెంకటరత్నము గార్లకును, భావగర్భితమై, వివేకానంద రామకృష్ణ పరమహంసాది మహాపురుష విరాజితంబై యొప్పారెడు ఒక పెద్దచిత్రపటమును కలకత్తానుండి తెప్పించియిచ్చిన శ్రీ తిపిర్నేని రం. రామయ్యగారికిని, ఇదివరి



కేనాడును మా గ్రామమునకు దయచేయక, మా గ్రామ మెట్టిదో యెఱుంగక కేవలము స్నేహితులవలన మా భాండాగారాభివృద్ధిని వినినంతమాత్రముననే పల్వురు మహనీయుల చిత్రపటములను చెన్నపురినుండి పంపి మా భాండాగారమునకు నూతన వికాసమును గలిగించిన శ్రీ కోకా చక్రపాణిరావుగారికిని, బందరుపురంబున నాంగ్లేయభాషాభ్యాసము జేయుచు తీరికయైనప్పుడెల్ల యీ గ్రంథాలయాభివృద్ధికి దగు కృషిసల్పుచున్న శ్రీ దుగ్గిరాల శేషాద్రిగారికిని, ఒక కార్యమున మా కమితసాహాయ్య మొసగిన శ్రీ కరెడ్ల రామయ్యపంతులు బి. ఏ గారికిని, ఆంధ్రదేశగ్రంథభాండాగారముల కుచితముగా బంచిపెట్టుడని నీఆవధానదర్పణము అను గ్రంథముల నొసంగిన శ్రీ నందగిరి శేషగిరిరావు పంతులుగారికిని, హిందూసుందరి, గృహలక్ష్మి పత్రికలను దెప్పించి యిచ్చుచు నారీలోకాభివృద్ధికి మార్గదర్శిని యగుచున్న శ్రీమతి అట్లూరి శేషమాంబగారికిని, భాండాగారాభివృద్ధికి దగు నెల్ల కార్యములందును దోడ్పడుచున్న మా పురజనులకును గొప్ప విరాళము నొసంగిన శ్రీ కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డిగారికిని, వివాహకట్నములు, విరాళముల నొసగుచున్న భాషాభిమానులకును, మేము కోరినంతమాత్రముననే దయచేసి గొప్పగొప్ప యుపన్యాసముల నొసంగి, మాకత్యుత్సాహమును, సంతసమును గల్గించిన యుపన్యాసకులకును, మా భాండాగారమునకు ధర్మముగా కొన్ని యుద్గ్రంథముల నొసగిన పర్వతనేని చినకామయ్య యీ రామబ్రహ్మంగార్లకును ఆంగ్లేయ గ్రంథములను గడించి మా భాండాగారమున కొసంగిన మా గ్రామ సరస్వతీలిటరేచర్ సొసైటీవారికిని మా కృతజ్ఞతాపూర్వక వందనము లాచరించుచున్నాము.

## విజ్ఞప్తి.

ఆర్యులారా,

ఇంతవరకు మాసాంఘికులొనర్చిన కార్యములనెల్ల విన్నవించితి. ఈగ్రంథాలయమును స్థాపించినదాది మహాకవులు, విద్వాంసులు, దేశాభిమానులు, వీరువా రనవేల? యెల్లరును తోడ్పడి దీనినిట్టిస్థితికిం దెచ్చిరి. ప్రస్తుతమందు 2619 ఆంధ్రగ్రంథములును 120 సంస్కృతకావ్యములును 300 ఆంగ్లేయగ్రంథములును, 25 తాళపత్రగ్రంథములునుగలవు. మా శక్తి కొలది దేశాభివృద్ధికిని, భాషాభివృద్ధికిని దోడ్పడుచున్నాము. నిమ్నజాత్యుద్ధరణకు రాత్రిధర్మపాఠశాలనుస్థాపించి గ్రంథములు మొదలగు వాటినన్నిటిని ధర్మముగా నొసంగి విద్యాభివృద్ధిని జేయుచున్నాము. విద్యాశాఖాధికారులు సంతసిలి 64 రూపాయల గ్రాంటు నొసంగిరి. మా నౌకరుద్వారా గ్రంథములనంపి స్త్రీవిద్యాభివృద్ధికి ప్రోత్సాహ మొసగుచున్నారము. గ్రంథప్రకటనమును జేయ నెంచి యిప్పటికి రెండుగ్రంథములను ప్రకటించినాము. ముందెక్కుడు ప్రకటింప యత్నించుచున్నాము. మా శక్తికొలది ఔషధముల దెప్పించి బీదలకుచితముగా నొసంగుచున్నాము. జనసామాన్యాభివృద్ధి కుపకరించు మ్యాజిక్ లాంతరును కొలదిరోజులలో దెప్పింప నుద్దేశించి మాసాంఘికులలో గొందఱు ధనమును ప్రోవుచేయుచున్నారు. మామండలమందలి పెద్దపెద్దగ్రామములకు మాసాంఘికులలో యిద్దరు మహనీయులు జని భాండాగారములను నెలకొల్పుచున్నారు.



సాధ్యమైనంత త్వరలో ధర్మభాండాగారము యొక్క ఆదర్శముల నన్నిటిని కార్యరూపమున బెట్టుటకు యత్నించుచున్నాము. ఇప్పుడీగ్రంథాలయ పాత్రముల నీగ్రామవాసులే గాక చుట్టుపట్లనుండు 12 గ్రామవాసు లుపయోగించుచున్నారు. దీనిని తాలూకాగ్రంథాలయముగా నొనర్పజూచుచున్నాము.

శారీర, రసాయన, భూగోళ శాస్త్రములగూర్చియు, మహాపురుషులగూర్చియు, జాతి, మత, సాంఘిక, రాజకీయాది విషయములగూర్చియు పల్వురు మహనీయుల నాహ్వానించి గొప్పగొప్పయుపన్యాసముల నిప్పించుచున్నాము. ఈ యభివృద్ధినిగాంచియే ప్రభుత్వమువారు నెలకు పదిరూపాయల పిరాశ మొసంగుచున్నారు. కాని తగినంత ధనసాహాయ్యము లేదు. ఇంతవరకును మా బాలసరస్వతికి స్వంతభవనమున నివసించు భాగ్యమబ్బలేదని తెల్పుటకు మిక్కిలి విచారమగుచున్నది. గతమాసారంభమున భాండాగారభవన నిర్మాణమునకు శంఖుస్థాపన చేయబడినది. కాని తగినంత ధనము లేదు, 3000 గజముల స్థలమును మాత్రము సంపాదించితిమి. "ధనమూలమిదం జగత్" ధనము లేకున్న చేయునది లేదు. భవనమునకు 6 వేలును, ఇతరకార్యములకు అథమము 14 వేలును, మొత్తమిరువది వేల రూపాయలైనను కావలసియున్నది. ఈ మొత్తమును సేకరించు విధానము మాకు తోచుటలేదు. దైవముపై భారమునువిడచి కార్యమును ప్రారంభించుచున్నాము. కావున రాజశేఖరులారా! మీయౌదార్యము జూపుడు, జమీందారులారా! ఈగ్రంథాలయమువలనగల్గు లాభమునుపరికించి చేయూత నొసంగుడు! సరసకవిశేఖరులారా! మీగ్రంథముల నొసం

గుడు! విద్వాంసులారా! మీసుకృతుల నొసంగుడు! మద్గ్రామ వాస్తవ్యులారా! మీశక్తికొలది తోడ్పడుడు! ఓ నా సోదర కృషీవళులారా! విశ్వబ్రాహ్మణులారా! మీచేతనగు సాయ మొసర్పుడు. లేకున్న నిక్కార్యమును సాధించుట కష్టతరము. కార్యభారమునంతనుమీపై విడచుచున్నాము. కావున శక్తికొలది తోడ్పడి యీ సంఘమును ప్రకాశవంతముగా జేయ వేడుచున్నాము. ఆంధ్రమహాజనులెల్లరు సాయపడి మాయాశయములనెల్ల కార్యాచరణయందు పెట్టుటకు దోడ్పడెదరుగాకయని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

బాలసరస్వతీ పుస్తక భాండాగారము
అంగలూరు
1.4.1917

దగ్గిరాల పూర్ణయ్య,
కార్యదర్శి.

# SELECTED OPINIONS.

## కొన్ని అభిప్రాయములు.

1. గుడివాడ సబ్ డివిజన్ అసిస్టెంటు యింజినీర్ గారు.

.........It gives me much pleasure to record that the fair sex have as much claim and right in the library and reading room as men .................. If more libraries and reading rooms of this sort are open in our land I am sure our country will regain her last supremacy of knowledge. I congratulate the secretary on his zeal and self sacrificing work for the library.

(Sd.) V. SAMPATHKUMARACHARI, B. A, A. C. E.
*Assistant Engineer,*
**Gudivada Sub-Division.**

2. యం. అప్పారావు బి. ఎ. బి. యల్. గారు.

.........A special redeeming feature of the library is that it facilitates female education also by allowing them access to it and is of the nature of a circulating library......

10-1-16. (Sd.) M. APPARAO B. A. B. L.

3. శ్రీమతి యం. కళ్యాణిభాయి, అన్నప్పగారలు.

We are pleased to visit this library. It speaks of an enterprise rare in towns and rarer still in villages. May the library prosper, shedding light and love.

27-2-16. (Sd.) M. KALLIANI BAI.
M. Annappa.

4. శ్రీ సత్తిరాజు కామేశ్వరావుగారు బి. ఎ. యల్. టి.

.........The organisers are advised to make a special collection of books of yore not printed. I learn with delight that they are already active in that direction as well and have collected about 25 books written catjan leaves.........

13-3-16. (Sd.) S. KAMESWARARAO,
*Sub-Assistant Inspector of Kistna*
**Guntur Range.**

5. జిల్లా కలెక్టరుగారైన హెచ్. హెచ్. బర్కెట్టుదొరగారు.

I have visited the Bala Saraswati Library this afternoon and only regret that I cannot spend more time over it. It has been a very great and pleasent surprise to me to find such a flourishing institution in this place. Everything seems most excellently run, and there is much refreshing enthusiasm. I hope that if the institution will continue to be as successful in the future as in the past.

17-4-16. (Sd.) H. H. BURKETT.

---

6. చెన్నపురి శాసననిర్మాణ సభ్యులగు దివాన్ బహద్దర్ కేశవపిళ్లెగారు.

.........There is co-operation and a very commendable spirit among the villagers to strive for the improvement and advancement of the village folks all round............. The whole thing is so inspiring and beautiful to contemplate. I wish the village all success in its endeavours for self enlightenment.................

23-4-16. (Sd.) P. KESAVAPILLAI.

---

7. చిలుకూరి వీరభద్రరావు, వేమూరి విశ్వనాథశర్మ వగైరాలు.

......ఇన్ని గ్రంథములను సంపాదించి యింతచక్కగాఁ బరిపాలింపఁబడుచున్న భాండాగారమువంటి భాండాగారమును మఱియొక పల్లెటిగ్రామమునందు మేము చూచియుండలేదు. ఈభాండాగారమునకు వచ్చు వార్తాపత్రికల నన్నిటిని పోగొట్టుకొనక సంపుటములుగ బైండు చేయించి జాగ్రత్త పెట్టుచుండుటకూడా శ్లాఘాపాత్రము...... భాండాగారములోని గ్రంథములన్నియుఁ గ్రమస్థితియందున్నవి. ఈ భాండాగారమునుండి బాలికలకును, స్త్రీలకును జదువుకొనుటకై వారి గృహములకు గ్రంథములను బంపుచుండుటయు శ్లాఘాపాత్రముగానున్నది.

(Sd.) చిలుకూరి వీరభద్రరావు.
(Sd.) వేమూరి విశ్వనాథశర్మ.
(Sd.) మంగిపూడి వెంకటశర్మ.

---



8. స్పెషల్ తహస్సీలుదారు శ్రీ వి. భోగప్పశాస్త్రిగారు.

For a long time I was reading some notes in the newspapers about the activities of Angalur, and was eagerly awaiting an opportunity to visit the place and witness them in person.

The library big as it is, is ever expanding and is kept neatly arranged. This institution seems to be mainly responsible for the considerable interest which the villagers evince in the welfare of their boys and girls. The library is made much use of and served the purpose well for which it is intended I wish the sister villages will take a leaf after this pioneer village Angalur and confer similar benefits on their villages. I suggest that an alphabetical index of the books may be kept.

18 9-16. (Sd.) V. BHOGAPPAYYA SASTRI,
*Special Tahasildar,*
*for the extension of village,*

---

9. శ్రీ బి. నారాయణస్వామిగారు బి. ఏ. బి. ఎల్.

I heard in Madras people lecturing about reading rooms, female education, circulating libraries and such other things for the uplift of the country. I read in history about a renaissance that swept up Europe in the medieval age. As regards the first I was sorry it was mere talk and as regards the latter I sighed no such wave is over my land. But on visiting this library I am satisfied as regards both. The forces making for the progress of a country are coming up and I have great pleasure to see that those forces are arising in veriest villages.

27-11-16. B. NARAYANASWAMI, B. A. B L.,
*High Court Vakil,*
**Madras.**

---

10. గుడివాడ తహశ్శీల్ దారుగారగు శ్రీ అ॥ రామకృష్ణరాజుగారు.

ఇంటికి పుస్తకములుపంపుపద్ధతి చాల బాగున్నది............... లోకల్ బోర్డుల సహాయము పొందదగిన లైబ్రరీఅగును.

8-1-17. (Sd.) అ. రామకృష్ణరాజు,
తహశ్శీలుదారు.

---

11. శానిటరి అసిస్టెంటు సర్జన్ గారు.

.....Much discretion has been used in the selection of books for the library and what is more, the women of the village are making good use of the library. I hope more of telugu health literature will soon be added to the library for which local Board's help is not out of place.

*Sanitary Assistant,*

---

12. పోస్టల్ సూపరింటెండెంటు షెప్పర్డుదొరగారు.

It has indeed been a very welcome and agreeable surprise to me—the Bala Saraswati Library—and the enthusiasm and hearty co-operation bestowed on its management are certainly refreshing.........Angalur must necessarily rejoice in its possession of a very respectable library. I think the venture deserves every encouragement and assistance and I wish it success and trust it will secure from the Taluk Board the assistance which it see Rs.

14-2-17. (Sd.) SHEPHERRED,

*Superintendent of Post Offices,*

**Guntur.**

---

13. కృష్ణాజిల్లా కలెక్టరుగారగు శ్రీ క్యాంపుబెల్ దొరగారు.

I have been most interested in my visit to this library as I have been in the whole of my visit to Angalur. The villagers have shown great enterprise in the various measures which they have adopted for the advancement of education and to enable them to take full advantage of literary education.

22-2-17. (Sd.) CAMPBELL.

---

14. శ్రీ టి. దివాకరరావునాయుడు గారు, సివిల్ అసిస్టెంటు సర్జన్.

.........I am much struck with the large number of books relating to all subjects that the library is composed of...........The books in the library are very widely read both by men and women. In short, the village has taken a lead in education.........The institution deserves every encouragement by the local board. I wish it great success.

3-3-17. (Sd.) DIVAKARA RAO M. B. B. C,

*Civil Assistant Surgeon,*

*Health Lecturer,*

**Kistna.**

---

15. గుడివాడ రేంజి స్కూళ్ల సబ్ అసిస్టెంటు యిన్స్పెక్టరుగారగు శ్రీ టి. తిరుమలరావు నాయడుగారు.

.........It gives me much pleasure to note that the library has improved very much, since may last visit to the Institution in 1915. Due discretion seems to have been exercised in the selection of books. The circulation of books among the female members is very encouraging feature of the association. The spirit of enterprise and of enthusiasm shown by the managing members is really commendable. I wish the Library all success.

20-3-17. (Sd.) T. TIRUMALA RAO,

*Sub-Assistant Inspector of Schools Gudivada and Member of Gudivada Taluk Board.*

---

16. గుడివాడ తాలూకా డిప్యూటి కలెక్టరుగారగు మహారాజశ్రీ యి. యన్. సుందరయ్యర్ గారు.

.........A library is a most powerful factor in the dessemination of knowledge and the promotion of culture. Angalur (I consider) uniquely blessed in this respect and it is due entirely to the unbounded love which its inhabitants cherish for education. I also gather that the library radiates its benefits to a member of neighbouring villages.

(Sd.) E. N. SUNDARAYYAR GARU.

---



భాండాగార స్థాపకులలో నొకరును కీర్తిశేషులును అగు
శ్రీ వెంకటేశ్వర చెంచయ్య.

బాలసరస్వతీభాండాగారప్రచురములు 1.

శ్రీ

# సూర్యరాట్ప్రభుసమర్పిత

# తారహారము.

ఇది

త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారిచే
రచింపఁబడి

అంగలూరు
బాలసరస్వతీ పుస్తక భాండాగారమువారిచేఁ
ప్రకటింపఁబడినది.

గుంటూరు
వాణీ ముద్రాక్షరశాలయందు
కే. బి. కృష్ణారావుచే
ముద్రితము.

1916.

సర్వస్వామ్యము.] వెల 0-2-0.

ఓం.

శ్రీ

# సూర్యరాట్ప్రభు సమర్పిత తారహారము.

ఉ॥ శ్రీకర ; దేశబాంధవవశీకర ; బంధురరావుశంకర
త్నాకరచంద్ర, సర్వవిబుధావన సద్గుణసాంద్ర, ధైర్యల
క్ష్మీశర, పీఠికాపుర శచీపతి విశ్రుతనామ, కీర్తిధా
మా ; కరుణాబ్ధి ; వేంకటకుమారమహీపతి సూర్యరాట్ప్రభూ॥ ౧

గీ॥ అవధరింపుము మాచరిత్రాంశములను
విన్నవించెద వృద్ధినవీనసంఘ
కార్యబీజములకు భవత్కారుణ్యకరుణ
వారిదంబగుగాదె భూపాలచంద్ర ॥ ౨

క॥ ఘనమగు కృష్ణామండలిఁ
గనదగు, గుడివాడ తాలుకాకు సమీపం
బున నంగలూరు నాఁబడు
జనపదముననుండు రైతు సంఘమిదిన్నృపా ॥ 3

సీ॥ శ్రీమద్విరోధికృన్నామవత్సరపు సంక్రాంతిపండుగను మా గ్రామమందు
బాలవిద్యార్థులు పల్వురుసంఘీభవించి పండితుల రాజించియొక్క
పుస్తకాలయమును బుట్టించి బాలసరస్వతియనుచు గరంబు ప్రీతిఁ
బేర్వెట్టిపిలిచిరి పిన్నపెద్దలుగూడి, వహ్వారే, బళిరె సెబాసనంగ

గీ॥ నాసరస్వతి నానాట నబ్బురముగ
విజ్ఞులకు హర్షదాయియై విస్తరిల్లి
సజ్జనావళి ప్రేమంబు సంతరించి
పేర్మిగారాలకూచియై పెరుగుచుండె ॥ ౪

ఉ॥ వచ్చెను నాలుగేండ్లు గనవచ్చినవారల ముద్దుముచ్చటల్
గ్రుచ్చినదండమాడ్కిఁ గడుఁగూర్మిభజించుచు నుండెఁగాని మీ
రచ్చట వచ్చుభాగ్యము సరస్వతికెన్నడు గల్గదయ్యె నే
మిచ్చి రమింపఁజేసెదొ నరేశ్వర పంపుచునుంటిమియ్యెడన్ ॥ ౫

గీ॥ ప్రేమమీరఁ జతుర్థవార్షిక మహోత్స
వంబు గడచిన నెల జరుపంగఁబడియె
ధరణి నాయక సాంఘికాదర్శములను
దెలుపుపాత్రము నిదె నివేదింతుమయ్య ॥ ౬

గీ॥ వార్షికరిపోర్టువలన మా వాంఛితములు
ధర్మసంఘసంస్థాపన దానివలన
గలుగులబ్ధియు శాశ్వత నిలయమునకు
గోరుకోర్కెయు శ్రుతపడు ధారుణీంద్ర ॥ ౭

చ॥ జనవర మాసరస్వతికి శాశ్వతమందిరమున్ ఘటింపఁ బు
ట్టినతమి నిశ్చయంబుగ, బడింబడి నెమ్మది జీర్ణమౌచునుం
డెను, సమకూడుమార్గమొకటిన్ గనమైతిమి దాఁపనేల ని
ర్ధనులట దేనికింబనికి రారనుమాట యథార్థమౌగదా? ॥ ౮

ఉ॥ అద్దెలకొంపలంబడి, గృహాధ్యులపజ్జల వంగివంగి మా
ముద్దులపాత్రపుంజెలి నమోనమయంచు వచింపుచుండ, మా
కెద్దియుఁదోఁచకుండె నిది యెట్లుభరింతుము రాజచంద్ర ; యీ
యద్దియుమాన్పి నిల్పుమిక రచ్చలకెక్కిన నీదుకీరితిన్ ॥ ౯

ఉ॥ ఉండుటకిల్లుగట్టవ యయో, యిదియేమొకో, నాన్నయంచు నో
రెండఁగఁ బోరువెట్టుచుఁ బయింబడు, పాపనిఁగాంచి నిండుగాఁ
దిండికి లేనితండ్రి వెలితింబడి త్రొక్కసలాడుభంగి నో
క్కండును దారిఁగానక గకావికలొందుచునుంటిమో ప్రభూ॥ ౧౦



ఉ॥ ఉన్నదియున్నయట్లు నలియించక, కొంకక, విన్నవించెదన్
మొన్నటిసంబరంబునను మొత్తము బోమరులున్ సహాయులున్
చిన్నలు, బెద్దలుంగలిసి వేసినపద్దులు, ఆరువంద; లే
మున్నది కార్యమెట్లు మదినుండినరీతి ఫలింపనయ్యెడిన్॥ ౧౧

గీ॥ భవననిర్మాణమునకు వీల్పడిన నేల
మూడువేలగజంబులు మొన్నమొన్న
నే సమార్జించితిమి; యింక నేమిలేదు
దేనికేనియుఁగాని దుగ్గానికాని ॥ ౧౨

గీ॥ పుడమిపాలక సత్పాత్ర భూములందు
కనకవర్షము గురిపించు ఘనుడవీవు;
కోర్కె సత్పాత్రములయందె కూడియుండె
భాగ్యమెట్లుండునో వేరె పలుకనేల ॥ ౧౩

చ॥ అడిగినవారికిం దగినయట్టు లొసంగుటెకాని లేదనం
బడు నుడి పుట్టదెన్నడు ధ్రువంబుగ తూర్పుపిఠాపురంబునం
దొడయని గద్దెయందు నోహోహోయని లోకముప్రోయుచుండె ని
య్యెడ నిక మాసరస్వతి యదృష్టమదెట్లు ఫలింపకుండెడున్? ॥ ౧౪

ఉ॥ ఎక్కడిపీఠికానగర, మెక్కడిధర్మము లెక్కడెక్కడో
దిక్కునుమ్రొక్కులేక తినఁ దిండియులేక కృశించు పట్టులన్
జక్కఁగఁ గాకినాడపురి సౌధతలంబున బువ్వళియ్యాలం
దెక్కఁగఁజేసెనీకరుణ యేరిక నీసరి సూర్యరాట్ప్రభూ ॥ ౧౫

ఉ॥ తల్లియుఁ దండ్రిలేక దలదాఁచుకొనంగను జోటులేక యూ
రెల్ల బజారులందిరిగి యెవ్వరులేమికి, డిల్లవోయి కం
పిల్లెడి చిన్నిబాలకుని ప్రీతిగఁ గొన్నిదినాలు పెంచి భూ
వల్లభ నీదయన్ బడయ బంపితి మేమొగి కాకినాడకున్ ॥ ౧౬

శా॥ ఆశట్టుండల కాకినాడపురియం దక్రాంతమున్ రాజపు
త్రాకారంబున సౌఖ్యవంతుఁడయి విద్యాభ్యాసముం జేయుచున్
మీకారుణ్యసువర్ణశయ్యపయి నెమ్మిన్ బవ్వళించెన్ బళీ!
లోకంబందున మిమ్ముబంటి జనపాలుంగాంచి యున్నారమే ॥ ౧౭

గీ॥ అవని వేంకటనారాయణాఖ్య దనరు,
వాని, మాకార్యదర్శి, యవ్యాజకరుణఁ
గాంచివచ్చెను మున్న నే, కాకినాడ
పురమునం, దీతఁడు నృపాల పుత్రుడనుచు ॥ ౧౮

సీ॥ కన్నతండ్రులకన్న గారాబమునఁ జేరఁ బిలిచి యనాథపుత్రులకు మంచి
దుస్తులొసఁగి పుత్రులతోడ జతజేసి, వేడుకమెయి వారివీరిఁగూడి
మోటారుబండ్లెక్కి ముద్దుముచ్చట్లతో రహిఁ గాకినాడ పురంబునందు
రాజమార్గంబుల రచ్చపట్టుల విహరించు మీచిత్తంబుఁ గాంచినారల

గీ॥ మేము శ్రీమంతులముఁ దక్క వేమియనుచు
విఱ్ఱవీగెడి తబ్బిల వెఱ్ఱిమొఱ్ఱి
యొగపులన్నియు మొదలంటఁ దెగకయున్నె?
రమ్యగుణసాంద్ర బుధనుత రాజచంద్ర ॥ ౧౯

చ॥ కవిజనకల్పభూజ ; త్రిజగద్విదితంబగు మీప్రతిష్ఠ భూ
ధవులకు మంత్రిఁ దేశహితతత్పరులం దనియింపయుంత్రి, ది
క్కెవరును లేని బిడ్డలకు నేలిక, బాలికలైన యావితం
తువులకుఁ బెండ్లిపీటలిడు దొడ్డపురోహితుఁడయ్యెగా మహిన్ ॥ ౨౦

ఉ॥ దానమునం దధీచివని ధాత్రితలాధిప మిమ్ముగూర్చి లో
కానుభవంబుగల్గిన గుణాఢ్యులు దెల్పెడిమాటలెల్ల మా
వీనులవిందులయ్యె, బడిపిల్లలకెల్లను బారమయ్యె ప్ర
స్థానములందు, బాంధులకుఁ జక్కనికీర్తనలయ్యె నిచ్చలున్ ॥ ౨౧



ఉ॥ చెప్పినమాటఁజెప్పిన రుచించునెయంచు భయంబుఁ జిత్తముం
గప్పెను కార్యభారమున గాసటబీసటయయ్యె రాజనల్
గుప్పెడ గ్రొత్తమాటలను గొప్పనృపుండవు, కార్యసిద్ధి మీ
గుప్పిటనుండె ధర్మమిదిగో ననుమాట వచింపుఁడేదయన్ ॥ ౨౨

చ॥ కవులకు నేలొసంగితివి; గ్రంథనికేతనముల్ వసుంధరా
ధవ భవదీయ దానగుణ ధర్మపరంపర నెన్నుచుండె; సం
స్తవమొనరించి త్వత్కథను జక్కనిహస్తము వ్రాతుచున్న పాం
డవకథ మించకుండునె దృఢంబుగఁబల్కలి సూత్రఫక్కిగన్ ॥ ౨౩

చ॥ జలపడి హస్తయుగ్మములజాతుతూ, పొట్టకుగాదు మాసర
స్వతికి గృహంబొకండు దగుపాటిది కట్టఁదలంచి లేమిచే
క్షితితలనాథ ; యర్థిజనచిత్తసరోజదినాధినాథ ; స
మ్మతిమెయి వేడుచుంటిమనుమానము సర్వముఁ గూలఁద్రోయుచున్ ॥

మ॥ ఘనకార్యంబిదె వసుంధరాధవ భవత్కారుణ్యలేశంబు సో
కినజాలున్ ఫలసిద్ధిఁబొందు నిది సంఘీభావమున్ సార్థకం
బునుబొందున్ ప్రజలెల్లఁబొంగుదురు సంమోదంబునన్ దీనసో
జనసాధాగ్రణి, దేశమాతకమితోత్సాహంబు సంధిల్లెడిన్ ॥ ౨౫

గీ॥ పురములం దుద్భవిల్లెడి పుస్తకాల
యములతో నిది పోటీకి సమరఁగలదు
జేయఁగలదింక నెన్నియో శ్రేయములను
తమదయ యుఁ గల్గియుండిన ధారుణీంద్ర ॥ ౨౬

చ॥ అవసరమైన కార్యమిదియంచు బొరింబొరి ద్రవ్యనేల యు
త్కవినుతభాగధేయమయి గ్రాలెడి బాలసరస్వతిన్ మహీ
ధవ దయజూడుమింక గృహదానముపై కనులుంచి కాన్కగాఁ
బ్రవిమలతారహారమిదె పంపుచునుంటిమి స్వీకరింపుమా॥ ౨౭

గీ॥ త్రిపురనేని కాలీశుఁడు దేశవిహిత
తత్పరుఁడు కృష్ణకవి దీని తాను వ్రాసె
మాయభీష్టంబుచొప్పున మానవేళ
తారహారము సంఘసంస్కారభము ॥

సంపూర్ణము.

ఇట్లు విధేయులు,

త్రి॥ గోపాలకృష్ణయ్య,
అధ్యక్షుఁడు.

దు॥ పూర్ణయ్య,
కార్యదర్శి.

ఆ॥ రామశాస్త్రుల్లు,
సహాయకార్యదర్శి.

తి॥ రామయ్య,
కోశాధిపతి.

బాలసరస్వతీ భాండాగారము,
అంగలూరు,
25—12—15.

శ్రీ

# బాలసరస్వతీ పుస్తకభాండాగార నిబంధనలు.

---

అంగలూరు

బాలసరస్వతీ పుస్తకభాండాగారమువారిచే
ప్రచురింపబడియె.

---

కృష్ణాస్వదేశీముద్రాక్షరశాల, మచిలీపట్టణము.

1914

---

[ వెల 0-1-6



# బాలసరస్వతీ పుస్తక భాండాగారము,

## అంగలూరు.

ఈ భాండాగారమును 'బాలసరస్వతీ భాండాగారము' అందురు. ఇది 1912 వ సంవత్సరము జనవరి 14 వ తేదీని విద్యార్థులగు కొందరు బాలురచే స్థాపింపఁబడెను.

### ఉద్దేశములు.

1. బాలికలకును బాలురకును విద్యయందుఁ బ్రోత్సాహముఁ గల్గించుట. పరీక్షించి బహుమతులిచ్చుట.
2. గ్రంథములను, వార్తాపత్రికలను సంపాదించి యందఱకును ఉచితముగాఁ జదువనిచ్చుట.
3. ఉపన్యాసకులను, విద్వాంసులను బ్రార్థించి జ్ఞానదాయకములగు యుపన్యాసముల నిప్పించుట.
4. మానసోల్లాసకరము లైనట్టియు శరీరసాధకము లైనట్టియు ఆటలను ప్రోత్సాహపరచుట.

5. నీతిబోధకము లైనట్టియు, దేశాభివృద్ధికరము లైనట్టియు వ్యాసములను బత్రికలను వ్రాయించి అచ్చువేయించి యెల్లరకుఁ బంచిపెట్టుట, విక్రయించుట.

6. ఇంటికిఁ గ్రంథములఁ దీసికొనిపోవువారియొద్ద స్వల్పమగు చందాను తీసికొని భాండాగారమును పోషించుచు చందాదారులకు లాభముఁ జేయుట.

7. స్త్రీలకుఁగోరిన గ్రంథముల నుచితముగా నిండ్లకు జదువనిచ్చి స్త్రీవిద్యను బ్రోత్సాహపరచుట మొ॥

### సాధారణ సంఘసభ్యులు.

1 అ. చందాదారులు, సాహాయ్యులు, పోషకులు, ప్రధానపోషకులు, యావజ్జీవ పోషకులు, యావజ్జీవ ప్రధాన పోషకులు, సాధారణ సంఘసభ్యులుగా నెంచబడుదురు.

ఇ. క్రొత్తగాఁ జేరు సభ్యులు కార్యనిర్వాహక సంఘము వారిచే నంగీకరింపఁబడవలెను.

2 ఈ క్రిందికారణము వలన సభ్యత్వమును కోల్పోవుదురు.

అ. తాము మానుటవలన,

ఇ. చందా ధనమును క్రమముగా నీయకుండుటవలన,

ఉ. సగము మందికిఁ దక్కువగాని సాధారణ సభ్యులుగల సంఘము యొక్క తీర్మానము వలన,



### కార్యనిర్వాహకసంఘము.

3 ఈక్రింది కార్య నిర్వాహకసంఘ మీ భాండాగారముఁ బరిపాలించును

అధ్యక్షుడు, కోశాధిపతి, కార్యదర్శి, సహాయకార్యదర్శి, మరి 11 గురు సభ్యులు.

4 అ. కార్యనిర్వాహకసంఘసభ్యులును, పైనల్గురును సాధారణ సంఘ సభ్యులచే సాధారణసంఘ సభ్యులనుండి వత్సరమున కొకసారి యెన్నుకొనఁ బడుదురు.

ఇ. మొదటి నల్గురిలో నేపదవియైనను సంవత్సరము మధ్య ఖాళీయైన యెడల నిర్వాహకసంఘసభ్యులా ఖాళీని తమలో వారి నెన్నుకొని పూర్తి చేయవచ్చును.

ఉ. సంవత్సరముమధ్య కార్యనిర్వాహక సంఘసభ్యులలో ఖాళీయైన యెడల నిర్వాహకసంఘమువారే సాధారణ సభ్యులలోనుండి వారి నెన్నుకొనవచ్చును.

5 ఈ క్రింది కారణము వలన వీరి సభ్యత్వము పోవును

అ. తాము మానుకొనుట వలన,

ఇ. ఈ పురమును విడిచి పోవుటవలన,

ఉ. క్రమప్రకారము చందా నీయక పోవుటవలన,

ఋ. సగముకంటెఁ దక్కువగాక వచ్చి, అందు ముప్పాతిక మందిచే నేకగ్రీవముగా నంగీకరింపఁబడిన సాధారణ సభ్యుల తీర్మానము వలన.

6 కార్యనిర్వాహక సంఘమువారి యధికారములు

అ. భాండాగారము యొక్క యావదాస్తిని తమ స్వాధీనమం దుంచుకొని జాగ్రతతోఁ గాపాడుట.

ఇ. తమ తమ పనులను క్రమముగాఁ జేయుట. భాండాగారమునకు సేవకులను, ఉద్యోగస్థులను నియమించుట, తొలఁగించుట.

ఉ. భాండాగారపు రాఁబడిని వృద్ధిచేయుట. వలయు కార్యములకు, పుస్తక పత్రికాది సమీకరణములకు ఖర్చు చేయుట. అనవసరపు వస్తువులను తొలఁగించుట, అమ్ముట, మరమ్మతులు చేయించుట మొ॥

కార్యనిర్వాహక సంఘమువారి కార్యపద్ధతి.

అధ్యక్షుడు.

7 భాండాగారము నెల్లపుడుఁ బరిపాలించుచు నన్ని విషయములను తనిఖీచేయుచు లోపములను నిర్వాహక సంఘమువారితో నాలోచించి సవరించుట.

8 అవసరము వచ్చినపుడు సభలను కూర్పఁ గార్యదర్శికిఁ దెలియఁజేయుట. అట్లు జరుగనినాడు తాను స్వయముగా సభను గూర్చుట.

9 న్యాయస్థానములలో భాండాగారమునకుఁగల వ్యవహారములను నిర్వాహక సంఘమువారి యనుమతి నంది తాను నిర్వర్తించుట.



కార్యదర్శి.

10 భాండాగారముయొక్క సర్వ వ్యవహారముల నుచిత రీతి నుంచుట. అన్ని యుత్తర ప్రత్యుత్తరములను తనపేర జరుపుట. సభల చర్యలను, తీర్మానములను వ్రాయుట.

11 భాండాగారికునిచేతను, సేవకులచేతను వారి వారి విధులను సరిగాఁ జేయించుట.

12 చందాలు, విరాళములు మొదలగు రాబడిని వసూలు చేయుట, ఆదాయ వ్యయములకు సరియైన లెక్కల నుంచుట కోశాధిపతి కిచ్చిన సొమ్మునకు సరియగు రసీదులనుంచుట.

13 అ. భాండాగారపు వ్యయముల కెల్లప్పుడును తన యొద్ద బది రూపాయల నుంచుకొని మిగిలిన ధనమును గోశాధిపతి యధీనమున నుంచుట.

ఇ. పదిరూపాయలకు మించిన ధనమును తనయొద్ద నుంచుకొనుట యెప్పుడేని యగత్యమగు నెడల కార్యనిర్వాహక సంఘమువారి యుత్తరువును పొందవలెను.

14 భాండాగారమున కగు విధాయక వ్యయములుగాక నెలకు రెండు రూపాయలకు మించని ద్రవ్యమును కార్యనిర్వాహక సంఘముయొక్క అనుమతిని బొందకయే అవసరమగునప్పుడు ఖర్చుపెట్టవచ్చును.

15 ప్రతి వార్షికోత్సవమునకును, 20 దినములకు ముందు గనే భాండాగారముయొక్క వృద్ధి క్షయములను, తదితర యావద్విషయములను, దెలియఁబఱచు నొక వివరణ పట్టికను సిద్ధపరచి నిర్వాహక సంఘమువారి యనుమతినంది వార్షికోత్సవమునందుఁ జదువవలెను.

కోశాధిపతి.

16 కార్యదర్శి తన కప్పుడప్పుడు నిచ్చుచుండు ధనమునకు సరియైన లెక్కల నుంచుచు నిర్వాహక సంఘము వారి యుత్తర్వును జూపినప్పుడు కార్యదర్శి కాయుత్తర్వులోని మొత్తమునిచ్చి రసీదును పుచ్చుకొనుచుండవలెను.

17 అ. తనయొద్ద నెప్పుడును ఇరువదియైదు రూపాయలకు మించని ధనము నుంచుకొనవచ్చును. ఆ ధనమునకు వడ్డీ లేదు.

ఇ. కోశాధిపతి తన దగ్గరనున్న సొమ్ముకు నెల 1 కి నూటికి పదునాల్గణాల వంతున వడ్డీ నిచ్చుచుండవలెను.

18 ప్రతి వార్షికోత్సవమునకును 25 దినములకు ముందు గానే ఆ సంవత్సరపు ఆదాయవ్యయములను తెలియజేయు నొకజాబితాను వ్రాసి కార్యదర్శి కీయవలెను.

నిబంధనలు.

19 అ. భాండాగార నిబంధనలు మార్చుటకును, చేర్చుటకు



ను, రద్దుపరచుటకును సాధారణసంఘసభ్యు లధికారముఁ గల్గియుందురు.

ఇ. ఆసభకథమము సగమునకుఁ దక్కువగాని సాధారణ సంఘసభ్యులు హాజరుకావలయును.

లెక్కలు.

20 అ. భాండాగారముయొక్క లెక్కలు సరిగా వ్రాయబడి వత్సరమున కొక్కసారి నిర్వాహక సంఘమువారిచే నియమింపఁబడినవారిచే వార్షికోత్సవమునకు నెల రోజులకుఁ బూర్వమే పరీక్షింపఁబడి క్రమముగా నున్నటుల ఋజువుచేయింపఁబడవలెను.

ఇ. భాండాగారపు లెక్కలను తనిఖీచేయువారు కార్య నిర్వాహకసంఘములోఁ జేరినవారుగ నుండఁగూడదు.

సభలు.

నిర్వాహక సంఘసభలు.

21 అ. అవసరము కల్గినప్పుడును, లేక మువ్వురు కార్యనిర్వాహక సంఘసభ్యులు వ్రాతపూర్వకముగాఁ గోరినప్పుడును కార్యదర్శి తప్పక సభను గూర్చవలయును.

ఇ. కార్యదర్శి పైఁజెప్పినముగ్గురుసభ్యుల యిష్టప్రకారము అయిదు దినములలో సభను గూర్పనియెడల వారే యాపనినిఁ జేయవచ్చును.

22 సభకు రెండు దినములకుఁ బూర్వమే ప్రతి కార్య

నిర్వాహక సంఘసభ్యునకును కార్యక్రమముఁ దెల్పు నొక పత్రిక నంపవలయును.

23 ప్రతి సభకు 7 గురికిఁ దక్కువఁగాని సభ్యులు హాజరు కావలయును.

సాధారణ సంఘసభలు.

24 అ. అవసరము కల్గినప్పుడును, నిర్వాహకసంఘమువారి యాజ్ఞనందియు, లేక 5 గురు సాధారణ సంఘసభ్యులు వ్రాతపూర్వకముగాఁ గోరినప్పుడును, కార్యదర్శి సభను గూర్పవలయును.

ఇ. వారము దినములలోఁగా పై 5 గురు, సభ్యుల కోరిక ప్రకారము కార్యదర్శి సభను గూర్పనియెడల తామే యాసభను గూర్పవచ్చును.

25 ప్రతి సభకును ముందు మూఁడు దినములలోఁగా కార్యక్రమముఁ దెల్పు పత్రికను ప్రతి సభ్యునకును బంపవలయును.

26 ప్రతి సభకును మూఁడవ వంతునకుఁ దక్కువగాని సభ్యులు హాజరయి యుండవలెను.

వార్షిక సభ.

27 అ ప్రతిసంవత్సరము సంక్రాంతి పండుగదినమున వార్షికోత్సవమును జరుపుచు, భాండాగారముయొక్క గత వత్సర చర్యను ఆ సభయందుఁ జదువవలెను.



ఇ. ఏకారణముచేతనైన అప్పుడు వార్షికోత్సవముఁ జరుపుటకు వీలు లేదని తోఁచినయెడల సంఘమువారి యుత్తరువునంది మరియొకప్పుడు దానినిజరుపవచ్చును.

సభ్యుల నిబంధనలు.

28 సంవత్సరమునకు రు 3 ల నిచ్చువారు చందాదార్లుగను రు 4 లు లగాయతు యిచ్చువారు సహాయ్యులుగను, రు 10 లు లగాయతు యిచ్చువారు పోషకులుగను, రు 20 లు లగాయతు యిచ్చువారు ప్రధాన పోషకులుగను, యెంచబడుటయేగాక సాధారణ సంఘములో సభ్యులగుటకు అర్హులగుదురు రాజపోషకులవిరాళములువారియనుగ్రహాధీనములు

29 ఒకేసారి 50 రూపాయలు లగాయతు యిచ్చువారు యావజ్జీవ పోషకులుగను, 100 రూపాయలు లగాయతు యిచ్చువారు యావజ్జీవప్రధానపోషకులుగను యెంచఁబడుటయేగాక వీరిజీవితాంతమువరకు సాధారణ సంఘములో సభ్యులగుటకు అర్హులగుదురు.

చందాలు.

30 అ. ప్రతిచందాదారును 6 మాసముల కొక్కసారి ముందుగా చందానీయవలెను. సహాయులు, పోషకులు, ప్రధానపోషకులు మొదలగువారు మొత్తము ధనమును ముందుగా నీయవలెను.

ఇ. చందాల నెగఁగొట్టువారి నామములను, చందా మొత్తమును, ప్రకటన బల్లపై వ్రాసి భాండాగారమున వ్రేలాడఁగట్టుదురు.

పుస్తకములు.—వార్తాపత్రికలు.

31 చందాదార్లు పుస్తకమునుగాని, పత్రికనుగాని, యిండ్లకుఁ దీసికొని పోఁగోరినప్పుడు దానికై యేర్పరుపఁబడిన రిజిష్టరులో పుస్తకము పేరు వ్రాసి, సంతకము జేసి, దస్కతు నుదాహరించి పిదప గైకొనవలయును. మరలఁ దాని నిచ్చునప్పుడు భాండాగారికునిచే సంతకముఁ జేయింపవలయును. లేనిచో నా గ్రంథమునకు, లేక పత్రికకు అతఁడే బాధ్యుడగును.

32 అ. చందాదారులకు, సహాయులకు రెండు పుస్తకములు 1 పత్రికయు నొకేసారి యిండ్లకీయబడును.

ఇ. ప్రధాన పోషకులకు 5 గ్రంథములు 1 పత్రికయు, పోషకులకు 3 గ్రంథములు 1 పత్రికయు, నొకేసారి యిండ్లకీయఁబడును.

ఉ. స్త్రీలకడ చందాను గైకొనకయె పుస్తకము లిండ్లకీయఁబడును. ఒకసారి కొకటికంటె నెక్కువ యీయఁబడవు.

ఋ. ఎక్కువ గ్రంథములను కోరువారు కార్యదర్శి యనుజ్ఞ నందవలెను.

33 సభ్యులు పుస్తకములను 7 దినములలోను, మాసపత్రికను 5 దినములలోను, వారపత్రికను 3 దినములలోను, దినపత్రికను 1 దినములోను తిరిగియీయవలె.



34 కార్యదర్శి జవాబుదారిమీద, బారుగూరి చందాదార్లకును పొత్తముల నీయవచ్చును.

35 భాండాగారమునకుఁ గ్రొత్తగావచ్చిన పుస్తకము 3 దినములలోఁగా సభ్యుల కింటి కీయఁబడదు.

36 అత్యంతావసరములగు కొన్ని పుస్తకములు సభ్యులకీయఁబడవు. అట్టివానిపట్టిక యొకటి భాండాగారమున నుంపఁబడును. కార్యదర్శి కిష్టములేని యెడలను, అందులకుఁ దగిన కారణములున్న యెడలను, అట్టికారణమును చెప్పకయే సభ్యులుగాని పాఠకులకు గ్రంథము నీయ తిరస్కరింపవచ్చును.

37 పాఠకులు తీసికొన్న గ్రంథములఁ బారవేయుటగాని, పాడుచేయుటగాని తటస్థించిన యెడల దానిఖరీదును యీయవలెను. లేనియెడల భాండాగారపుఁ బ్రకటన పలకపై వ్రాసి పిమ్మట తగుచర్యలు జరుపఁబడును.

38 బల్లపై నమర్పంబడిన క్రొత్తపత్రికలుగాక ప్రాతపత్రికలు మాత్రమే సభ్యుల కిండ్లకీయఁబడును.

మానుకొనుట.

39 సభ్యులు మానుకొనఁదలచిన యెడలఁ దమవాయిదాకు ముందుగానే తెలియఁబరచవలయును. లేనిచో ఆరు మాసముల చందానీయవలెను. మానుకొనునప్పుడు పుస్తకములను, పత్రికలను, అన్నింటినిచ్చి పిమ్మట మానుకొనవలయును.

## చదువరులు గమనింపవలసిన విధులు.

40 భాండాగారము తెరువఁబడియున్న కాలములో చదువఁగోరికగలవారలెల్లరును వచ్చి పత్రికలనుగాని. గ్రంథములనుగాని చదువుకొనవచ్చును.

41 చదువరులు వలయుపుస్తకములను, భాండాగారకునిగాని సేవకునిగాని యడిగితీసికోవలెను. స్వయముగా తీసికొనరాదు. ఒకసారియొకపుస్తకముకంటెనెక్కువ యీయఁబడవు.

42 చదువరులు పుస్తకమును తీసికొనునప్పుడు రిజిష్టరుపై చేవ్రాలును గైకొన్న గ్రంథనామమును, ఉంచవలయును. తిరిగియిచ్చునప్పుడు భాండాగారకుని లేక సేవకుని సంతకము చేయించుకొనవలయును. అట్లు చేయింపనిచో అవస్తువులకుఁజదువరులే జవాబుదారులగుదురు.

43 చదువరులు బల్లపై నమర్పంబడిన పత్రికలను చదివినపిమ్మట యథాప్రకారము క్రమముగా నుంచవలెను పత్రికలను బల్లయొద్దనే చదువవలెను. ఇటునటుతీసికొనిపోఁగూడదు.

44 చదువునప్పుడు గల్లంతు సేయక యుండవలెను. కేకలు వేయుచు బిగ్గరగా నితరుల కాటంకముగల్గునట్లు ప్రవర్తింపరాదు.

45 తదావరణలో నెమ్మదికి భంగము గల్గించునట్టి పనులను, చుట్టలు, బీడీలు మొదలగునవి త్రాగుట చీట్లాడుట మొదలగువానిని జేయరాదు.

46 భాండాగార నిబంధనలకు వ్యతిరేకముగా నెవ్వరును ప్రవర్తింపరాదు.

శ్రీ

# బాలసరస్వతీ పుస్తక భాండాగారము,

## అంగలూరు.

స్థాపితము 1912 వ సం.

## చతుర్థ సంవత్సర చర్య.

(1915 సం. ర కార్య నివేదనము).

వాణీ ముద్రాక్షరశాల, బెజవాడ.

1915.

శ్రీ

# బాలసరస్వతీ పుస్తకభాండాగార నిబంధనలు.

అంగలూరు
బాలసరస్వతీ పుస్తకభాండాగారమువారిచే
ప్రచురింపబడియె.

కృష్ణాస్వదేశీముద్రాక్షరశాల, మచిలీపట్టణము.

1914

[ వెల 0-1-6

శ్రీ

# బాలసరస్వతీపుస్తకభాండాగారము,

## అంగలూరు.

స్థాపితము 1912 సం.

---

### ప్రధాన పోషకులు.

శ్రీయుత అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య ప్రొప్రయిటరుగారు, సిద్ధాంతం.
శ్రీయుత కొమ్మారెడ్డి వెంకట్రామయ్యగారు, పోతునూరు.

### పోషకులు

శ్రీయుత జమ్ముల నరసింహారావుగారు, తుళ్ళూరు.
శ్రీయుత లింగం. సు. వీరభద్రుడుగారు, బొమ్ములూరు.

### కార్యనిర్వాహక సంఘము.

1 త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు, అధ్యక్షుడు.
2 తిపిర్నేని రామయ్యగారు, కోశాధిపతి.
3 దుగ్గిరాల పూర్ణయ్యగారు, కార్యదర్శి.
4 ఆరెకపూడి రామశాస్త్రులుగారు, సహాయకార్యదర్శి.
5 తిపిర్నేని వెంకట్రామయ్యగారు.
6 మొర్నేని నాగయ్యగారు.
7 తిపిర్నేని లక్ష్మీపెరుమాళ్ళుగారు.

8 ఆరెకపూడి రామశాస్త్రులుగారు, చె. మునిసిఫ్.
9 త్రిపురనేని లక్ష్మీపెరుమాళ్లుగారు.
10 దుగ్గిరాల చిననర్సయ్యగారు.
11 గొట్టిపాటి సూర్యనారాయణగారు.
12 త్రిపురనేని సుబ్రహ్మణ్యముగారు.
13 బొప్పన వెంకటసుబ్బయ్యగారు.
14 త్రిపురనేని రామశాస్త్రులుగారు.
15 దుగ్గిరాల వెం. పూర్ణయ్యగారు.

సహాయులు.

1 ధూళిపాళ్ళ మురహరిరావుగారు, మొగలరాజపురం.
2 నిమ్మగడ్డ శేషయ్యగారు, చంద్రాల.
3 హనుమోరు రామస్వామిగారు, పెయ్యేరు.
4 కలగర వెంకటసుబ్బయ్యగారు, పెరిసేపల్లి.
5 వల్లూరుపల్లి నర్సయ్యగారు, పెరిసేపల్లి.
6 శింగవరపు వెంకటరత్నముగారు, కొమరవోలు.
7 గారపాటి రామచంద్రయ్యగారు, పెదపాడు.
8 మంద సుబ్బయ్యగారు, డోకిపర్రు.

---

## —* చందాదారులు *—

1 త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు
2 దుగ్గిరాల వెం. పూర్ణయ్యగారు
3 దుగ్గిరాల పూర్ణయ్యగారు
4 త్రిపురనేని లక్ష్మీపెరుమాళ్ళుగారు
5 తిపిర్నేని లక్ష్మీపెరుమాళ్ళుగారు
6 తిపిర్నేని వెంకట్రామయ్యగారు
7 తిపిర్నేని రామయ్యగారు
8 త్రిపురనేని రామశాస్త్రులుగారు
9 ఆరెకపూడి రామశాస్త్రులుగారు, చె॥ము
10 యెర్నేని నాగయ్యగారు నిసిఫ్
11 బొప్పన వెంకటసుబ్బయ్యగారు
12 గొట్టిపాటి రామబ్రహ్మంగారు
13 దుగ్గిరాల చిననరసయ్యగారు
14 ఆరెకపూడి బ్రహ్మయ్యగారు
15 కొండవీటి రామశేషాద్రిగారు
16 దుగ్గిరాల పురుషోత్తముగారు
17 అక్కినేని గోపాలస్వామిగారు
18 కాశికోటి సూర్యాచార్యులుగారు
19 దుగ్గిరాల వెంకటసుబ్బయ్యగారు
20 అట్లూరి చిననరసయ్యగారు
21 కొల్లి నాగభూషణముగారు
22 గొట్టిపాటి అ. సూర్యనారాయణగారు
23 దుగ్గిరాల జ. వెం. శివయ్యగారు
24 ఆరెకపూడి రామశాస్త్రులుగారు
25 లక్కరాజు శంకరరావుగారు
26 దుగ్గిరాల సీతారామయ్యగారు
27 అక్కినేని బలరామకృష్ణయ్యగారు
28 ఆరెకపూడి వె. మల్లయ్యగారు
29 గొట్టిపాటి సు. సూర్యనారాయణగారు
30 వీరపనేని శేషాద్రిగారు
31 ఆరెకపూడి శేషాద్రిగారు
32 తిపిర్నేని పూర్ణయ్యగారు
33 దుగ్గిరాల వీరభద్రుడుగారు
34 గొట్టిపాటి ఆంజనేయులుగారు
35 ఆరెకపూడి వెంకటరత్నముగారు
36 పాలతీర్థపు బంగారయ్యగారు
37 యెర్నేని వెంకటరత్నముగారు
38 కంచర్ల బసవకోటిలింగముగారు
39 తాతినేని నాగయ్యగారు
40 దిట్టకవి తిరుమలాచార్యులుగారు
41 జేటు సూరయ్యగారు
42 యెర్నేని వెంకట్రామయ్యగారు,
43 తిపిర్నేని వెంకటసుబ్బయ్యగారు
44 దుగ్గిరాల గోపాలస్వామిగారు
45 పొట్లూరి శ్రీవెంకటేశ్వర చెంచయ్యగారు, దింటకుర్రు.
46 లింగం నారాయణరావుగారు బొమ్మలూరు.
47 లింగం పాపినీడుగారు ,,
48 లింగం అ. వీరభద్రుడుగారు ,,
49 లింగం వెం. వీరభద్రయ్యగారు ,,
50 విస్సకోట వెంకట్రామయ్యగారు, చంద్రాల.
51 విస్సకోట వెంకటకృష్ణారావుగారు ,,
52 దావులూరి నాగయ్యగారు, పసుమర్రు
53 పర్వతనేని గోపాలకృష్ణయ్యగారు, సూజెళ్ళ.
54 పర్వతనేని భూషయ్యగారు ,,
55 గూడపల్లి గోపాలకృష్ణయ్యగారు, నందమూరు.
56 వస్నెంరెడ్డి సూర్యనారాయణగారు, గుంటూరు.
57 తాతినేని వెంకయ్యగారు, పుచ్చికాయలపూడి.
58 తాతినేని వెంకటచలంగారు. ,,
59 గుమ్మడి రామస్వామిగారు, దోసపాడు
60 గుమ్మడి సీతయ్యగారు ,,
61 అట్లూరి చంద్రయ్యగారు, చవుటపల్లి.
62 చెరుకూరి వెంకటసుబ్బయ్యగారు, పెరిసేపల్లి.
63 చెలసాని నాగభూషణముగారు, శేరీకల్వపూడి.
64 పర్వతనేని నారాయణరావుగారు, కొత్తవరము.

శ్రీ

# బాలసరస్వతీ పుస్తకభాండాగారము.

## సంగ్రహ చరిత్ర.

ఈ పుస్తకభాండాగారము సంస్కృతము నభ్యసించు కొందరు బాలవిద్యార్థులచే 1912 సం॥ జనవరి 1వ తేదీని (సంక్రాంతిపండుగనాడు) 248 ఆంధ్రగ్రంథములతో స్థాపింపఁబడినది. ఆవత్సర మీభాండాగారము మ. రా. శ్రీ దుగ్గిరాల రాఘవయ్యగారిభవనము దద్దెలేకుండ నుంచి 449 గ్రంథములతోను, రెండు మూడు వార్తాపత్రికలతోను గడపిరి. ద్వితీయవత్సరమందు భాండాగారమును వేరొక యద్దెగృహమునకు మార్చి, యత్యుత్సాహముతోఁ బాటుపడి 966 గ్రంథముల సేకరించిరి. సాంఘికులు పిన్నవయసువారగుటచేతను, అస్వాతంత్ర్యులగుటచేతను, స్వవిద్యాభివృద్ధికై యత్నింపవలసినవారగుటచేతను, యిక్కార్యమును కొనసాగించుట కష్టసాధ్యమనియెంచి, ద్వితీయవత్సరాంతమునకు కొందఱి పెద్దల నొక కార్యనిర్వాహకసంఘముగా నేర్పఱిచి సకలజనాకర్షణ మొనర్చుచున్న యీ భాండాగారపు పరిపాలనాభారమును వారిపై నుంచిరి.

అంతవరకు భాండాగారమువారు గ్రంథముల నిండ్లకీయమిచే భాండాగారమునకువచ్చు కొలదిమందికిమాత్రమే లాభకారిగా నుండెడిది. కాని పైఁజెప్పిన కార్యనిర్వాహకసంఘమువారు వెంటనే నిబంధన లేర్పఱిచి చందాఁ గైకొనకయే స్త్రీలకును, చందాదార్లకును గ్రంథముల నిండ్లకీయఁ బ్రారంభించిరి. ద్వితీయవార్షికోత్సవము మ. రా. శ్రీ బి. ఆదినారాయణనాయుడు బి.ఏ., బి.యల్., గారి యధ్యక్షతక్రింద జయప్రదముగా జరుపఁబడినది.



తృతీయవత్సరమునందు పూర్వోక్తగృహము తగినంత వీలుగా నుండకపోవుటచే పాఠకుల సౌకర్యార్థమై పురమధ్యమందున్న సుందరభవనమునకు భాండాగారమును మార్చిరి. తదుద్దేశఫలితముగా పాఠకులుగూడ విశేషముగా విచ్చేసిరి. పొరుగూళ్ళవారిని కూడ చందాదార్లుగాఁ జేర్చుకొని వలయుగ్రంథముల నొసంగిరి. మరియు నాంధ్రదేశమందు ప్రసిద్ధివడసిన యన్నిపత్రికలను, గ్రంథమాలలనుఁ జేర్చి భాండాగారము నలంకరించిరి.

## తృతీయ వార్షికోత్సవము.

ఈ విధముగా నత్యున్నతస్థితికిఁ గొనిరాబడిన యీ భాండాగారముయొక్క తృతీయవార్షికోత్సవము దీనికై ప్రత్యేకించి వేయఁబడిన యొక పెద్దపందిలియందుఅడుసుమిల్లిగోపాలకృష్ణయ్యప్రొప్రయిటరుగారియాధిపత్యమున జరిగించితిమి. సుమారు వేయిమంది సభ్యులానాటి సభకు సమావేశమైరి. దైవోపాసనతో సభాకార్యక్రమమారంభింపఁబడెను. అగ్రాసనాధిపతిగా రన్యదేశభాండాగారములయొక్కయు, ఆంధ్రదేశీయ గ్రంథాలయములయొక్కయు స్థితిగతుల తేటతెల్లముగా ముచ్చటించి యీభాండాగారాభివృద్ధి కడు శ్లాఘనీయమని పల్కిరి. కార్యదర్శి భాండాగారపు సంవత్సరచర్యం జదివినపిదప బాలురచే నాంధ్రభాషావిలాసము శ్రవణానందముగాను, కర్ణపేయముగాను ప్రదర్శింపబడెను. అనంతర మేతద్విషయమునే దుగ్గిరాల వెంకటసుబ్బయ్య, చాపరాల వెంకటాద్రిగార్లును, చరిత్రపఠన ప్రయోజనముం గురించి దుగ్గిరాల రాఘవచంద్రయ్యచౌదరి, కార్యమపూడి రాజమన్నారు కవిగార్లును, ఆంధ్రగ్రంథభాండాగారోద్యమ వ్యాపనముంగూర్చి శ్రీయుత అయ్యంకి వెంకటరమణయ్యగారును, దీర్ఘోపన్యాసములఁగావించి సభ్యులకు ప్రమోదమొనఁగూర్చిరి. ఇంకను పలువురు పలువిషయములఁ జర్చించినపిమ్మట నధ్యక్షులు తమయంత్యోపన్యాస మొసఁగిరి. పిదప గ్రామాంతరమునుండి విచ్చేసిన సభ్యులకును, సభాధ్యక్షులకును స్వాగతవందనము లర్పింపఁబడి జయజయనాదములతోడను, జాతీయగీతము

లతోడను సభ ముగింపఁబడెను.

ఈ సంవత్సరము 1850 ఆంధ్రగ్రంథములును, 88 సంస్కృత గ్రంథములును, 25 తాళపత్రగ్రంథములును, 94 పత్రికాసంపుటము లునుఁ గలవు. 76 చందాదార్లుగలరు. మఱియు 42 స్త్రీపాఠకులతోడ ను, 20 పత్రికలతోడను నొక శాఖాసంఘముతోడను విరాజిలుచున్న ది. సరాసరి ప్రతిదినము 26 చదువరులు విచ్చేసి జ్ఞానోపార్జనకై వల యు గ్రంథములను, పత్రికలనుఁ జదువుకొని పోవుచున్నారు. రాత్రిపా ఠశాల నొకదానిని భాండాగారపోషణక్రింద నిర్వహించుచున్నాము.

ఇది యిప్పటివరకు భాండాగారముయొక్క సంగ్రహ చరిత్ర. ఇప్పుడు 1915 సంవత్సరపు చర్యను విపులముగాఁ దెలుపుచున్నాము.

1914 సంవత్సరము జనవరి మొదలు 1915 జనవరివరకును, 1915 జన వరి మొదలు నవంబరు వరకును భాండాగారము చెందిన వృద్ధిక్షయములఁ గనఁబరచు పట్టిక.

| విషయము. | 1914 | 1915 |
|---|---|---|
| చందాదారులు | 60 | 76 |
| గ్రంథములిండ్లకుఁ దీసికొనిపోయిపఠించు స్త్రీలు | 40 | 42 |
| ప్రతిదినము సరాసరి భాండాగారమునకువచ్చు చదువరులు | 25 | 26 |
| భాండాగారపు తెలుగుపుస్తకములు | 1500 | 1850 |
| సంస్కృతగ్రంథములు | ... | 88 |
| తాళపత్రగ్రంథములు | 1 | 25 |
| పత్రికా సంపుటములు | ... | 94 |
| పత్రికలు, గ్రంథమాలలు | 28 | 32 |



1915 సం॥రం జనవరి లగాయతు నవంబరు 20 తేదీవఱకు భాండాగారముయొక్క ఆదాయవ్యయముల పట్టిక.

| విషయము. | జమ | | | ఖర్చు | | |
|---|---|---|---|---|---|---|
| గతసంవత్సరపు నిల్వ ... ... | 44 | 9 | 9 | | | |
| చందాదారులవలన జమ ... ... | 210 | 8 | 0 | | | |
| విరాళములు ... ... | 15 | 4 | 0 | | | |
| వివాహపు మామూళ్ళు ... ... | 14 | 0 | 0 | | | |
| గ్రంథములువగయిరా అమ్మకంవల్ల జమ ... | 33 | 11 | 9 | | | |
| గతవార్షికోత్సవమునకు విరాళములు ... | 51 | 12 | 0 | | | |
| మొత్తము ... | 369 | 13 | 6 | | | |
| ఖర్చులు. | | | | | | |
| గ్రంథములు పత్రికలు వగయిరాలకు ఖర్చు ... | | | | 85 | 12 | 0 |
| బీరువాలకు ఖర్చు ... ... | | | | 17 | 0 | 0 |
| బైండింగు ... ... ... | | | | 29 | 6 | 8 |
| అద్దె ... ... ... | | | | 15 | 0 | 0 |
| గతవార్షికోత్సవమునకు ఖర్చు ... ... | | | | 74 | 1 | 9 |
| చిల్లరఖర్చులు తపాలాఛార్జీవగయిరా ... | | | | 23 | 7 | 6 |
| అచ్చుపనులు ... ... ... | | | | 18 | 4 | 0 |
| యీరోజువరకు యీవార్షికోత్సవమునకుఖర్చు... | | | | 11 | 4 | 3 |
| ఖర్చు మొత్తం ... | | | | 274 | 4 | 2 |
| ఖర్చుపోనునిల్వ ... | 95 | 9 | 4 | | | |
| కోశాధిపతిగారివద్ద ప్రామిసరీనోట్లమూలముగా నున్నధనము అసలు ... | 158 | 6 | 0 | | | |
| మొత్తము నిల్వధనం ... | 253 | 15 | 4 | | | |

## కార్యనిర్వాహక సభలు.

ఈసంవత్సరము భాండాగారపు సర్వకార్యముల నెరవేర్చుకొనుటకును, పరిపాలనకు సంబంధించిన యితరవిధుల ననుసరించుటకును, 3 కార్యనిర్వాహక సభలమాత్రమే జరిపితిమి.

---

## సార్వజనిక సభలు.

ప్రతి ఆదివారము వక్తృత్వముల వరుసనెంచి బాలవిద్యార్థి సంఘమువారిచే నీతి, మత, సాంఘిక, భాషావిషయికములగు నుపన్యాసముల నిప్పించుచున్నాము. మరియు జనోపయోగకరములగు విషయములప్పుడప్పుడు పెద్దలచేఁ జెప్పించి సాధారణజనులకొక విధమయిన యభిరుచిఁ గల్గఁజేయుచున్నాము. ఇట్టి సార్వజనిక సభలీసంవత్సరమున 26 జరిగించితిమి. ఈశ్వరానుగ్రహమున్నచో ముందింతకంటె నెక్కువగా జరుపగలము.

---

## పరీక్షలు - బహుమతులు.

పెక్కుకార్యభారములందు నిమగ్నులమయియున్న మాకు తగునట్లు ప్రోత్సాహసాహాయ్యములు కలుగకుంటచే పరిషత్తు నొకదాని నెలకొల్పనెంచియు, విఫలప్రయత్నులమైతిమి. అందులకెంతయు చింతిలుచున్నారము. అయినను మాగ్రామ బాలికాపాఠశాలలో నాంధ్ర సాహిత్యమందు తీర్ణులైనవారికి 8 రూప్యముల విలువగల గ్రంథముల బహుమతిగా నొసంగితిమి. తెనాలిపురమందున్న కమ్మవిద్యార్థి సంఘమువారికి పదిరూపాయిల గ్రంథములనిచ్చితిమి.

---



## ప్రాచీనగ్రంథ సంపాదనము

ప్రాచీనార్యులు తమ భవిష్యత్సంతానముయొక్క పురోభివృద్ధికయి వలయుమహద్విషయములనెల్ల తాళపత్ర లిఖితములుగానుంచిరి. కొంతకాలమువరకు దేశీయులకు వానియందుగల మక్కువచే ప్రాణములకంటె నెక్కుడుతీపిగా వానినిఁగాపాడిరి. కాని ముద్రణాసౌకర్యములు ప్రబలమైనతోడనే యీ యముద్రిత గ్రంథములు జనసామాన్యమునందలి యజ్ఞానప్రభావముచే నిరసనభావమునకుం గురియయి క్రిమికీటకాదుల కాహారమగుచున్నవి. ఇటీవల కొందరికి గ్రంథ ప్రయోజనము మనమున నాటి తత్సంపాదనమునకై యత్నించుచున్నారు. కాని గ్రంథ భాండాగారములవారీవిషయమై శ్రద్ధవహింపకుండుట మిగుల చింతాకరము. ఏదేని యొక భాండాగారముయొక్క గౌరవస్థానము తత్ప్రాచీన గ్రంథసంచయమునుబట్టియే నిర్ణయింపఁదగినదని మాముఖ్యోద్దేశము. అదియే మా ప్రాచీన గ్రంథసంపాదనోద్యమమునకు ప్రబల కారణము. ప్రస్తుతము బాలవిద్యార్థి సంఘమువారిచే వేసవికాలములో నెండయు, వానయు ననక యనేకకష్టనష్టములకు పాల్పడి సంపాదింపఁబడిన 25 ప్రాచీన గ్రంథములు మాభాండాగారము నలంకరించుచున్నవి. అందముద్రితములని మాకుతోచిన కొన్నిగ్రంథముల నిందు పొందుపఱచుచున్నాము.

| | గ్రంథము పేరు. | | కవి పేరు. |
|---|---|---|---|
| 1 | యోగోద్భవామృతసారము(పద్యకావ్యము) | | బొడ్డపాటికృష్ణయ్య |
| 2 | శ్రీరామస్తవరాజము | ,, | మల్లనార్యుడు |
| 3 | బ్రహ్మాండవచనము | | |
| 4 | భల్లాణ చరిత్రము | ,, | పోచిరాజు వీరనామాత్యుడు |
| 5 | సూత్రగణితము (పద్యములు) | | |
| 6 | పాటిబళ్ళ సుందరరామశతకము | | |
| 7 | ఆత్మపూజావిధానము | | |

8 గురుగీతాసారము (పద్యకావ్యము) నారపామాత్యుడు
9 వేదాంతమూర్తికస్వరూపములోని
తత్వబోధాప్రకరణము (వచనము)
10 దైవకీర్తనలు
11 అధ్యారూపోపవాదము (వచనము) ఆచార్యస్వాములు
12 మానసబోధ సంధాయకసప్తవింశతి తాడిపల్లి పానకాల్రాయుడు
13 నాగేశ్వర శతకము.

ఆంధ్రమహాజనుల యాదరణ భాగ్యమబ్బినచో నిందొకటి రెంటి నచ్చొత్తింప నభిలషించుచున్నాము.

---

## గోక్లే రాత్రిధర్మపాఠశాల.

యేమహాత్ముడు భారతదేశోద్ధరణమునకై తనజీవితమును ధారపోసెనో యేయాపద్బాంధవుడు దక్షిణాఫ్రికా భారతీయులపాలిటి కల్పవృక్షమై వెలసెనో, యేరాజకీయ మహర్షి డాంబిక బిరుదంబుల కాసింపక దననామమును సార్థకపఱచుకొనియెనో, యేసాత్వికమూర్తి తన వినిర్మల సత్ప్రవర్తనచే భారతజాతికంతకు నుగుణపాఠము నేర్పి పుణ్యలోకమును జూఱగొనియెనో, యట్టి లోకమాన్య గోపాలకృష్ణ గోఖలేగారి స్మృతిచిహ్నముగా నొక ప్రతిష్ఠాపనము స్థాపింపనెంచి బాల విద్యార్థి సంఘమువారు కాయకష్టముచే పగలంతయు పాటుబడి జీవించు బీద విద్యార్థుల కుచితముగా విద్యగరపుటకై ది 28-2-1915 తారీఖున 'గోక్లే రాత్రి ధర్మపాఠశాల' యనుపేరున నొకరిద్దరు విద్యార్థులతో నీ పాఠశాలను నెలకొల్పిరి. వారి సదుద్దేశమున కెంతయు సంతసించిమా భాండాగారమువారు పాఠశాలను తమపోషణక్రిందికి దీసికొనిరి. ప్రస్తుతము 32 విద్యార్థులును యిద్దరుపాధ్యాయులును కలరు. ఉపాధ్యాయులు వేతనముగొనకయే యత్యంతాభిమానము కలిగి పనిచేయుచున్నారు. విద్యార్థులకు పలయుపుస్తకములు మొదలగు పరికరములెల్ల భాం



డాగారపు ద్రవ్యముతోడనే సమకూర్పబడుచున్నవి. ప్రస్తుతమీపాఠశాలయున్న భాండాగారమందిరము విద్యార్థుల రాకపోకల కనుకూలముగాలేదు. కావున ప్రత్యేక స్థలముకయి ప్రయత్నించుచున్నాము. ఈ పాఠశాలాభివృద్ధికై సిరీక్షించుచు సర్వేశ్వరుని కనేక వందనశతంబులర్పించుచున్నాము.

---

## గోక్లే ధర్మవిద్యానిలయ సంఘము,
## దింటకుర్రు.

ఆంధ్రదేశములో గ్రంథాలయముల నెలకొల్పి శాఖాసంఘములుగాఁ జేర్చుకొని చేయూత నొసంగుట మాముఖ్యోద్దేశములలో నొకటియగుటచే మాబాలవిద్యార్థిసంఘమువారిచే ది 16-3-1915 తేదీని స్థాపింపఁబడిన యీసంఘమును మాభాండాగార శాఖగాఁదీసికొంటిమి. ఈసంఘ పుస్తకభాండాగారమునకు 312 గ్రంథములు 16 చందాదారులును కలరు. ప్రతిదినమును పదుగురు చదువరులు భాండాగారమునకు దయచేసి పుస్తకపత్రికాదుల పఠించుచున్నారు. చందాదారులకే గాక గ్రామస్థుల కెల్లరకుఁగూడ నుచితముగా గ్రంథము లిండ్లకీయఁబడుచున్నవి. ప్రతిమాసమును చందామూలమున ఆరు రూపాయిల ఆదాయమును అయిదురూప్యముల వ్యయమునగుచున్నది. ఈక్రిందిపరిపాలకులచే నీసంఘము యథావిధిగా నిర్వహింపఁబడుచున్నది.

1 చాపరాల సీతారామస్వామిగారు, అధ్యక్షుడు.
2 పొట్లూరి [illegible]రయ్యగారు, ఉపాధ్యక్షుడు.
3 పొట్లూరి శ్రీ వెంకటేశ్వర్లుగారు, కార్యదర్శి. అందు కోశాధిపతి.
4 పొట్లూరి శ్రీ వెంకటేశ్వర చెంచయ్యగారు, సహాయకార్యదర్శి.

---

ఈక్రిందిపత్రికలును, గ్రంథమాలలును, మా భాండాగారము నలంకరించుచున్నవి.

### ఆంధ్రమాసపత్రికలు.

1 మానవసేవ. 2 ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. 3 వ్యవసాయ. 4 దివ్యజ్ఞానదీపిక. 5 హిందూసుందరి. 6 వివేకవతి. 7 ప్రబోధిని. 8 గృహలక్ష్మి 9 త్రిలిఙ్గ. 10 కృష్ణాజిల్లా గజెట్.

### ఆంధ్రవార్తాపత్రికలు.

1 ఆంధ్రదినపత్రిక 2 శశిలేఖ 3 ధర్మసాధని 4 కృష్ణాపత్రిక 5 రవి 6 దేశమాత.

### ఆంగ్లేయ పత్రికలు.

(1) Amrita Bazaar–By weekly (2) Epiphany– Weekly (3) Students'Own Magazine (4) The Central Hindu College Magazine (monthly).

### గ్రంథమాలలు.

1 విజ్ఞానచంద్రిక 2 ఆంధ్రప్రచారిణి 3 అనుబంధ గ్రంథమాల 4 ఆంధ్రభాషాభివర్ధని 5 లీలావతీ 6 ఆంధ్రవిజ్ఞానభానోదయ 7 సుబోధిని 8 ఆంధ్రసరస్వతీ 9 ఆయుర్వేదాశ్రమ 10 సమ్మోదినీ 11 వేగుఁజుక్క 12 వేగుఁజుక్కకథావళి.

ఇందు వ్యవసాయ, ఆంధ్రసాహిత్య, కృష్ణా, శశిలేఖ, ఆంధ్రదిన పత్రిక, ధర్మసాధని, Epiphany పత్రికలును, విజ్ఞానచంద్రిక, ఆంధ్ర ప్రచారిణీ అనుబంధగ్రంథమాల, సుబోధినీ, ఆయుర్వేదాశ్రమ, వేగుఁజుక్క, వేగుఁజుక్క కథావళీగ్రంథమాలలు భాండాగారసంఘముచేఁ దెప్పింపఁబడుచున్నవి.

---



### వందనములు.

ఇవిగాక దివ్యజ్ఞానదీపిక, ప్రబోధినీపత్రికలు తత్పత్రికాధిపతుల చేతను, దేశమాత పొట్లూరి శ్రీవెంకటేశ్వర్లుగారిచేతను, రవి ఆంధ్ర భాషాభివర్ధని, లీలావతి, ఆంధ్రవిజ్ఞానభానూదయ, ఆంధ్రసరస్వతీగ్రంథ మాలలు ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారిచేతను, ఆంధ్రప్రచారిణీగ్రంథ మాల దుగ్గిరాల వెంకటసుబ్బయ్యగారిచేతను, సమ్మోదినీగ్రంథమాల ములుకుట్ల సుబ్బరామయ్యగారిచేతను, కృష్ణాజిల్లాగజెట్ వీరపనేని శేషాద్రిగారిచేతను, Amrita Bazaar దాసరి లక్ష్మీనారాయణ, విన్న కోట వెంకటకృష్ణారావుగార్లచేతను, Central H. C. Magazine, వివేకవతిపత్రికలు తిపిర్నేని వెంకటసుబ్బయ్యగారిచేతను, మానవసేవ జూపూడి నాంచారయ్యగారిచేతను, Students' own Magazine తులాబందుల శ్రీరాములు గారిచేతను మాభాండాగారమునకుఁ దెప్పింపబడుచున్నవి. వీరికెల్లరకు మాకృతజ్ఞతాభివందనములు.

మరియు హిందూసుందరి, గృహలక్ష్మిపత్రికల నత్యంతాదరముతో మాభాండాగారమునకుఁ దెప్పించిన శ్రీమతి అట్లూరి శేషమ్మగారికిని, సగముఖరీదున కొనఁగుచున్న మానవసేవ, హిందూసుందరి, లీలావతి, వేగుఁజుక్క, సుబోధినీ సంపాదకులకును, కొంతతగ్గించియిచ్చుచున్న వ్యవసాయ, దేశమాత, గృహలక్ష్మి, ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికాధిపతులకును వందనసహస్రము లర్పించుచున్నాము.

---

### శాశ్వతభవన ప్రయత్నము.

స్వంతభవనములు లేని గ్రంథభాండాగారములు శాశ్వతప్రతిష్ఠాపితములు కాజాలవని తలంచి మాగ్రామమధ్యముననున్న గ్రామకంఠములోని స్థలమునకై రెండుసార్లు ప్రభుత్వమువారికి దరఖాస్తుచేసితిమి. కాని యాదరఖాస్తులు కొన్నికారణములవల్ల రద్దుకాబడినందులకు మిగుల చింతిలుచున్నారము.

# బాలసరస్వతీ పుస్తకభాండాగార

## ధర్మసంఘము.

కార్యభారవిశేషముచే నీధర్మసంఘమును భవననిర్మాణమునకై భాండాగారోపశాఖగా నేర్పాటుచేసితిమి. ఈసంఘమువారు కొంత ధనమును సంపాదించి 3000 గజముల స్థలమును గడించిరి. భవననిర్మాణమునకయి యత్నించుచున్నారు. ఈదిగువ నుదహరించిన యుదారపురుషు లేతత్సంఘమునకు పరిపాలకులుగా నున్నారు.

శ్రీయుత పర్వతనేని మల్లిఖార్జునుడుగారు, అధ్యక్షుడు.

" అడ్డుమిల్లి గోపాలకృష్ణయ్యగారు } ఉపాధ్యక్షులు,
" మల్లెల శివరామకృష్ణయ్యగారు }

" లింగం నాగభూషణంగారు } కార్యదర్శులు.
" త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు }

" తిపిర్నేని రామయ్యగారు

" తిపిర్నేని లక్ష్మిపెరుమాళ్ళుగారు

" తిపిర్నేని వెంకట్రామయ్యగారు

" దుగ్గిరాల పూర్ణయ్యగారు

" ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు.



బాలసరస్వతీ పుస్తకభాండాగార ధర్మసంఘమునొక్క-

ఆదాయ వ్యయముల పట్టిక.

| వివయము. | జమ | | | ఖర్చు | | |
|---|---|---|---|---|---|---|
| చందాలు విరాళములు వగయిరావల్ల జమ | 320 | 0 | 0 | | | |
| స్థలమునుకొని బయానాగా యిచ్చినఖర్చు | | | | 170 | 0 | 0 |
| రయిలుచార్జి వగయిరాఖర్చులు | | | | 58 | 0 | 8 |
| ఖర్చుపోను నిల్వరొక్కము | 91 | 15 | 9 | | | |
| యింకను రావలసిన బాకీలు | 117 | 0 | 0 | | | |

## శ్రీబాలసరస్వతీ పుస్తకభాండాగార ధర్మసంఘము,

## అంగలూరు.

యావజ్జీవపోషకులు.

శ్రీయుత మల్లెల శివరామకృష్ణయ్యగారు ప్రొప్రయిటర్, రాయపూడి.

ప్రధానపోషకులు.

శ్రీయుత పాలావర్షుల కామేశ్వరరావుగారు, బెజవాడ.
" రావెల తిరుపతయ్యగారు తుళ్ళూరు
" అంచే శివయ్యగారు, ఈమని

## పోషకులు.

శ్రీయుత త్రిపురనేని సోమయ్యగారు, తాడికొండ.

,, మోపర్తి సూర్యనారాయణగారు, తక్కెళ్ళపాడు.

## సహాయులు.

| | | |
|---|---|---|
| శ్రీయుత | కోవెలమూడి గోపాలకృష్ణయ్యగారు ప్లీడరు | బెజవాడ |
| ,, | చెరుకూరి పున్నయ్యగారు | మొగలరాజపురం |
| ,, | కాట్రగడ్డ గంగయ్యగారు | ,, |
| ,, | కాట్రగడ్డ నరసయ్య, పిచ్చయ్యగార్లు | ,, |
| ,, | ధూళిపాళ్ల వెంకట సుబ్బయ్యగారు | ,, |
| ,, | పాటిబండ్ల భూషయ్యగారు | ,, |
| ,, | రావెల వెంకయ్యగారు | తుళ్ళూరు |
| ,, | రావెల రామలింగయ్యగారు | ,, |
| ,, | జమ్ముల చంద్రయ్యగారు | ,, |
| ,, | పువ్వాడ సుబ్బారావుగారు | ,, |
| ,, | కాకుమాని సుబ్బయ్యగారు | ,, |
| ,, | జమ్ముల శేషగిరిరావుగారు | ,, |
| ,, | నూతక్కి వీరరాఘవయ్యగారు | గుంటూరు |
| ,, | వాసిరెడ్డి మాధవయ్యగారు | చేబ్రోలు |
| ,, | చెరుకూరి వెంకట్రామయ్యగారు | ఇస్తలి |
| ,, | మునునూరి వెంకటప్పయ్యగారు | పేరుకలపూడి |
| ,, | వాసిరెడ్డి నాగయ్యగారు | చినపాలెము |
| ,, | కొంగర సీతారామయ్యగారు | మోరంపూడి |
| ,, | చింతమనేని వెంకట సుబ్బయ్యగారు | ,, |

(3)



## అభిమానులు.

| | | |
|---|---|---|
| శ్రీయుత | కొమ్మినేని వెంకటప్పయ్యగారు | తుళ్ళూరు |
| ,, | పువ్వాడ రంగయ్యగారు | ,, |
| ,, | కానుమల్లి రుద్రయ్యగారు | అత్తిలి |
| ,, | వాసిరెడ్డి శివరామయ్యగారు | చేబ్రోలు |
| ,, | దేవభక్తుని అనంతరామయ్యగారు | ,, |
| ,, | దేవభక్తుని సీతారామయ్యగారు | ,, |
| ,, | కంచర్ల రత్తయ్యగారు | బ్రాహ్మణకోడూరు |
| ,, | రామినేని క్రిష్ణయ్యగారు | ,, |
| ,, | యడ్లపల్లి బుచ్చయ్యగారు | ,, |
| ,, | దాసరి వెంకటసుబ్బయ్యగారు | ,, |
| ,, | మద్ది రాధాకృష్ణయ్యగారు | ,, |
| ,, | రావిపాటి కృష్ణయ్యగారు | వేటపాలెం |
| ,, | తుమ్మల వెంకయ్యగారు | గోళ్ళమూడిపాడు |
| ,, | చిగురుపాటి నర్సయ్యగారు | దొప్పలపూడి |
| ,, | కావూరి సుబ్బయ్యగారు | ,, |
| ,, | గడ్డిపాటి అంకమ్మగారు | ,, |
| ,, | మిక్కిలినేని కాశయ్యగారు | మంచికలపూడి |
| ,, | మాగంటి బాపినీడుగారు | చాటపర్రు |
| ,, | గారపాటి అంజనేయులుగారు | ,, |
| ,, | పంకినేని రామయ్యగారు | ,, |
| ,, | గుత్తా రామయ్యగారు | ,, |
| ,, | దొడ్డపనేని క్రిష్ణయ్యగారు | ,, |
| ,, | మాగంటి సుబ్రహ్మణ్యంగారు | ,, |
| ,, | గుత్తా కోటయ్యగారు | ,, |
| ,, | గుత్తా వెంకయ్యగారు | ,, |

| | | |
|---|---|---|
| ,, జల్లెళమూడి తిరుపతయ్యగారు | | కొవ్వలి |
| ,, వెలమాటి రామకృష్ణయ్యగారు | | ,, |

పైనచెప్పఁబడిన వారికిని కొద్దిచందాల నొసంగిన తదితిరులకును మాకృతజ్ఞతాభి వందనములు.

---

ఈక్రింది భాషాభిమానులొసంగిన విరాళములను వందనపూర్వకముగా నందుకొనుచున్నాము.

| పేరు. | గ్రామము పేరు. | చందా. |
|---|---|---|
| దుగ్గిరాల పూర్ణయ్యగారు | అంగలూరు | రు 4_0_0 |
| త్రిపురనేని లక్ష్మిపెరుమాళ్లగారు | ,, | 3_0_0 |
| తిపిర్నేని లక్ష్మిపెరుమాళ్లగారు | ,, | 2_0_0 |
| తిపిర్నేని వెంకట్రామయ్యగారు | ,, | 3_0_0 |
| తిపిర్నేని రామయ్యగారు | ,, | 8_0_0 |
| త్రిపురనేని రామశాస్త్రుల్లగారు | ,, | 2_0_0 |
| ఆరెకపూడి రామశాస్త్రుల్లగారు (మునిసిఫ్) | ,, | 4_0_0 |
| అక్కినేని శేషయ్యగారు | ,, | 1_C_0 |
| యెర్నేని నాగయ్యగారు | ,, | 8_0_0 |
| దుగ్గిరాల వెం. పూర్ణయ్యగారు | ,, | 1_0_0 |
| దుగ్గిరాల రాఘవచంద్రయ్యగారు | ,, | 1_0_0 |
| దుగ్గిరాల వెంకటసుబ్బయ్యగారు | ,, | 4_0_0 |
| లింగం ఆ. వీరభద్రుడుగారు | బొమ్మలూరు | 2_0_0 |
| లింగం పాపినీడుగారు | ,, | 2_0_0 |
| లింగం వెంకటరత్నంగారు | ,, | 2_0_0 |
| ఆరెకపూడి రామశాస్త్రుల్లగారు | అంగలూరు | 4_0_0 |
| ఆరెకపూడి పెదమల్లయ్యగారు | ,, | 3_0_0 |



| | | |
|---|---|---|
| గొట్టిపాటి సూర్యనారాయణగారు | ,, | 0_8_0 |
| తిపిర్నేని పూర్ణయ్యగారు | ,, | 0_8_0 |
| అట్లూరి పెదనాగభూషణంగారు | ,, | 1_0_0 |
| తిపిర్నేని సుబ్బయ్యగారు | ,, | 2_0_0 |
| తిపిర్నేని రత్తంగారు | ,, | 0_8_0 |
| దుగ్గిరాల శివయ్యగారు | ,, | 1_0_0 |
| బొప్పన గోపాలకృష్ణయ్యగారు | ,, | 1_0_0 |
| ఆరెకపూడి వెంకటరత్నముగారు | ,, | 0_8_0 |
| దుగ్గిరాల సూర్యనారాయణగారు | ,, | 1_0_0 |
| పొట్లూరి రంగయ్యగారు | దింటకుర్రు | 1_0_0 |
| గుత్తా గంగయ్యగారు | దొండపాడు | 8_0_0 |
| చాపరాల జన్నయ్యగారు | గుడ్లవల్లేరు | 1_0_0 |

వివాహకట్నముల నొసఁగిన వీరికి మావందనములు.

| | | |
|---|---|---|
| త్రిపురనేని నర్సయ్యగారు | అంగలూరు | 1_0_0 |
| దుగ్గిరాల రం. శివయ్యగారు | ,, | 1_0_0 |
| అక్కినేని బలరామకృష్ణయ్యగారు | ,, | 2_0_0 |
| దుగ్గిరాల అమరయ్యగారు | ,, | 1_0_0 |
| దుగ్గిరాల నాగయ్యగారు | ,, | 1_0_0 |
| తిపిర్నేని రామస్వామిగారు | ,, | 1_0_0 |
| ఆరెకపూడి వెంకటరత్నంగారు | ,, | 1_0_0 |
| బొప్పన చినపున్నయ్యగారు | ,, | 0_8_0 |
| గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారు | ,, | 1_0_0 |
| గొట్టిపాటి సూర్యనారాయణగారు | ,, | 0_8_0 |
| గొట్టిపాటి వెంకటప్పయ్యగారు | ,, | 0_8_0 |
| గొట్టిపాటి రామయ్యగారు | ,, | 0_8_0 |
| ఆరెకపూడి పెదమల్లయ్యగారు | ,, | 0_8_0 |

| | | | |
|---|---|---|---|
| ఆరెకపూడి సుబ్బయ్యగారు | ,, | | 1_0_0 |
| మండా శీతయ్యగారు | ,, | | 0_8_0 |

ఈక్రిందివారీ దిగువనుదహరించిన విలువగల గ్రంథములను
దయతో మాకొసంగిరి.

| పేరు. | కాపురము. | పుస్తకములు. | వెల. |
|---|---|---|---|
| మ. రా. శ్రీ వాసిరెడ్డి వెంకటసుబ్బయ్యగారు | తుమ్మపూడి | 1 | రు 1_8_0 |
| ,, రామమోహనధర్మపుస్తకభాండాగారము | బెజవాడ | 2 | 1_9_0 |
| ,, వేగుచుక్క గ్రంథమాల | బరంపురము | 7 | 7_0_0 |
| ,, సంకా కోటయ్యగారు | బెజవాడ | 8 | 4_4_6 |
| ,, మద్ది రాధాకృష్ణయ్యగారు | బ్రాహ్మణకోడూరు | 8 | 6_0_0 |
| ,, ఆదిపూడి సోమనాథరావుగారు | పిఠాపురం | 4 | 2_6_0 |
| ,, హిందూసుందరిపత్రికాధిపతిగారు | కాకినాడ | 4 | 1_0_0 |
| ,, గోక్లేధర్మవిద్యానిలయసంఘము | దింటకుర్రు | 4 | 1_12_0 |
| ,, ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు | అంగలూరు | 2 | 2_5_0 |
| ,, దువ్వూరి జగన్నాథశర్మగారు | ఆంధ్రశేంగి | 1 | 0_8_0 |
| ,, గారపాటి అంజనేయులుగారు | చాటపర్రు | 25 | 10_9_0 |
| ,, ములుకుట్ల సుబ్బరామయ్యగారు | అంగలూరు | 1 | 0_8_0 |
| ,, కొల్లి సీతయ్యగారు | వేల్పూరు | 1 | 0_8_0 |
| ,, సీతారామపుస్తకభాండాగారము | మండపేట | 2 | 0_9_0 |
| ,, పర్వతనేని నారాయణరావుగారు | కొతరము | 1 | 1_4_0 |
| ,, నాగినేని వెంకటకవిగారు | అమ్మనబ్రోలు. | 9 | 7_4_0 |
| ,, టి. కేశవరావుగారు | ఇనగల్లు | 2 | 0_15_0 |
| ,, కాశి సోమసుందరంగారు | అంగలూరు | 1 | 1_4_0 |
| ,, క్రొత్తపల్లి సూర్యారావుగారు | మద్రాసు | 7 | 1_4_0 |
| ,, ఆంధ్రభాషాసంరక్షకసమాజము | కాకినాడ | 6 | 1_4_0 |



| | | | |
|---|---|---|---|
| ,, పర్వతనేని భూషయ్యగారు | నూజెళ్ళ | 20 | 15_0_0 |
| ,, కోవెలమూడి గోపాలకృష్ణయ్యగారు | బెజవాడ | 1 | |
| ,, ఆరెకపూడి కాశిగారు | అంగలూరు | 1 | 0_7_0 |
| ,, రామమోహన్ క్లబ్బు | ఉంగుటూరు | 1 | |
| ,, నందిరాజు చలపతిరావుగారు | ఏలూరు | 2 | 1_0_0 |
| ,, బాలసరస్వతీపుస్తకభాండాగారము | అంగలూరు | 149 | 181_0_9 |
| ,, కె. రామానుజరావు | బందరు | 1 | 0_6_0 |
| ,, త్రిపురనేని నరసయ్యగారు | అంగలూరు | 12 | 6_0_0 |
| ,, త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు | అంగలూరు | 25 | 6_0_0 |
| ,, యెర్నేని సుబ్రహ్మణ్యంగారు | అంగలూరు | 1 | |
| ,, చెలసాని నాగభూషణంగారు | అంగలూరు | 2 | 1_4_0 |
| ,, పెమ్మరాజు వెంకటాచలపతిరావుగారు | బందరు | 4 | 1_0_0 |
| ,, దుగ్గిరాల వెంకటసుబ్బయ్యగారు | అంగలూరు | 2 | 8_8_0 |
| ,, సుబోధినీగ్రంథమండలి | నెల్లూరు | 2 | 1_0_0 |
| ,, మద్దూరి సత్యనారాయణగారు | అంగలూరు | 1 | 0_8_0 |
| ,, ఉప్పలపాటి నాగన్నగారు | గురజ | 5 | 1_8_0 |
| ,, పల్లెంపాటి రామకృష్ణయ్యగారు | కాటూరు | 1 | 0_4_0 |
| ,, దుగ్గిరాల శేషాద్రిగారు | అంగలూరు | 1 | 2_8_0 |
| ,, వాసిరెడ్డి వెంకటనరసింహదాసుగారు | పెదపాలెము | 1 | 2_8_0 |
| ,, చిల్లరిగె యోగానందయ్యగారు | గుడ్లవల్లేరు | 1 | 0_8_0 |
| ,, పేరు సూరయ్యగారు | అంగలూరు | 4 | 2_8_0 |
| ,, నవిరి వెంకటప్పయ్యగారు | అంగలూరు | 8 | 5_7_0 |
| ,, తాతినేని వెంకయ్యగారు | పుచ్చికాయలపూడి | 9 | 4_10_0 |
| ,, జూపూడి నాంచారయ్యగారు | అంగలూరు | 1 | |
| ,, ఒంటెద్దు నాగయ్య అండు సన్సు | రాజమండ్రి | 5 | 2_4_0 |
| ,, మాదేటి సన్యాసయ్యగారు | రాజమండ్రి | 8 | 3_0_0 |
| ,, కర్రా వెంకటరత్నంగారు | ఏలూరు | 32 | 12_8_0 |
| ,, అయ్యగారి బాపిరాజుగారు | రాజమండ్రి | 8 | 0_9_0 |

| | | | | |
|---|---|---|---|---|
| ,, | యస్. సుబ్బేశ్వరరావుగారు | ,, | 6 | 3_0_0 |
| ,, | కవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిగారు | ,, | 16 | 12_4_0 |
| ,, | సరస్వతీనికేతనము | ,, | 1 | 1_4_0 |
| ,, | పొట్లూరి సత్యవతిగారు | దింటకుర్రు | 2 | 3_0_0 |
| ,, | దాసరి వెంకటరత్నముగారు | అంగలూరు | 7 | 7_0_0 |
| ,, | కాశినాధుని రాజలింగంశాస్త్రిగారు | కుచ్చూరు | 15 | 15_0_0 |
| ,, | బొప్పన వెంకటసుబ్బయ్యగారు | అంగలూరు | 6 | 7_4_0 |
| ,, | బొప్పన శ్రీరాములుగారు | ,, | 1 | 4_0_0 |
| ,, | బ్రాహ్మణకోడూరు స్కూలుమాస్టరు | బ్రాహ్మణకోడూరు | 3 | 2_8_0 |
| ,, | తోలేటి అప్పారావుగారు | గుంటూరు | 3 | 0_12_0 |
| ,, | చల్లపల్లి సీతారామయ్యగారు | ఘంటసాల | 5 | 13_4_0 |

---

## కృతజ్ఞత.

ఈభాండాగార స్థాపకులయి భాషాభివృద్ధికరములగు సదుద్యమములకెల్లఁ దోడ్పడుచు, భాండాగారమును కంటికిరెప్పవలె గాచుచు మా కమూల్యసాహాయ్య మొనర్చుచున్న బాలవిద్యార్థిసంఘమువారిని ముందుగానిట సంస్మరించుచున్నాము. వారికీశ్వరుడు సర్వవిధముల సాయపడుఁగాక.

అత్యంతాభిమానముతోడను, ప్రేమతోడను, లోటుపాటులురాకుండ సంఘాభివృద్ధి నరయుచు, మా చేయు కార్యములకు చేయూత నొసంగుచు, నొక పెద్దబీరువాను ధర్మముగా నొసంగిన మా యధ్యక్షులు మ. రా. శ్రీ త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారికిని, తృతీయ వార్షికోత్సవమున కధ్యక్షతవహించి మాకోర్కె నెరవేర్చిన మ. రా. శ్రీ అనుమిల్లి గోపాలకృష్ణయ్య ప్రొప్రయిటరుగారికిని, మా భాండాగారముయొక్క శ్రేయోభివృద్ధులకై సదానిరీక్షించుచు సత్యుత్సాహముతో మా కెల్ల విధముల ప్రోత్సాహసహాయ్యము లొనఁగూర్చుచున్న శ్రీయుత మల్లెల



శివరామకృష్ణయ్యగారికిని, నిరంతరము గ్రంథముల నిండ్లకుఁ దెప్పించుకొని పఠించుచున్న మా సోదరీమణులకును, భాండాగారాభివృద్ధికై పెక్కు తెఱఁగులఁ దోడ్పడుచున్న శ్రీయుతులు తిపిర్నేని వెంకట్రామయ్య, దాసరి లక్ష్మీనారాయణ, దుగ్గిరాల వెంకటసుబ్బయ్య, ఆరెకపూడి కోటయ్య, ఆరెకపూడి రామశాస్త్రుల్లు (మునిసిఫ్) గార్లకును, శ్రీ కృష్ణపాఠశాలా విద్యార్థులకును, మా కృతజ్ఞతాభివందనములు.

తలవనితలంపుగా మా గ్రామమునకు దయచేసి మేముకోరకయే 25 రూప్యముల వెలగల శ్రీకృష్ణరాయల ఛాయాపటమునొకటి వ్రాసియిచ్చి మరియొక పెద్దపటమునుఁగూడ నిచ్చుటకు వాగ్దాన మొసఁగిన మ. రా. శ్రీ వన్నెంరెడ్డి సూర్యనారాయణ నాయుడుగారికి మా కృతజ్ఞతం దెలియఁజేయుచున్నాము.

మరియు భాండాగారమునకు వలయు నుపకరణములఁ గూర్చుటలో సాయపడుచున్న మ. రా. శ్రీ యెర్నేని సీతారామయ్యగారికిని, వేతనమునపేక్షింపకయే రాత్రి పాఠశాలా బోధకులుగానుండిన శ్రీయెర్నేని సుబ్రహ్మణ్యముగారికిని, మా సదుద్యమము నందలి యాదరణచే పుస్తకపత్రికాదుల నిచ్చి తమయుదార స్వభావమును తోటిసోదరీబృందమునకెల్ల నెఱుకపడఁజేసిన శ్రీమతులు పొట్లూరి సత్యవతి, అట్లూరి శేషమ్మగార్లకును, ఆంధ్రదేశగ్రంథ భాండాగారములకు పంచిపెట్టుటకై కొన్ని జగన్నాథీయముల నిచ్చిన శ్రీయుత కొల్లి సీతయ్యగారికిని, మా భాండాగారమునుఁ గాంచినతోడనే తమకు కలిగిన యవ్యాజానురాగముచే అవసరములనుబట్టి సంఘమువారు కోరిన యుత్తరములపై నొకదానిని శాంక్షను చేసిన పోస్టల్ యిన్‌స్పెక్టరు మ. రా. శ్రీ డి. శ్రీనివాసరావుగారికిని, సూపరింటెండెంటు దొరవారికిని, అద్దెకుగాను 35 రూప్యముల మా భాండాగారమునకీయఁ దీర్మానించిన కమ్మ మహాజన సంఘమువారికిని యనేక వందనములు.

ఇట్లే మున్ముందును దయఁజూప తత్సంఘమువారిని వినయపూర్వకముగా వేడుచున్నాము.

## —♦ బైండింగు. ♦—

మా భాండాగార గ్రంథములలో కొన్ని శిథిలములగుచుండఁగాఁజూచి మీ విద్యార్థిసంఘమువారు వర్ణింపరాని శ్రమపడి సుమారు 1200 వందల సంపుటములకుఁ జక్కఁగా బైండింగును జేసినారు. ఈ పని యంత్రసాహాయ్యమున నిర్వర్తింపఁబడినదానివలె ముచ్చటగానున్నదని పెద్దలుచెప్పుచున్నారు. సుమారు రు 100-0-0 లు విలువగలయీపని రు 27-0-0 లతో నైనదని చెప్పుటకు సంతసించుచున్నాము. ఇందుకు పైబాలవిద్యార్థులకు మాకృతజ్ఞతను దెలుపుచున్నాము.

---

అంతియగాక మాకుగ్రంథములనుగాని, పత్రికలనుగాని విరాళములనుగాని, యిచ్చియు మరియితర సాహాయ్యముం జేసియు, మాకుఁదోడ్పడుచున్న యాంధ్రదేశమందలి పండితులును, కవులును, భాషాభిమానులును మాకు వందనీయులు.

---

## విజ్ఞప్తి.

---

ఆర్యులారా!

మాభాండాగారము స్థాపించినదిమొదలు యీనాలుగు వత్సరముల స్వల్పకాలములో మేముకావించిన కార్యములను, యభివృద్ధిని తేటతెల్లముగా మీకు నివేదించితిమి. బాలసరస్వతి జన్మించినదాది పండితులు, కవులు, మహాకవులు, ప్రాజ్ఞులు, దేశాభిమానులు, భాషాభిమానులు, పెద్దలు, పిన్నలు, విద్యార్థులు, విద్యార్థినులు మొదలగువారి యనుగ్రహాముం బడయుచు దినదినమునూతన వికాసముచే శోభిల్లుచు



న్నది. ఈకొలదికాలములో మాభాండాగారమందిన యభివృద్ధికి సంతసించుచున్నాము. ప్రస్తుతము1850ఆంధ్రగ్రంథములును, 32పత్రికలును, గ్రంథమాలికలును, భాండాగారమునలంకరించుచున్నవి. ఈవత్సరము క్రొత్తగా సంస్కృతశాఖనేర్పఱిచి 88 గ్రంథముల సమకూర్చితిమి. అముద్రితములగు ప్రాచీన గ్రంథములకై విశేషముగా ప్రయత్నించుచున్నాము. రాత్రిపాఠశాలయొకటి భాండాగార పోషణక్రిందనే నిర్వహింపఁబడుచున్నది. పరిషత్తును నెలకొల్పుటకును కరపత్రముల ముద్రించుటకును నిశ్చయించితిమి. ఇంకను పెక్కుదారకార్యములం జేయఁగుతూహాలముకలదు.

ఈగ్రామము చంద్రాల, దింటకర్రు, బొమ్ములూరు, వేల్పూరు, సిద్ధాంతము, నూజెళ్ళ, చిఱిచింతల మొదలగు పెక్కుగ్రామములకు మధ్యనున్నది. కావున నీగ్రామములందుఁగల విద్యార్థులకును, విద్వాంసులకును ఇంకను విశేషముగా దీనిమూలమున విద్యాదానము చేయువలయునని సంకల్పించితిమి.

ఇట్టి మాకు స్వంతభవనము లేదు. ధనవంతుల సాయము లేదు. పండితులయొక్కయు మహాకవులయొక్కయు నాదరణము కావలయును. రాజుల యనుగ్రహాము కావలయును. ఈభాండాగారము సకలకళలచే ను తేజరిల్లుటకు సుమారిరువదివేల రూప్యములు వలయునని పెద్దల యభిప్రాయము. కాని నిలువ నీడలేకయున్న బాలసరస్వతి కయిదువేల రూపాయలున్న యొక సుందరమైన చిన్నయాలయము నిర్మింపవచ్చును. ఇప్పటికి మూఁడువేల గజముల నివేశనస్థలము సంపాదించితిమి. భవన నిర్మాణమైనచో నెట్టి సదుద్యమములకైన శక్తిమంతులమగుదుము.

కనుక దేశాభిమానులెవరైన నీయాలయ ప్రతిష్ఠాపనమునకుం గడంగి మా సదుద్యములకెల్లఁ దోడుసూప వేడుచున్నాము. అట్లుకానిచో తమశక్తికొలది యిచ్చి మావందనములందికొనుడు. రాజశేఖరులారా! మీయౌదార్యముం జూపుడు. జమీందారులారా! యీ

ప్రతిష్ఠాపనము వలన లోకమునకుఁ గల్గుచున్న లాభమునుఁ దలంచి మీకుఁ దోఁచినదిండు. సరసకవిశేఖరులారా! మీ గ్రంథములను మనోహర కావ్యములను యిచ్చి యుపకారముఁ జేయుడు. పండితులారా! మీ సుకృతుల నొసంగుడు. భాషాభిమానులారా! ధనమునో గ్రంథములనో, మీకునచ్చు పత్రికలనో గ్రంథమాలలనో, వస్తువులనో, యుపకరణములనో, యేదితోఁచిన నదియిచ్చి సంఘమును ప్రకాశవంతముగాఁ జేయుడు. లోకోపకారులుకండు.

చిత్తగింపుడు.

ఇట్లు విన్నవించు విధేయులు,
త్రిపురనేని గోపాలకృష్ణయ్య,
అధ్యక్షుడు.
తిపిర్నేని రామయ్య, కోశాధిపతి.
దుగ్గిరాల పూర్ణయ్య, కార్యదర్శి.
ఆరెకపూడి రామశాస్త్రుల్లు,
సహాయకార్యదర్శి.

బాలసరస్వతీ పుస్తక
భాండాగారము,
అంగలూరు.
20-11-15.

---

ఈ భాండారముపై పెద్దలొసంగిన
యభిప్రాయములలోఁ గొన్ని.—

అసిస్టెంటు బ్యాంకు మానేజరు

మహారాజశ్రీ యు. వి. రామశేషయ్యగారు.

1. I greatly find a newest civilization in this village in all respects. This library deserves encouragement from the public.

14-1-15. (Sd.) U. V. RAMASESHAIAH.

---



ఆంధ్రదేశ గ్రంథ భాండాగార సంఘకార్యదర్శి

మహారాజశ్రీ అయ్యంకి వేంకటరమణయ్యగారు, బెజవాడ.

2. అంగలూరునందున్న బాలసరస్వతీ పుస్తకభాండాగారమును జూచు భాగ్యము నాకబ్బినది. ఆంధ్రవాఙ్మయమునగల ఉపయుక్త గ్రంథములన్నియు నిక్కడ సమగ్రముగ గలవు. ఈ గ్రామమునందున్న యూవనుల ఉత్సాహమే ఈ భాండాగారరూపమున మూర్తీభవించినదని జెప్పవచ్చును. వీరు భవననిర్మాణమునకు గూడ ప్రయత్నించుచుండిరని దెలియుట మిక్కిలి యానందదాయకము; వీరి ప్రయత్నము త్వరలో నెరవేరుగాకయనియు, ముందుసంవత్సరమున జరుగబోవు సాంవత్సరికోత్సవము స్వంతభవనముననే జరుపుకొనగల భాగ్యమబ్బుచుగాకయనియు గోరుచున్నాడను.

16-1-15. (సైన్డ్) అయ్యంకి వేంకటరమణయ్య.

---

పోస్టల్ ఇన్‌స్పెక్టరుగారగు

మ. రా. రా. శ్రీ డి. శ్రీనివాసరావుగారు, బెజవాడ.

3. It is exactly institutions of this kind that are very badly in requisition in out of the way country places and this want has been fulfilled very satisfactorily by the gentlemen of Angaluru.

(Sd.) D. SREENIVASAROW.

---

మ.రా.రా. శ్రీ సరస్వతీ సమాజము కార్యదర్శిగారు, శికింద్రాబాదు.

4. At present it contains 1700 books worth having. In a very short time it will be a *model to all other libraries in the Andhra Province.* We find the boy volunteers take very good interest..........

27-2-15. (Sd.) JOINT SECRETARIES.

---

C. E. Y. MISSIONARY, KHAMMAMET,

శ్రీమతి ఫ్లారెన్సు స్మిత్ దొరసానిగారు.

5. Everything seems to be exceedingly well organised and managed. Such an institution must certainly make for the well being of the people of Angaluru.

2-3-15. (Sd.) FLORENCE SMITH.

---

6. మ-రా-శ్రీ ఉప్పలపాటి నాగన్నకవిగారు.

శా. శ్రీరాజిల్లగ నంగలూరిపురిలోఁ జెన్నొందగా బాలకుల్
గారాబంబునఁ బెంచు వాగ్వనితనుం గన్నారవీక్షింపనా
కారాయంచు నుతించి సర్వజనులాహ్లాదంబునుం బొందరే
శ్రీరామావిభుడాసుధీయుతులకున్ శ్రీలిచ్చి రక్షించుతన్.

ఉ. బాలకులిట్టికార్యమును బ్రాభవమొప్పగఁ బూనుటల్
జాలగచిత్రమాక్షితిని సంస్తవనీయముగాదె జూడగన్
మేలుగనిట్టి స్థాపనలు మెండుగఁగూర్పగ భూజనాళికిం
శ్రీలలనావిభుండు మతిశీఘ్రము మెగల్గగ జేయుగావుతన్.



శా. శ్రీమీరన్ అలవేలుమంగను సదా చిత్తంబురంజిల్లగా
వామాంకంబునసల్పి శేషగిరిపై వాసంబుఁగావించి తా
నామోదంబున వెంకటేశ్వరశుభాఖ్యంజెందు వైకుంఠుడున్
క్షేమంబార సరస్వతీ నిలయమున్ శ్రీలిచ్చి రక్షించుతన్.

26-4-15. (సైంద్) ఉప్పలపాటి నాగన్నకవి.

---

స్పెషల్ డిప్యూటి కలెక్టరుగారగు

మ.రా.శ్రీ. కే. శ్రీనివాసాచారిగారు, యమ్. ఏ., బి. యల్., గుడివాడ.

7. .........The Ryots of this and the neighbouring villages are taking full advantage of this library......My visit to this institution has been a *revelation* to me.

13-6-15. (Sd.) K. SREENIVASACHARY, M. A. B. L.

---

కృష్ణాడిస్ట్రిక్టు స్కూళ్ళ అసిస్టెంటు యిన్స్పెక్టరుగారగు

మ.రా.రా.శ్రీ టి. యస్. మహమ్మదు హుశ్శైనుగారు.

8. .........It is a pride to the district and a village like Angaluru should be so much up to date in doing good to the Hindu community in various ways and particularly by starting a useful library.........................................

29-7-15. (Sd.) T. S. MAHAMMAD HUSSAIN.

---

గుడివాడ తహశ్శీలుదారుగారగు

మ.రా.రా.శ్రీ ఏ. రామక్రిష్ణరాజుగారు.

9. పల్లెటూరులో ఇంతగా శ్రద్ధగాపనిచేయువారు అరుదు. నిజముగా నాకు చాలా ఆశ్చర్యముగాను సంతోషముగాను వున్నది.... ......ప్రతివారును వచ్చి దీనిలాభమును పొందునట్లు చేయుట మొదటిపని ..............................

30-7-15. (Sd.) A. RAMAKRISTNARAJU.

---

గుడివాడ బోర్డుశకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయులగు

మ.రా.రా.శ్రీ పి. సూర్యనారాయణగారు, బి. యే.

10. ......దీనినిజూచినవారికెల్లను వారిదేశమును గురించివారు చేయుపని ఎంతయున్నదో వెంటనే స్ఫురింపకమానదు......యిదియేగద వారికిని వారిబాలురకున్నూ, దేశమునకున్నూ వన్నెదెచ్చునది- ఇట్టిదిచూచి యితరులుకూడ వీరిమార్గముల ననుసరించుదురుగాక.

8-8-15. (Sd.) D. SURYANARAYANA, B. A.

---

గుడివాడ డిస్ట్రిక్టుకోర్టు మునసబుగారగు

మ.రా.శ్రీ పిళ్ళారిశెట్టి నారాయణరావునాయుడుగారు బి.ఏ., బి.యల్.

11. .........It is the second largest library in the Telugu Country....... The library is purely a voluntary affair and speaks well of the enlightenment and public spirit of the people of the place. Many towns in the



presidency may with advantage copy, the selfless work of the villagers of Angaluru. If every town and village in the presidency is like Angaluru with its library and its enlightened people, it would be time enough for our rulers to change their opinion of Indians..............................

10-10-15 (Sd.) P. NARAYANAROW.

---

12. గుడివాడ రేంజిస్కూళ్ళ సబ్ అసిస్టెంటు ఇన్‌స్పెక్టరుగారగు

మ. రా. శ్రీ టి. తిరుమలరావుగారు.

...........This Library and Reading room bears testimony to the fact that Angaluru is far ahead in point of general enlightenment and literacy in the Gudivada Taluq and perhaps in the whole of Kristna District. It reflects credit in the whole village of Angalur.

11-10-15. (Sd.) T. TIRUMALAROW.

---

# ఉద్దేశములు.

1. బాలికలకును బాలురకును విద్యయందుఁ బ్రోత్సాహముఁ గల్గించుట. పరీక్షించి బహుమతు లిచ్చుట.

2. గ్రంథములను, వార్తాపత్రికలను సంపాదించి యందఱకును ఉచితముగాఁ జదువనిచ్చుట.

3. ఉపన్యాసకులను, విద్వాంసులను బ్రార్థించి జ్ఞానదాయకములగు యుపన్యాసముల నిప్పించుట.

4. ఆంధ్రదేశమునఁగల భాండాగారముల మాశాఖాసంఘములుగాఁ జేర్చుకొని శక్తికొలఁది చేయూత నొసఁగుట.

5. నీతిబోధకములైనట్టియు, దేశాభివృద్ధికరములైనట్టియు వ్యాసములను, పత్రికలను, పుస్తకములను వ్రాయించి అచ్చువేయించి యెల్లరకుఁ బంచిపెట్టుట, విక్రయించుట.

6. ఇంటికిఁ గ్రంథములఁ దీసికొనిపోవువారియొద్ద స్వల్పమగు చందాను తీసికొని భాండాగారమును పోషించుచు చందాదారులకు లాభముఁ జేయుట.

7. స్త్రీలకుఁ గోరినగ్రంథముల నుచితముగా నిండ్లకు జదువనిచ్చి స్త్రీవిద్యను బ్రోత్సాహపరచుట మొ॥

8. బీద విద్యార్థుల కుచితముగా విద్య చెప్పించుట. రాత్రిపాఠశాలలు స్థాపించుట.

9. తాళపత్రగ్రంథములను సంపాదించి అందుఁ బ్రసిద్ధములగు వాని ముద్రించుట.

10. ఆంధ్రదేశోద్ధారణమునకై జీవితము ధారవ్రాసిన మహామహులను కవులను స్మరించుచు వారి జ్ఞాపకార్థ మేదేని చేయ శక్తికొలఁది ప్రయత్నించుట మొ॥

---

# బాలసరస్వతీ పుస్తక భాండాగారము,

## అంగలూరు.

### చతుర్థవార్షికోత్సవము.

అధ్యక్షులు శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారొసంగిన

### యుపన్యాసము.

సభ్యులారా!

అంగలూరి మహాజనులీ పుస్తకభాండాగారముస్థాపించి కొలదికాలములోనే దీనినింతటి ప్రాముఖ్యతకు దెచ్చుట మిక్కిలి శ్లాఘనీయము వీరీకార్యమును సంఘబలమువలననే సమకూర్పగలిగిరి "సంఘేశక్తిః కలౌయుగే" అనువాక్యము ప్రకారము కలియుగమునందు సంఘబలమే ముఖ్యము. సంఘమునందలి జనులకు ఆదర్శములందు సమానాభిమానమును కార్యనిర్వాహకమందు సమానోత్సాహమును కలిగినప్పుడు సంఘమునకు బలము సమకూరును. పూర్వమున మహత్కార్యము లెవ్వరో మహాపురుషుని సామర్థ్యమువలన సాధింపబడుచుండెను. లోకమున ప్రసిద్ధిగాంచిన శ్రీరామ, శ్రీకృష్ణ, బుద్ధ, క్రీస్తు, మహమ్మదు మొదలగు నవతారపురుషులును, శంకర, రామానుజ, మధ్వాచార్యులు, లోనుగాగల నాచార్యపురుషులును తమప్రభావములవలన లోకమునకు శాశ్వతప్రయోజనములను సమకూర్చిరి. ఇప్పుడట్టి మహాపురుషులు కనుపడుటలేదు. అట్టివారుండినను సంఘములకు నాయకులుగా పరిగణింపబడుచున్నారు గాని అవతారములుగ గాని ఆచార్యపురుషులుగ గాని గమనింపబడుటలేదు. ఈకాలమున జనసంఘములకు ప్రబోధయును ఐకమత్యమును కలిగినయెడల ఎట్టిమహత్కార్యములనైనను సాధింపగలరు సంఘబలము నానాటికి లోకమున యభివృద్ధిచెందుచున్నది. సంఘబలము పాశ్చాత్యదేశములందు సహకారసంఘప్రాబల్యమున ఆర్థిక ప్రయోజనము లనేకములు సాధించుచున్నది. సహకారసంఘములు కేవలము ఋణములు సుకరముగ లభ్యపడుటకేగాక, జనులయందనోన్యభావము పరస్పరసహాయము మిత్రవయము పట్టుదలలోనుగాగల సుగుణముల కలుగజేసివానిపోషించుచు వ్యవసాయము, చేతిపనులు వర్తకము మొదలగు ద్రవ్యసాధన కార్యములన్నిటిని జయప్రదముగ సాగించుట కవకాశము కలిగించుచున్నది.

రవించుచుండు. విద్యార్థులగు బ్రహ్మచారులు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యకులముల వారయ్యును నొక్క బ్రాహ్మణ గురువు నొద్దనే విద్యగఱచుచు వైశ్యగృహములలో నన్నము భిక్షమెత్తి యందు కొంతగురువునకొసంగి తక్కినది తాము భక్షించుచుండిరను "మనుసంహిత"లోని యంశము సామాన్యజనుల కిపుడెంత విపరీతముగ దోచినను దానిసత్యము వారిమనస్సుల నాకర్షింపకమానదు. ఇపుడు గాకున్న మఱికొంతకాలమునకైనను ఇప్పటికులములలో దారుణములగు విపత్తులు పూర్వమునలేవనియు కాలాంతరముననవి దుస్సహములగు వ్యత్యయములుగ పరిణమించినవనియును తేటపడకమానదు. ఇట్లనే పూర్వప్రతిష్టాపనల నిజరూపముల నెఱుంగుటకు సంస్కృతగ్రంథము లాధారములగుటచేత నట్టిగ్రంథములు తెలిగించి జనసామాన్యమునకు సుకరముగ లభ్యముగజేయుట యావశ్యకము. పుస్తకాలయములు విద్యావ్యాపకమునకును నూతనవిజ్ఞాన ప్రసారమునకును నెక్కువ యవకాశము కలిగింపగలవు. వానిని మనదేశములో స్థాపించుటకై జేయబడు ప్రయత్నములు శ్లాఘాపాత్రములు. ఇట్టి పుస్తకాలయములకు గ్రామములలోని వివిధకులముల వారును వచ్చుచు నొకరితో నొకరు కలిసి ముచ్చటించుచుండుటచేత వారిలో నైకమత్యము హెచ్చగుటకును లోకజ్ఞానము అభివృద్ధియగుటకును సంఘబలము హెచ్చుటకును సంఘాభిప్రాయము విస్పష్టమగుటకును అవకాశము కలుగును.

మఱియును ఈపుస్తకాలయ పనలలో ఇదివరకు విద్యలో వెనుకబడియున్న కమ్మవారు, రెడ్లు మొదలగువారు అత్యంత కుతూహలమును త్యాగమును పట్టుదలయును వెల్లడించుట మిక్కిలిసంతోష కరముగానున్నది.

ఈఅంగలూరులో పూర్వమునుండియును విద్యాపాండిత్యమును కవితాసామర్థ్యమును కలిగిన కమ్మమహనీయులు కొందరుండుటచేతనే ఈపుస్తకాలయ మింతటి యభివృద్ధిపొందుట కవకాశముకలిగినది పుస్తకాలయస్థాపనయందే గాక స్త్రీలపాఠశాలలు మొదలగు మరికొన్ని విద్యావిషయిక ప్రతిష్టాపనలయందును అంగలూరివారు ముందంజవేయుచుండుట యానందావహముగా నున్నది. ఇట్లుత్సాహముతో సాగించి నడుపుచున్న విద్యావ్యాపక ప్రయత్నములన్నియు దినదిన ప్రవర్థమానములగుగాక.

గుంటూరు వాణీ ముద్రాక్షర శాలయందు ముద్రింపబడియె.

శ్రీ

# బాలసరస్వతీ పుస్తక భాండాగారము,

## అంగలూరు.

స్థాపితము 1912 వ సం.

# తృతీయ సంవత్సర చర్య.

వాణీ ముద్రాక్షరశాల, బెజవాడ.

1915.

శ్రీ

# బాలసరస్వతీ పుస్తక భాండాగారము,

## అంగలూరు.

స్థాపితము—1912 సం.

కార్యనిర్వాహక సంఘము.

1 త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు, అధ్యక్షుడు.
2 తిపిర్నేని రామయ్యగారు, కోశాధిపతి.
3 దుగ్గిరాల పూర్ణయ్యగారు, కార్యదర్శి.
4 అరెకపూడి రామశాస్త్రుల్లుగారు, సహాయకార్యదర్శి.
5 నందగిరి వెంకటప్పారావుగారు.
6 తిపిర్నేని లక్ష్మీపెరుమాళ్లుగారు.
7 మెర్నేని నాగయ్యగారు.
8 త్రిపురనేని సుబ్రహ్మణ్యంగారు.
9 బొప్పన వెంకటసుబ్బయ్యగారు.
10 తిపిర్నేని వెంకట్రామయ్యగారు.
11 తిపిర్నేని రామశాస్త్రుల్లుగారు.
12 దుగ్గిరాల చిన నరసయ్యగారు.
13 గొట్టిపాటి సూర్యనారాయణగారు.
14 త్రిపురనేని లక్ష్మీపెరుమాళ్లుగారు.
15 ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు, మునిసిఫ్.

## మొదటితరగతి చందాదార్లు.

1 త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారు
2 నందగిరి వెంకటప్పారావుపంతులుగారు
3 దుగ్గిరాల పూర్ణయ్యగారు
4 త్రిపురనేని లక్ష్మీపెరుమాళ్ళుగారు
5 తిపిర్నేని లక్ష్మీపెరుమాళ్ళుగారు
6 తిపిర్నేని రం. రామయ్యగారు
7 తిపిర్నేని వెంకట్రామయ్యగారు
8 త్రిపురనేని రామశాస్త్రుల్లుగారు
9 ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు
మునిసిఫ్.
10 అక్కినేని శేషయ్యగారు
11 యెర్నేని నాగయ్యగారు
12 బొప్పన వెంకట సుబ్బయ్యగారు
13 గొట్టిపాటి రామబ్రహ్మముగారు
14 ఆరెకపూడి బ్రహ్మయ్యగారు
15 దుగ్గిరాల చిన నర్సయ్యగారు
16 దుగ్గిరాల వెం. పూర్ణయ్యగారు
17 విన్నకోట వెంకట్రామయ్యగారు
చంద్రాల.
18 ధూడిపాళ్ళ మురహరిరావుగారు
మొగలరాచపురం.
19 దుగ్గిరాల పురుషోత్తముగారు
20 అక్కినేని గోపాలస్వామిగారు
21 కాశికోటి సూర్యాచార్యులుగారు
22 కోటపల్లి చంద్రశేఖరమ్ గారు
23 దుగ్గిరాల వెంకట సుబ్బయ్యగారు
24 లింగం. వెం. వీరభద్రయ్యగారు
25 లింగం. పాపినీడుగారు
26 లింగం. వెం. వీరభద్రయ్యగారు
27 లింగం. ఆ. వీరభద్రయ్యగారు
} బొమ్ములూరు
28 పొట్లూరి శ్రీ వెంకటేశ్వర చెంచయ్యగారు, దింటపర్రు
29 బొప్పన. పె. శేషయ్యగారు
30 అట్లూరి చిన నర్సయ్యగారు
31 కొల్లి నాగభూషణంగారు
32 గొట్టిపాటి. అ. సూర్యనారాయణగారు
భట్లపెనుమర్రు
33 దుగ్గిరాల. జ. వెం. శివయ్యగారు
34 ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు
35 లక్కరాజు శంకరరావుగారు
36 దుగ్గిరాల సీతారామయ్యగారు
37 అక్కినేని బలరామకృష్ణయ్యగారు
38 ఆరెకపూడి పెదమల్లయ్యగారు
39 గొట్టిపాటి సూర్యనారాయణగారు
40 వీరపనేని శేషాద్రిగారు
41 ఆరెకపూడి. రా. శేషాద్రిగారు
42 తిపిర్నేని పూర్ణయ్యగారు
43 దుగ్గిరాల వీరభద్రుడుగారు
44 దావులూరి నాగయ్యగారు పసుమర్రు
45 తిపిర్నేని సూర్యనారాయణగారు
46 గొట్టిపాటి ఆంజనేయులుగారు
47 ఆరెకపూడి వెంకటరత్నంగారు
48 చెలసాని నాగభూషణంగారు
49 పాలతీర్థపు బంగారయ్యగారు
50 పర్వతనేని భూషయ్యగారు
51 పర్వతనేని గోపాలకృష్ణయ్యగారు
} [illegible]
52 కంచర్ల బసవకోటిలింగంగారు
53 విన్నకోట వెంకట కృష్ణారావుగారు చంద్రాల
54 తాతినేని నాగయ్యగారు
55 దిట్టకవి తిరుమలాచార్యులుగారు
66 గూడవల్లి గోపాలకృష్ణయ్యగారు నందమూరు

శ్రీ

# బాలసరస్వతీ పుస్తకభాండాగారము.

## సంగ్రహ చరిత్ర.

ఈభాండాగారమును 1912 వసం. జనవరి 14వ తేదీని (సంక్రాంతి పండుగనాఁడు) ఈగ్రామమున సంస్కృతము నభ్యసించు కొందఱు బాలవిద్యార్థులు మ. రా. శ్రీ దుగ్గిరాల పురుషోత్తముగారి యధ్యక్షత క్రింద నొక సభచేసి స్థాపించిరి. అపుడు భాండాగారమునకు 248 పుస్తకములు కలవు. రెండు మూడు పత్రికలు వచ్చుచుండెడివి. ఆసంవత్సరాంతమునకు పై బాలవిద్యార్థులు శ్రమపడి గ్రంథసంఖ్యను 449 కిఁ దెచ్చిరి. ఈసంవత్సరము కాలమును భాండాగారమున కద్దె లేకయే తమ భవనము నొసంగి మ. రా. శ్రీ దుగ్గిరాల రాఘవయ్యగారు విశేషము సాయముచేసిరి. తరువాతఁ బ్రథమవార్షికోత్సవము సరసకవీశ్వరులగు మ. రా. శ్రీ త్రిపురనేని గోపాలకృష్ణయ్యగారి యధ్యక్షత క్రింద జరిగినది. ద్వితీయవత్సర మీభాండాగారమును బైబాలు రొక యద్దె యింటనుంచి యాసంవత్సరాంతమునకు 966 గ్రంథములతోను గొన్ని వార్తాపత్రికలతోను గొన్ని యుపకరణములతోను బెద్దలేర్పఱచిన యొక కార్యనిర్వాహకసంఘమువారి వశముచేసిరి.

ఇంతవఱకును భాండాగారమువారు గ్రంథముల నిండ్లకీయమిచే భాండాగారమునకువచ్చి చదువుకొను కొలఁదిమందికిమాత్రమే లాభకారిగా నుండెను. కాని పైఁజెప్పిన నిర్వాహకసంఘమువారు వెంటనే నిబంధన లేర్పఱచి పరిపాలనమును దమ చేతులలోనికిఁ దీసికొని చందాదార్లకును స్త్రీలకును గ్రంథముల నిండ్లకీయ మొదలుపెట్టిరి. ద్వితీయవార్షికోత్సవము మ. రా. శ్రీ బి. ఆదినారాయణ నాయఁడు బి,ఏ., బి.యల్., గారి యధ్యక్షత క్రింద జయప్రదముగా జరిగెనది. తరువాతఁ గార్యనిర్వాహక సంఘమువారు భాండాగారమును బెక్కురీతుల

నభివృద్ధికిఁ దెచ్చిరి. నేఁటివఱకు 1500 గ్రంథములను సంపాదించిరి. గ్రామమధ్యమందున్న సుందరమగు భవనములోనికి భాండాగారమును మార్చిరి. పాఠకు లిచ్చటికి విశేషముగా వచ్చుచున్నారు. పొరుగూళ్ళ వారినిగూడఁ జందాదార్లుగాఁ జేర్చుకొని వలయు గ్రంథముల నిచ్చుచున్నారు. ఆంధ్రదేశమునఁ బ్రసిద్ధిఁగాంచిన యన్ని పత్రికలను గ్రంథమాలలను దెప్పించుచున్నారు. ఇప్పుడు 60 గురు చందాదార్లు గలరు. 40 గురు స్త్రీపాఠకులు గలరు. సరాసరి దినమునకు 25 గురు చదువరులు వచ్చి గ్రంథములను బత్రికలను జదువుకొని పోవుచుందురు.

ఇది యిప్పటివఱకు నీభాండాగారముయొక్క సంగ్రహచరిత్ర. ఇప్పుడు 1914వ సం. పు చర్యను వివరముగా మీకుఁ దెల్పుచున్నాము.

1913—14 సం. లలో భాండాగారపు వృద్ధిక్షయములు.

| విషయము. | 1913 | 1914 |
|---|---|---|
| చందాదార్లు | 30 | 60 |
| గ్రంథముల నిండ్లకు దీసికొనిపోయి పఠించు స్త్రీలు | ... | 40 |
| ప్రతిదినము సరాసరి భాండాగారమునకు వచ్చు చదువరులు. | 16 | 25 |
| స్త్రీలు చదివిన గ్రంథములు. | ... | 150 |
| భాండాగారపు గ్రంథములు. | 966 | 1500 |
| తాళపత్ర గ్రంథములు. | ... | 1 |



సభలు.

ఈ సంవత్సరము భాండాగారపు వివిధవిషయములను జర్చించుటకును బరిపాలనతో సంబంధించిన యితరవిధుల నెఱవేర్చుటకును 8 కార్యనిర్వాహక సంఘసభలు జరిపితిమి.

ఇతర సభలు.

బాలురకు వక్తృత్వ మలవరపనెంచి భాండాగారమువారు వారము వారము విద్యార్థులను బెక్కురను సమకూర్చి వివిధవిషయములం గూర్చి యుపన్యాసము లిప్పించుచున్నారు. ఇట్టి వీ సంవత్సరము 16 జరిగినవి.

పరీక్షలు - బహుమతులు.

గ్రంథసంపాదనమునకు విశేషముగా ధనము వ్యయముచేయవలసి యుండుటచేతను దగినంత ప్రోత్సాహము సాహాయ్యము ఇంకను గలుగకుండుటచేతను ఈ యుద్దేశమును విపులముగా నెఱవేర్చుటకుఁ దగిన యవకాశము మాకుఁ జిక్కలేదు. అయినను ఈసంవత్సరము మా బాలికాపాఠశాలాపరీక్షలలోఁ దేరిన బాలికలకు రు. 8-0-0 ల విలువగల గ్రంథములను బహుమతిగా నిచ్చితిమి. బందరు కమ్మవిద్యార్థిసంఘమువారికి రు. 10-0-0 విలువగల గ్రంథములనిచ్చి తోఁచిన సాయము చేసితిమి. ముందు సాధ్యమైనంతత్వరలోఁ బరీక్షలుచేయుటకును బాలురకును బాలికలకును హెచ్చుగా బహుమతుల నిచ్చుటకును బ్రయత్నింతుము.

ప్రాచీన తాళపత్రగ్రంథ సంపాదనము.

ఈ సంకల్పము మాకు నిన్న మొన్ననే కలిగినది. భాండాగారముల ముద్రితములును గొన్నియెడ లముద్రితములును అయిన తాళపత్ర గ్రంథములను సంపాదించియుంచుట దేశమునకుఁ జాల లాభకరము. అయినను బెక్కుబాధ్యతలతో మున్గి తేలుచున్న మాకుఁ దగిన యవకాశము చిక్కినదికాదు. ముందు విశేషముగాఁ బాటుపడి సంపాదింతుము.

## 1914 వ సం. జనవరి 1 వ తారీఖు మొదలు డిసెంబరు 31 వ తారీఖు వఱకు భాండాగారముయొక్క ఆదాయ వ్యయముల పట్టిక.

| విషయము. | జమ | | | ఖర్చు | | |
|---|---|---|---|---|---|---|
| గత సం. పు నిలువ ... ... | 72 | 7 | 0 | | | |
| చందాదారులవలన జమ ... ... | 127 | 0 | 0 | | | |
| విరాళములు ... ... | 32 | 7 | 0 | | | |
| గతవార్షికోత్సవపు చందా ... | 8 | 8 | 0 | | | |
| వివాహపు మామూళ్ళు ... ... | 2 | 0 | 0 | | | |
| డి. యస్. థియేటర్ కంపెనీవారు మావళముచేసిన ప్రామిసరీనోట్లు మూలకముగానున్న ధనము అసలు | 124 | 0 | 0 | | | |
| శ్రీ నందగిరి వెంకటప్పారావుగారిచ్చిన గ్రంథముల అమ్మకము. | 3 | 12 | 0 | | | |
| అమ్మకమువలన ... ... | 1 | 2 | 0 | | | |
| మొత్తం. | 371 | 4 | 0 | | | |
| ఖర్చు. | | | | | | |
| గ్రంథములు పత్రికలు వగయిరాలకు ... | | | | 80 | 8 | 9 |
| బైండింగు ... ... | | | | 2 | 6 | 6 |
| అద్దె ... ... ... | | | | 12 | 0 | 0 |
| గతవార్షికోత్సవపు ఖర్చులు ... | | | | 31 | 3 | 9 |
| రైలుచార్జి వగయిరాలు ... ... | | | | 2 | 4 | 0 |
| చిల్లరఖర్చులు తపాలాచార్జి మొ. ... | | | | 27 | 13 | 3 |
| అచ్చుపనులు ... ... | | | | 12 | 0 | 0 |
| మొత్తం. | | | | 168 | 4 | 3 |
| 1914 వ సం. డిసెంబరు 31 వ తేదీ నాటికి నిలువ రొఖం | | | | 78 | 15 | 9 |
| డి. యస్. థియేటరు కంపెనీవారి ప్రామిసరీ నోట్లమూలముగా నున్న ధనము | | | | 124 | 0 | 0 |
| | 371 | 4 | 0 | 371 | 4 | 0 |



## ఈభాండాగారమునకు వచ్చుపత్రికలు.

1 మాసపత్రికలు:—ఆంధ్రభారతి, త్రిలింగ, మానవసేవ, దివ్యజ్ఞాన దీపిక, వ్యవసాయ, ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, ప్రబోధిని, విజ్ఞానవల్లరి, సుబోధిని, జ్ఞానప్రసాదిని, కృష్ణాజిల్లాగెజెట్.

2 వార, పక్ష పత్రికలు:—కృష్ణా, శశిలేఖ, దేశమాత, రవి.

3 దినపత్రికలు:—ఆంధ్రపత్రిక, న్యూయిండియా.

4 గ్రంథమాలలు:—విజ్ఞాన చంద్రిక, ఆంధ్ర ప్రచారిణి, అనుబంధగ్రంథమాల, ఆంధ్ర భాషాభివర్ధని, లీలావతీ, ఆంధ్రవిజ్ఞాన భానూదయ, సుబోధినీ, ఆంధ్రసరస్వతీ, ఆంధ్రవాణీ రత్నమాల, ఆంధ్రగ్రంథరత్నమాల ఆయుర్వేదాశ్రమ గ్రంథమాల.

### వందనములు.

ఇందు దేశమాతను మ. రా. శ్రీ పోట్లూరి శ్రీ వెంకటేశ్వర్లుగారును; రవి, ఆంధ్రభాషాభివర్ధని, లీలావతి, ఆంధ్రవిజ్ఞాన భానూదయ, ఆంధ్ర సరస్వతీ గ్రంథరత్నమాల లను ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారును; త్రిలింగను లింగం పెదసుబ్బయ్యగారి కుమారుడు నాగభూషణముగారును; ఆంధ్రప్రచారిణి ఆంధ్రగ్రంథరత్నమాల లను దుగ్గిరాల వెంకటసుబ్బయ్యగారును న్యూయిండియా దినపత్రికను వీరపనేని శేషాద్రి ఆరెకపూడి రామశాస్త్రుల్లుగార్లును; దివ్యజ్ఞాన, విజ్ఞానవల్లరి, సుబోధిని, జ్ఞానప్రసాదిని ఆంధ్ర వాణీరత్నమాల లను దదధిపతులును ఉచితముగా నొసంగుచున్నారు. ఇందుకు వీరికి వందనములు. మాభాండాగారమునకు సగము ఖరీదునకిచ్చుచున్న ఆంధ్రభారతి, కృష్ణ, మానవసేవ, లీలావతి, సుబోధినీ సంపాదకులకును కొంతతగ్గించి యిచ్చిన ఆంధ్రపత్రిక, దేశమాత, రవి, వ్యవసాయ, ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలవారికిని కృతజ్ఞులము.

## శాశ్వతభవన ప్రయత్నములు.

ఈప్రయత్నమును జేయుటకు ముందుఁదగిన స్థలమును సంపాదింపవలసియున్నది. అందుకై ఈగ్రామకంఠములోని 17 సెంట్లు వైశాల్యముగల యొక స్థలమునకు దరఖాస్తు చేసితిమి కాని యదికొన్ని కారణములచేఁ గొట్టువడిపోయినది. మరల వేరొకస్థలముకొఱకుఁ బ్రభుత్వమువారికి దరఖాస్తు పెట్టితిమి. అదియయినవెంటనే భవననిర్మాణమునకుఁ బ్రయత్నింతుము. తగిన సహాయము కల్గునని మానమ్మిక.

## కృతజ్ఞత.

మాభాండాగారాభివృద్ధికిఁ బాటుపడుచు నమూల్య సహాయముం జేయుచున్న మాబాలవిద్యార్థి సంఘమువారి నెకపరి యిఁటసంస్మరింపవలయును. వారికీశ్వరుఁడు సర్వైశ్వర్యములం బ్రసాదించుగాక! అనురాగముతో లోటుపాటులు రాకుండ సంఘాభివృద్ధి నరయుమాయధ్యక్షులు వందనీయులు. గ్రంథముల నిండ్లకుఁదెప్పించుకొని పఠించుచు మాసోదరీమణులు మాకుఁగల్గించు ప్రోత్సాహమును మఱువఁజాలము. మాభాండాగారాభివృద్ధినిగోరుచు మాకుఁ బెక్కువిధములఁ దోడ్పడుచున్న దాసరి లక్ష్మీనారాయణగారు, దుగ్గిరాల రాఘవచంద్రయ్య చౌదరిగారు, తిపిర్నేని వెంకటరామయ్యగాగు మొదలగు మఱికొందఱకును గృతజ్ఞులము. భాండాగారపు స్థలమునకప్పీలు చేసినప్పుడు మాకు విశేషపరిచితులు కాకపోయినను రుసుము లేశమును బుచ్చుకొనక పనిచేసిన శ్రీయుత కరెడ్ల రామయ్య బి.ఏ., బి.యల్ గారి సహాయ్యమునిట స్మరింతుము.

మా భాండాగారమునకు రూ. 4-0-0 ల విలువగల యొకకుర్చీ నొసఁగిన శ్రీదుగ్గిరాల చిననరయసయ్యగారికిని, రు 15-0-0 విలువగల రెండుదేశపటముల నిచ్చిన దుగ్గిరాల శేషాద్రి నందగిరి హనుమంతరావుగార్లు వగ్గైరాలకును, రు 11-8-0 విలువగలయొక చినబీరువా,



డ్రాయరు కొన్నిపటములు ఇచ్చిన శ్రీ ఆరెకపూడి రామశాస్త్రుల్లగారికిని, రు 150-0-0 లు ముఖపత్రపు విలువగల 80 రామాయణములను 100 జగన్నాథీయములను అమ్మికొని ధనమును తీసికొనుటకు మాకొసంగిన శ్రీ నందగిరి వెంకటప్పారావు గారికిని, మా భాండాగారమునకుఁగావలసిన యుపకరణములను కూర్చుటలో మాకుఁదోడ్పడుచున్న మెర్నేని సీతారామయ్య గారికిని మాలెక్కలను దనిఖీచేసి సరిగానున్నట్లు ధ్రువపరచిన గొట్టిపాటి రామబ్రహ్మం అక్కినేని శేషయ్యగార్లకును వందనములు. మాకు గ్రంథములనుగాని, విరాళములనుగాని పత్రికలను గ్రంథమాలికలనుగాని యిచ్చియు ఇతరవిధముల సాహాయ్యముం జేసియుఁదోడ్పడుచున్న ఆంధ్రదేశమునందలి పండితులకు, గవులకు, భాషాభిమానులకు మనఃపూర్వకముగా నమస్కరించుచున్నాము. అన్నివిషయములందును మాకుమిక్కిలి తోడ్పడుచున్నట్టియు, కీర్తిశేషులైన దాసు శ్రీరాములు పండితులుగారి జ్ఞాపకార్థము మాగ్రామంబున స్థాపింపబడినట్టియు, డి. యస్. థియేటరు కంపెనీవారు మాయందు దయయుంచి రు 124-0-0 ల విలువగల 3 ప్రో. నోట్లను వసూలు చేసికొనుటకుఁగానిచ్చినారు. వందనములతో వానింగైకొనుచున్నాము. బత్రములు మొదలగువానిని వ్రాసి వ్రాతరుసుము సంపాదించియాధనముతో జక్కని యొక గడియారమును మాకుగొనియిచ్చిన యొకమహనీయునికి మావందనము లర్పించుచున్నాము.

---

## విజ్ఞాపనము.

---

ఆర్యులారా,

మా భాండాగారమును స్థాపించినది మొదలు ఈ మూఁడు సంవత్సరముల స్వల్పకాలములో మేము కావించిన కార్యములను, అభివృద్ధిని మీకు వినయపూర్వకముగా నివేదించితిమి. బాలసరస్వతి జ

న్మించినదాది పండితులు, కవులు, మహాకవులు, ప్రాజ్ఞులు, దేశాభిమానులు, భాషాభిమానులు, పెద్దలు, పిన్నలు, విద్యార్థులు విద్యార్థినులు మొదలగు నెల్లవారి యనుగ్రహముం బడిసి దినదినము నూతన వికాసముచే శోభిల్లుచున్నది. ఈకొలఁది కాలములలో మా భాండాగారమం దిన యభివృద్ధికి సంతసించుచున్నాము. 1500 గ్రంథములు కలవు. 28 వారపత్రికలు, దినపత్రికలు, మాసపత్రికలు, గ్రంథమాలికలు వచ్చుచున్నవి. అయినను మేము చేయవలసినపని యింకను జాలగలదు. ముందువత్సరమునుండి సంస్కృత గ్రంథములను సంపాదింప నెంచితిమి. పరీక్షలుచేసి బహుమతులనీయఁదలంచితిమి. ఇంకను బెక్కుదార కార్యములం చేయఁగుతూహలము కలదు.

ఈ గ్రామమునఁ బాఠశాలకుఁబోఁదగిన వయస్సునంగల బాలురలో నూటికి 65 గురును స్త్రీలలో 70 గురును జదువుకొను చున్నారు. స్త్రీవిద్యమంచి యభివృద్ధిలో నున్నది. ఈగ్రామము చంద్రాల, దింటకుఱ్ఱు, బొమ్మలూరు, నూజండ్ల, చిరిచింతల మొదలగు పెక్కు గ్రామములకు మధ్యనున్నది. ఈగ్రామములందుఁగల విద్యార్థులకును విద్యావంతులకును ఇంకను విశేషముగా దీనిమూలమున విద్యాదానము చేయవలయునని సంకల్పించితిమి.

ఇట్టి మాకుసొంతభవనము లేదు. పోషకులు లేరు సహాయులు లేరు. పండితులసాహాయ్యముకావలయును. మహాకవులయాదరణముకావలయును. రాజులయనుగ్రహము కావలయును. నూతనభవన నిర్మాణమునకు రు 3000-0-0 లును స్థలమునకు రు 1000-0-0 లును ఇతరోపకరణములకు రు 1000-0-0 లును మొత్తము రు 5000-0-0 లయినను గావలయునని పెద్దలు నిశ్చయించుచున్నారు.

కనుక దేశభిమానులరగు తమరెల్లరు మాకుశక్తికొలఁది యిచ్చి సాహాయముచేయుఁడు. రాజశేఖరులారా! మీయౌదార్యముంజూపుఁడు. జమీందారులారా! యీప్రతిష్ఠాపనమువలన లోకమునకుఁ గల్గు



చున్నలాభమును దలంచి మీకుఁదోఁచినదిండు. సరస కవిశేఖరులారా! మీగ్రంథములను మనోహర కావ్యములను ఇచ్చి యుపకారము చేయుఁడు. పండితులారా! మీసుకృతుల నొసంగుడు. గ్రంథకర్తలారా! మీగ్రంథముల నొసంగుడు. భాషాభిమానులారా! ధనమునో, గ్రంథములనో, మీకువచ్చు పత్రికలనో, గ్రంథమాలలనో, వస్త్రములనో, ఉపకరణములనో యేదితోఁచినది యిచ్చి ఈసంఘమును ప్రకాశవంతముగాఁజేయుఁడు. లోకోపకారులు కండు.

చిత్తగింపుఁడు.

అంగలూరు, 6—4—15.

ఇట్లు విన్నవించు విధేయులు,
కార్యనిర్వాహక సంఘము.

---

మూడవతరగతి చందాదార్లు.

1 యెర్నేని వెంకటరత్నంగారు
2 దుగ్గిరాల గోపాలస్వామిగారు
3 జక్కా వెంకట సుబ్బయ్యగారు
4 ఆరెకపూడి సత్యనారాయణగారు

ఈక్రింది భాషాభిమానులొసంగిన విరాళములను వందనపూర్వకముగా నందుకొనుచున్నాము.

| | | |
|---|---|---|
| 1 ఆరెకపూడి కాశిగారు | అంగలూరు | రు 1-0-0 |
| 2 దుగ్గిరాల వెంకట సుబ్బయ్యగారు | ... | 1-0-0 |
| 3 దుగ్గిరాల వెంకటప్పయ్యగారు | ... | 0-8-0 |
| 4 దుగ్గిరాల రాఘవచంద్రయ్యగారు | ... | 0-8-0 |
| 5 లింగం నారాయణరావుగారు | బొమ్మలూరు | 0-8-0 |
| 6 యెర్నేని సుబ్రహ్మణ్యంగారు | అంగలూరు | 0-6-0 |
| 7 ఆరెకపూడి పెదమల్లయ్యగారు | ... | 0-8-0 |
| 8 దుగ్గిరాల రామచంద్రయ్యగారు | ... | 0-8-0 |
| 9 యెర్నేని శేషయ్యగారు | ... | 0-8-0 |

| | | |
|---|---|---|
| 10 ఆరెకపూడి లక్ష్మీపెరుమాళ్లుగారు | ... | 0_8_0 |
| 11 ఆరెకపూడి బ్రహ్మయ్యగారు | ... | 0_8_0 |
| 12 తిపిర్నేని వెంకట నర్సుగారు | ... | 0_8_0 |
| 13 కొల్లి నాగభూషణంగారు | ... | 1_0_0 |
| 14 ఆరెకపూడి చినమల్లయ్యగారు | ... | 0_6_0 |
| 15 గొట్టిపాటి పెదనాగభూషణంగారు | ... | 0_4_0 |
| 16 బాల విద్యార్థులవల్ల | ... | 29_7_0 |
| 17 లక్కరాజు శంకరరావుగారు | ... | 3_0_0 |

వివాహకట్నముల నొసగిన వీరికి మావందనములు

| | | |
|---|---|---|
| దుగ్గిరాల పురుషోత్తంగారు | ... | 1_0_0 |
| తిపిర్నేని సుబ్రహ్మణ్యంగారు | ... | 1_0_0 |

---

ఈక్రింది వారీ క్రిందనుదహరించిన విలువగల గ్రంథములను దయతో మాకొసంగిరి.

| | పేరు. | కాపురము. | పుస్తకములు. | వెల. |
|---|---|---|---|---|
| మ.రా.శ్రీ | విన్నకోట వెంకటకృష్ణారావుగారు. | చంద్రాల. | 4 | రు 4_2_0 |
| ,, | జ్ఞానమాంబగారు | పడమటిలంక | 9 | రు 1_7_0 |
| ,, | పత్రి సుబ్బారావుగారు | రాజమండ్రి | 2 | రు 0_7_0 |
| ,, | విన్నకోట వెంకట్రామయ్యగారు | చంద్రాల | 1 | రు 1_0_0 |
| ,, | చెరుకూరి వెంకటసుబ్బయ్యగారు | పెరిసేపల్లి | 6 | రు 1_10_0 |
| ,, | ములుకుట్ల వెంకటసుబ్బరామయ్యగారు | అంగలూరు | 29 | రు 4_13_3 |
| ,, | చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు | బందరు | 3 | రు 1_6_0 |
| ,, | నందగిరి వెంకటప్పారావుపంతులుగారు | అంగలూరు | 60 | రు 16_13_9 |
| ,, | దాసరి లక్ష్మీనారాయణగారు | ,, | 3 | రు 1_13_0 |
| ,, | పొట్లూరి వెంకటదాసయ్యగారు | దింటకుర్రు | 1 | రు 0_4_0 |
| ,, | మధిర సుబ్బన్న దీక్షితులుగారు | రాజమండ్రి | 1 | రు 0_4_0 |
| ,, | మానవసేవ పత్రికాధిపతిగారు | ,, | 9 | రు 1_8_6 |
| ,, | త్రిపురనేని రామస్వామిగారు | అంగలూరు | 9 | రు 6_4_0 |
| ,, | ముడియం సీతారామరావు | రాజమండ్రి | 2 | రు 2_0_0 |
| ,, | వడ్డాది సుబ్బారాయుడుగారు | ,, | 5 | రు 2_15_0 |
| ,, | శ్రీపాద కృష్ణమూర్తిగారు | ,, | 1 | రు 0_12_0 |



| | | | | |
|---|---|---|---|---|
| మ.రా.శ్రీ | ఒంటెద్దు నాగయ్య అండుసన్సువారు | ,, | 5 | రు 1_4_0 |
| ,, | అయ్యగారాజు బాపిరాజుగారు | ,, | 2 | రు 1_2_0 |
| ,, | రావుబహద్దరు కం. వీరేశలింగంపంతులుగారు | ,, | 66 | రు 9_0_0 |
| ,, | నందగిరి శేషగిరిరావుగారు | అంగలూరు | 1 | రు 0_14_0 |
| ,, | భమిడిపాటి అయ్యప్పశాస్త్రిగారు | సిద్ధాంతము | 1 | రు 0_4_0 |
| ,, | దావులూరి నాగయ్యగారు | పసుమర్రు | 6 | రు 3_5_0 |
| ,, | దుగ్గిరాల రాఘవచంద్రయ్యగారు | అంగలూరు | 8 | రు 8_4_0 |
| ,, | దుగ్గిరాల సీతారామయ్యగారు | అంగలూరు | 2 | రు 1_0_0 |
| ,, | లీలావతీ నకలాసమాజమువారు | రాజమండ్రి | 1 | రు 1_0_0 |
| ,, | దుగ్గిరాల శే. నరసయ్యగారు | అంగలూరు | 1 | రు 0_2_0 |
| ,, | చిల్లరిగె యోగానందయ్యగారు | ,, | 1 | రు 0_4_0 |
| ,, | దుగ్గిరాల వెంకటప్పయ్యగారు | ,, | 1 | రు 0_6_0 |
| ,, | యెర్నేని సుబ్రహ్మణ్యంగారు | ,, | 1 | రు 1_0_0 |
| ,, | కాశినాధుని వీరమల్లయ్యగారు | ఏలూరు | 15 | రు 16_8_0 |
| ,, | కారుపల్లి శివరామయ్యగారు | కొరటగిరి | 5 | రు 1_10_0 |
| ,, | ఆంధ్రప్రచారిణి గ్రంథమండలివారు | నిడదవోలు | 12 | రు 3_2_6 |
| ,, | బ్రహ్మసమాజమువారు | కాకినాడ | 3 | రు 1_12_0 |
| ,, | ఆరెకపూడి కోటయ్యగారు | అంగలూరు | 5 | రు 2_4_0 |
| ,, | కర్రా వెంకటరత్నంగారు | ఏలూరు | 3 | రు 1_8_0 |
| ,, | కోన సీతారామరావుగారు | బందరు | 1 | రు 1_8_0 |
| ,, | ఆరెకపూడి మహాలక్ష్మమ్మగారు | అంగలూరు | 1 | రు 0_1_6 |
| ,, | కాజ రంగయ్యగారు | పసుమర్రు | 16 | రు 10_14_0 |
| ,, | వీరపనేని శేషాద్రిగారు | అంగలూరు | 1 | రు 2_9_0 |
| ,, | చెలసాని నాగభూషణంగారు | ,, | 5 | రు 2_4_0 |
| ,, | బాలవిద్యార్థిసంఘము | ,, | 82 | రు 58_12_0 |
| ,, | వేదం వెంకట్రాయశాస్త్రిగారు | మద్రాసు | 2 | రు 3_0_0 |
| ,, | ఆరెకపూడి మల్లయ్యగారు | అంగలూరు | 1 | రు 0_2_0 |
| ,, | గొట్టిపాటి రామబ్రహ్మంగారు | ,, | 1 | రు 1_8_0 |
| ,, | రెంటాల వెంకటసుబ్బారావుగారు | మద్రాసు | 3 | రు 2_0_0 |
| ,, | తిపిర్నేని మద్దిరామయ్యగారు | అంగలూరు | 1 | రు 0_8_0 |
| ,, | పర్వతనేని భూషయ్యగారు | నూజెళ్ళ | 3 | రు 4_0_0 |
| ,, | దుగ్గిరాల వెంకటసుబ్బయ్యగారు | అంగలూరు | 7 | రు 6_7_0 |
| ,, | ఆరెకపూడి రామశాస్త్రుల్లుగారు | ,, | | రు 31_2_0 |

---

ఈ భాండాగారముపై గొప్పవా రొసంగిన
యభిప్రాయములలోఁ గొన్ని.—

---

మ. రా. శ్రీ ప్రబోధినీపత్రికాధిపతులు వడ్డెపాటి నిరంజనశాస్త్రిగారు.

మొట్టమొదట కొలఁది గ్రంథములచేతను, గొలఁది సాంఘికులచేతను బ్రారంభింపబడినను ఈగ్రంథభాండాగారము సర్వవిధముల నానాఁటికి వృద్ధినొందుటజూడ మిగుల శ్లాఘనీయముగ నున్నది. ఇందలి సాంఘికులలోని విద్యార్థులుగూడ విద్యాసంపాదనయందు మిగుల జాగరూకులై యభివృద్ధి బొందుచున్నటుల గానిపించుచున్నారు. ఇంకను పోషకులు వృద్ధియయిరేని స్వల్పకాలములో దగిన భవననిర్మాణము గాగలదని నమ్ముచున్నాను.

వడ్డెపాటి నిరంజనశాస్త్రి,
12—11—1914. ప్రబోధినీ పత్రికాధిపతి. (అని వున్నది)

---

మ. రా. రా. శ్రీ కె. రామయ్యగారు, } ప్లీడర్లు, గుడివాడ డిస్త్రిక్టు మునసబ్ కోర్టు.
" పి. ఆనందరావుగారు, }

Every thing that we find here is very interesting and satisfactory. We feel bound to express that this association is an example to even civilized people living in towns.

(*Sd*). **K. Ramayya.**
*20—11—13.* (*Sd*). **P. Ananda RAO.**

---

మ. రా. రా. శ్రీ పి. యన్. యల్. నరసింహాచారియర్ అవరఘుల్
గారు, బి.ఏ., డిప్యూటీకలెక్టరు, గుడివాడ.

Welcome! friends! and welcome comrades:
Be ye rich or be ye poor.



Here is Treasure of the mind.
Enjoy it. Here, in Angalur.

(*Sd*). **P. N. L. N.**

---

మద్రాసు ప్రెసిడెన్సీ కలాశాలలో ఎం. ఏ., పరీక్షకు చదువుచున్న
మ. రా. రా. శ్రీ కాట్రగడ్డ శేషాచలంగారు.

I had the good fortune of seeing this club at Angalur and I am very much pleased with the work it is doing in advancing the material condition of the villages of our circars......I do not hesitate in saying that it deserves much help from the magnanimous rich of our parts.

*21—5—14.* (*Sd*). **Katragadda Seshachelam.**

---

గవర్నమెంటు శానిటరీ యిన్‌స్పెక్టరుగారగు
మ. రా. రా. శ్రీ పి. ఆర్. సుబ్రహ్మణ్యయ్యర్ గారు.

I have the happiness to visit this capacious library. It contains books of different descriptions freely distributed to members and non members of both sexes. In a village like this it is a novelty. That the Secretary Mr. D. Purniah has devoted so much of his time and his real interest is much to be admitted. Surely this institution deserves every encouragement in every way.

(*Sd*). **P. R. Subrahmanyayyer,**
*25—7—14.* *Govt. Sanitary Inspector.*

---

సుప్రసిద్ధులును, ఆంధ్రపత్రికానిర్వాహకులలో నొకరును అగు
ఆ. నారాయణరావుగారు.

నేడు బాలసరస్వతీ పుస్తకభాండాగారమును జూచుభాగ్యము కలిగినందుకు సంతసించుచున్నాను. ఈభాండాగారము కొలదికాలము క్రిందటనే స్థాపింపబడినను మనఆంధ్రదేశములోని ముఖ్యమగువానిలో నొకటిగ జేసి యింతప్రాముఖ్యమునకు దీసికొనివచ్చిన యాజమానులు మిక్కిలి కొనియాడదగియున్నారు. ఇట్టిభాండాగార మొక బందరునకు మాత్రమేగాక మనయాంధ్రదేశమునకంతకును నాభరణముగనున్నది.

22—11—14. ఆ. నారాయణరావు, (అనివున్నది.)

---

బందరు జాతీయకళాశాలాధ్యక్షులగు
మ.రా.రా॥శ్రీ కోన సీతారామారావు, ఎం.ఏ.

ఈబాలసరస్వతీ పుస్తక భాండాగారమును దర్శించుభాగ్యము నేడునాకు కలిగినందులకు మిక్కిలి సంతసించుచున్నాను. ఇందుండు పుస్తకముల సంఖ్యయు, వానినుంచు క్రమపద్ధతులునుజూడ యీభాండాగారమును నిర్వహించు యాజమానులు శ్లాఘాపాత్రులని దోచకమానదు. ఇట్టి భాండాగారములు మన ఆంధ్రదేశమున తాలూకాకు 10-15 ఉన్నయెడల దేశమత్యంత శీఘ్రకాలములో మహోన్నతదశకు వచ్చుటకు సందేహములేదు. ఇట్టి ఉపయోగకరమగు ప్రతిష్ఠాపనవలన కలుగు లాభములను యీపురవాసులు సంపూర్ణముగ యనుభవించెదరని నమ్ముచున్నాను.

22—11—14. కోన సీతారామారావు. (అనివున్నది.)

---

# ఉద్దేశములు.

1. బాలికలకును బాలురకును విద్యయందుఁ బ్రోత్సాహముఁ గల్గించుట. పరీక్షించి బహుమతు లిచ్చుట.

2. గ్రంథములను, వార్తాపత్రికలను సంపాదించి యందఱకును ఉచితముగాఁ జదువనిచ్చుట.

3. ఉపన్యాసకులను, విద్వాంసులను బ్రార్థించి జ్ఞానదాయకములగు యుపన్యాసముల నిప్పించుట.

4. మానసోల్లాసకరము లైనట్టియు శరీరసాధకము లైనట్టియు ఆటలను ప్రోత్సాహపరచుట.

5. నీతిబోధకము లైనట్టియు, దేశాభివృద్ధికరము లైనట్టియు వ్యాసములను, బత్రికలను, పుస్తకములను వ్రాయించి అచ్చువేయించి యెల్లరకుఁ బంచిపెట్టుట, విక్రయించుట.

6. ఇంటికిఁ గ్రంథములఁ దీసికొనిపోవువారియొద్ద స్వల్పమగు చందాను తీసికొని భాండాగారమును పోషించుచు చందాదారులకు లాభముఁ జేయుట,

7. స్త్రీలకుఁ గోరినగ్రంథముల నుచితముగా నిండ్లకు జదువనిచ్చి స్త్రీవిద్యను బ్రోత్సాహపరచుట మొ॥

8. బీద విద్యార్థుల కుచితముగా విద్య చెప్పించుట. రాత్రిపాఠశాలలు స్థాపించుట.

9. తాళపత్రగ్రంథములను సంపాదించి అందుఁ బ్రసిద్ధములగు వాని ముద్రించుట.

10. ఆంధ్రదేశోద్ధారణమునకై జీవితము ధారవోసిన మహామహులను కవులను స్మరించుచు వారి జ్ఞాపకార్థ మేదేని చేయ శక్తికొలఁది బ్రయత్నించుట మొ॥

---

# బాలసరస్వతీ పుస్తకభాండాగార

# ధర్మసంఘము,

## అంగలూరు.

నవీనయుగము ప్రారంభమయినది. దేశోద్ధారకమగు నొక నూతనమారుతము ప్రచండమై నిరాఘాటమై హిందూదేశాంతరిక్షమున ప్రవహించుచున్నది. దేశమునందెల్ల యెడల, దేశాభిమానము, దేశోపకారకరణాభిలాష, సంస్కరణరతి, ప్రబలుచున్నవి. నవీనశాస్త్రములు వెలువడుచున్నవి. కవులు నవీనగ్రంథములు వ్రాయుచున్నారు. నవీనవాదములు, నవీనభావములు మొలకలెత్తుచున్నవి. దేశీయు లెల్లరును దేశము నుద్ధరింపవలయునని కంకణముకట్టుకొనుచున్నారు. దేశసేవకసంఘములు బయలుదేఱుచున్నవి. ఇట్టి తరుణములో దేశమును ద్వరలో నత్యున్నతస్థితికిఁ దేఁగల సాధనములకొఱకు దేశీయులెల్లరు నేకగ్రీవముగా వెదకుచున్నారు. దేశమున కెల్లను నూతనవికాసము, నూత్నసంపదలు, నూతనతేజమును సమకూర్చి జీవకళనుగూర్పఁజాలిన శక్తి దేశీయులవిజ్ఞానమును విద్యను బెంపొందించుటయం దిమిడియున్నవి. దేశీయులు విద్యావంతులయినప్పుడే దేశము జీవకళాసంశోభితమై సర్వవిధములఁ ద్వరలో నభివృద్ధిఁగాంచును.

భాండాగారములు దేశాభివృద్ధికి సర్వవిధములఁ దోడ్పడునని విద్వాంసులెల్లరును అంగీకరించియున్నారు. భాండాగారముల సాహా

య్యమువలన దేశమునఁ బరపతిసంఘములను విశేషముగా స్థాపించవచ్చుననియు స్థానికస్వపరిపాలనాసక్తిని జనులకుఁగల్గించి సుశిక్షితులనుజేసి దేశమును మహోన్నతస్థితికి దేవచ్చుననియుఁ గొందఱు చెప్పుచున్నారు. దేశముయొక్క రాజిక, నైతిక, ఆర్థిక, సాంఘికధర్మముల విశేషవ్యాప్తికి భాండాగారము లత్యంతసాహాయ్యమును జేయును. దేశీయుల మనస్సులంగల పూర్వాచారపరాయణత్వమును, సంకుచితభావములను, నిరుత్సాహము, స్వప్రయోజనపరత్వము, దేశారాధనజీవనము చేయనొల్లకుండుట మొదలగుభావములను నశింపజేయుటకును, విద్యార్థుల దుస్సాంగత్యమును నిర్మూలముచేసి సన్మార్గమునకు ద్రిప్పుటకును భాండాగారములు చాలఁదోడ్పడును. అనవసరప్రసంగాభిలాష, సోమరితనము, కాలదుర్వినియోగము, స్వీయకార్యపరాఙ్ముఖత, దుస్సాంగత్యము మొదలగు దుర్గుణములు క్రమముగా దొలఁగిపోవుటయు, కాలమును సద్వినియోగముచేయుట, దేశారాధనజీవనమున కుత్సహించుట, కర్తవ్యమెఱిఁగి నిర్వర్తించుట, మొదలగు సద్భావము లంకురించుటయు భాండాగారములున్న స్థలములయం దెల్లెడలను స్వాభావికముగా సంభవించుట యనుభవపూర్వకము. గ్రంథ పఠనముచే దేశీయులు విద్యావంతులును, శాస్త్రజ్ఞులును అగుట మన మెల్లరము నెఱిఁగిన విషయమే. ఈవిషయమున బాశ్చాత్యదేశము లెంత యభివృద్ధినందినది యాదేశములకుఁ బోయి చూచిన విశదమగును.

ఆ యీ విషయములం గమనించి యాంధ్రులును భాండాగారసంస్థాపనమున విశేషశ్రద్ధం దీసికొనుచున్నారు. ఆంధ్ర దేశమున వివిధభాగములయందు దినదినము నూతన భాండారములు జన్మించి నూతనకళలతోను, నూతనతేజముతోను దినదినాభివృద్ధినందుచున్నవి. సర్వవిషయములందును దేశీయుల విజ్ఞానమును బెంపొందుచున్నవి. ఇంతమేల భాండాగార సమస్య యాంధ్రదేశము నెల్లను గదల్చివైచుచున్నది. ఆంధ్రుల హృదయములనెల్ల సర్వభాగములందును, రాజిక, నైతిక సాంఘిక సమస్యలు వ్యాపించి దేశమును జలింపఁజేయుచున్నవి. తీవ్రసంక్షోభము కల్గి దేశము కదలిపోవుచున్నది.



ఆ యా విషయములను మున్నుగనే గ్రహించి మేమును మా గ్రామమున బాలసరస్వతీ పుస్తకభాండాగారమను పేర నొక భాండారమును స్థాపించితిమి. స్థాపించినదాది యీ మూడు సంవత్సరములలో మాశక్తికొలఁది దదభివృద్ధికై పాటుపడితిమి. బాలసరస్వతి బాలురయు, విద్వాంసులయు, స్త్రీలయు, పిన్నలు, పెద్దలు, విద్యార్థులు మొదలగు సర్వజనులయొక్కయు జ్ఞానాభివృద్ధికిఁ జేతనైనంతవఱకుఁ దోడ్పడినది. అయినను, జదివి విశేషజ్ఞానమును బొందవలయునను సంకల్పముగల విద్యావంతులు తప్ప ధనవంతులు వివేషముగా లేకపోవుటచే మా సంకల్పము సంపూర్ణముగా నెఱవేరలేదు. ప్రభుత్వమువారి తోడ్పాటు లేకుండుటచే మన భాండాగారముల పోషణము మఱింత కష్టసాధ్యమగుచున్నది.

కొలఁదికాలమునుండియు ఆంధ్రదేశమునకెల్ల ఆదర్శముగా నుండదగిన యొక చక్కని భాండారము (Model Library) ఉండవలయునని మన పెద్దలలో చాలమందికిఁ బొడగట్టినది. ఈ కార్యము విశేషధనముకలవారికి గాని సాధ్యముకాదు. అందుచే నింతవఱ కెవరును ఈ పనికిఁ బూనుకొని తీవ్రప్రయత్నము చేయ నారంభింపలేదు. ఆదర్శపాత్రమగు భాండాగారమునకు సేవకులుండవలయును. ఉద్యానవన ముండవలయును, ఫుట్ బాలు, టెన్నిసు, బాడ్మింటన్ మొదలగు ఆటలకు వసతులుండవలయును. ఆంధ్రమున సంస్కృతమున సర్వగ్రంథములను, ఆంగ్లభాషయందు మనకుఁ గావలసినంతవఱకు ముఖ్యమైన యుద్గ్రంథములు నుండవలయును. ధర్మభాండారములలో వివిధగ్రంథపఠనము, శాస్త్రపరిశోధనము మొదలగు కార్యములను జేయఁగోరి దేశసంచారముచేయు విద్వాంసులకును, దూరదేశాగతులకును బసకు భోజనమునకు గృహములు కావలయును. భాండాగారకునికిఁ గూడ వసతి కల్పింపవలయును. బాలురను బాలికలను ఆకర్షించుటకు దగిన సామగ్రి యుండవలయును. వారికి నానావిషయములను బోధించి జ్ఞానశోభితులనుగాఁ జేయుటకుఁ దగిన బోధకు

లుండవలయును. భాండాగారవిషయములను విరివిగాఁజర్చించు పత్రికలుండవలయును. వానిని ముద్రించు ముద్రణాశాల యుండవలయును. రమ్యమగు నుద్యానము, వృక్షవాటికలు, సరోవరము లేకున్నచో హిందూదేశసంస్థలు ధర్మభాండారములు మొదలగు ప్రతిష్ఠాపనములు హృదయాకర్షణములు కాఁజాలవనియు హిందూదేశీయభవనముల పరిసరముల కివియ మూల్యాలంకారములనియు ప్రొఫెసరు గెడ్డెసుగారు తమ యుపన్యాసములలో సూచించియున్నారు. ఈ కార్యములను నెఱవేర్చుటకు లక్షరూప్యములయినను జాలవనుట యతిశయోక్తి కాఁజాలదు.

ఈకార్యముయొక్క సాధకబాధకములను బూర్ణముగాఁ జర్చించితిమి. మాకు విశేషధనము లేదు. గొప్ప పలుకుఁబడిలేదు. ఈ వఱకు గొప్పధనవంతులుగాని జమీందార్లుగాని మాకు విశేషసాహాయ్యమును జేయలేదు. చేయబూనినపనియో శక్తికిమించినది. విశేషపరిశ్రమలభ్యము. పరిస్థితులన్నియు నననుకూలములు. అయినను ఒకవిషయము కలదు. మాయూరనున్న యౌవనులు విశేషోత్సాహము కలవారు. వారివిద్యాభిలాష మెండు. పెక్కుమంది బాలురు, విద్యావంతులు, కవులు, భాషాభిజ్ఞులు దినదినము మమ్ము నూతన గ్రంథములఁ దెమ్మని కోరుచున్నారు. భాండారమునందలి గ్రంథములు చాలలేదు. వారివాంఛలను మేము దీర్పఁజాలకున్నారము. దినదినము క్రొత్తగ్రంథములను దెప్పించితిమి. చాలలేదు. కావ్యములను దెప్పించితిమి. చాలలేదు. శాస్త్రములను సంపాదించితిమి. చాలలేదు. పురాణములు, ప్రబంధములు, నాటకములు, వ్యాకరణములు, విమర్శగ్రంథములు అన్నియు మాశక్తికొలఁది సంగ్రహించితిమి. చాలలేదు. ఆపండితులయు బాలురయు వాంఛలు సక్రమములనియు న్యాయములనియు గ్రహించితిమి. వారియాశలు తీర్పఁదగినవియుఁ బవిత్రమైనవియునని గ్రహించితిమి. అవసరము మమ్మీయుత్కృష్టకార్యమునకు బురికొల్పినది. ఇట్టి తరుణములో న్యాయమయిన వారివాంఛలను దీర్చుటకు మాశక్తిచాల



దని యూరకుండుటకంటెఁ బ్రయత్నించి శక్తికొలఁది శ్రమచేసి యప్పటికిని సాధ్యము కాకున్నచో నూరకుండుట ధర్మమని ఈ విషయమున సాహసించితిమి.

ఇంకొక విశేషము కలదు. మాగ్రామమునఁ జదువుకొనఁదగిన వయస్సునన్న బాలురలో నూటికి 65 గురును బాలికలలో నూటికి 70 గురును బాఠశాలలకేగి చదువుకొనుచున్నారు. ఇట్టి విద్యార్థులు విద్యార్థినులు మొత్తము ఏడెన్మిదివందలు కలరు. వీరికెల్లఱకును మా భాండారము మూలమున విశేష లాభమును గూర్పఁదలఁచితిమి. మా గ్రామము పెక్కుగ్రామములకు మధ్యనున్నది. నాల్గుబాటలకు గూడలిగానున్న స్థలములో భాండాగారమునుంచితిమేని మా యంగలూరునకు మాత్రమేగాక బొమ్మలూరు, గుడ్లవల్లేరు, నూజెళ్ళ, చిరిచింతల, కుచ్చికాయలపూడి, పెంజెంద్ర, కల్వపూడి, దింటకుఱ్ఱు, సిద్ధాంతము, వేల్పూరు, చవుటపల్లి, చంద్రాల యీగ్రామము లన్నిటికిఁగూడ విశేషలాభము గల్గఁగలదు. ఈస్థలములలోఁగల చందాదార్లకు నవుకరుల మూలముగా గ్రంథముల నందఁజేయుటయు మరలఁ దెప్పించుకొనుటయుఁ గల్గఁగలదు. ఈగ్రామములన్నియు నిచ్చటికి సుమారు మూడుమైళ్ళలోనే యుండుటచేతను జాలభాగము మైలుమైలున్నరలోనే యుండుటచేతను ఈకార్యము సులువుగా నెఱవేరును.

కావున మాయుద్దేశములప్రకారము కొంతకుఁ గొంత యీకర్తవ్యమును నిర్వర్తించుటకు ఈక్రింది ధనము కావలయును.

| | | |
|---|---|---|
| స్థలమునకు | రు | 1500-0-0 |
| భవనమునకు | | 4000-0-0 |
| ఉపకరణములకు | | 1000-0-0 |
| భోజనవసతిగృహముల నిర్మాణమునకు | | 1500-0-0 |

| | |
|---|---|
| కందుకక్రీడాదులకు | 1000-0-0 |
| పరిషత్తునకు | 2000-0-0 |
| సంస్కృతాంధ్రగ్రంథ సమీకరణమునకు | 3500-0-0 |
| రాత్రిపాఠశాలకు | 1000-0-0 |
| తాళపత్రగ్రంథములకు | 1000-0-0 |
| భాండాగారము సర్వకాలములను నిర్విఘ్నముగా జరుగుటకు మూలధనము | 3500-0-0 |
| మొత్తము ... | 20000-0-0 |

ఈమొత్తము చాలాదక్కువగా వేయఁబడినది. ఇందుఁ దాళపత్రగ్రంథములకు సరియైన ప్రతిఫలమీయవలయుననినను, ప్రాచీనఅముద్రిత గ్రంథముద్రణమునకు దొరఁకొనినను మఱి యైదువేలయినను గావలయును.

రాత్రి పాఠశాలను ఈవఱకే స్థాపించితిమి. బహుమానములనిచ్చుట బీజప్రాయకముగా నేర్పడినది. శాఖాసంఘములను ద్వరలో స్థాపింపబూనితిమి. సమగ్రాంధ్రగ్రంథపట్టిక నొకదానిని సిద్ధముచేయు తలంపుగలదు. భారము నానాటికి నధిక[stain]గుచున్నది. విషయము దుర్భరమనియు మీసహాయ్య మత్యవసరమ[stain] చెప్పుటయుఁ బునరుక్తికాజాలదు. చేయఁబూనిన కార్యమును గమనించి తమరెల్లఁరు దగినసాయమునుజేయక పోవరనియు సత్కార్యమునకుఁ బూనుకొనువారికిఁ దగిన చేయూతనీశ్వరుఁ డొసంగకుండఁడనియు నమ్మి ఈపనికి సాహసించితిమి. పరిస్థితుల నుల్లంఘింప నిశ్చయించితిమి. మీకృపాపాత్రులము కాఁగోరితిమి. ఇందుకుఁగాను మాసంచారప్రతినిధులను మీకడకుఁ బంపు



చున్నాము. సంస్కృతాంధ్రాఙ్గ్లేయ గ్రంథములనిచ్చియు తాళపత్రగ్రంథములను, బత్రికల ననుగ్రహించియుఁ మీకుఁదగిన చందాలను విరాళములనొసంగియు, మీకుమీకు దోచినయెల్లవిధములను దోడ్పడియు మాపనికిఁ జేయూతనొసంగి మమ్ము సఫలీకృత మనోరథులం జేయుదురని మిమ్ము ప్రార్థించుచున్నాము.

ఇట్లు విధేయులు,

త్రి. గోపాలకృష్ణయ్య, కార్యదర్శి.

అడ్డుమిల్లి గోపాలకృష్ణయ్య
పర్వతనేని మల్లిఖార్జునుడు
మల్లెల శివరామకృష్ణయ్య
లింగం నాగభూషణము
} సభ్యులు.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

Scott. II—8 (a)—160,004—16-1-17.

# NOTES.



Home (Edn) Deptt

<u>Subject</u> - Requesting free supply of all official publications of this Govt & the Govt of India available at the Press ~~for sale~~.

pp1-3 of CNos 580B, 587B} From the Asst. Secretary, Balasaraswati Lib, Kistna District, dated 2.7.1917.

<u>For the Registrar.</u>

(R) In G.o. No 791 Home (Edn), dated the 14th June 1917, the Govt. sanctioned the free supply to the Balasaraswati Library, Kistna Dt, of the Telugu translations of (1) Legislative Proceedings, Acts, Enactments etc., (2) the Grant-in-aid Code (3) the Educational Rules (4) Scheme of work in Secondary, Elementary and training Schools, & (5) such tracts as (a) Catechism of plague (b) a lesson on malaria etc.

p1 cf. 2. The (Asst) Secretary of the Library in acknowledging the receipt from the S. G. P of Telugu translations of four publications, says that he expected to receive a larger number of official publications

pp2-3 cf. in Telugu and requests that, if Telugu translations of publications are not available all official publications in <u>English</u> of the Govts of Madras and India, may be supplied free to the Library.

pp1-2. (R) 3. It will appear from the Secretary's letter on pp1-2 of G.o. No 791 Home (Edn) the 14th June 1917, that the Library conta

only Telugu works and that the Secretary requests the free supply of only the Telugu translations of Official publications. The Official publications now applied for, are not therefore likely to be of much use to the library. The application may, it is submitted, be refused.

4. A draft order is submitted for approval.

V.C.S. 17.7.17

T.L. 17.7.17

Though the Library might have latterly acquired some books in English, its character does not seem to have changed. It remains essentially a Telugu library. Please see its rules & other pamphlets in f.p. 791 Home (Edn.) of 14.6.17. Draft may issue.

(R)

[illegible] 19.7.17 Sec.

[illegible] 20/7/17

Bn. B 23

Gott. II-10 (b)—1-17.

Home (Edn) DEPARTMENT.

**Books and publications**

Informing the Secretary, Balasaraswati Library, Angalur, Kistna district, that Govt. regret their inability to sanction the free supply to the Library of the official publications other than those already sanctioned

(R) READ AGAIN G.O. No. 791 Home (Edn) dated 14 . 6 . 1917.

" " " " ............, " ............ 191 .

READ ALSO :—

p. 1 C. No. 550 B From the Asst. Secy. Balasaraswati Liby. .........., dated 2 . 7 . 1917.

pp 2-3 c/ " 587 B " " do ..........., " do , " 2 - 7 - 1917.

" " ............, " " ..........., , ............, " .......... 191

**ORDER.** No. 959, dated 20 . 7 . 1917.

Mis

The (Asstt.) Secretary, Balasaraswati Library, Angalur, Kistna district, is informed that the Govt. regret that they are unable to sanction the supply, free of charge, to the Library, of official publications other than those already sanctioned in G.o. No. 791 Home (Edn), dated the 14th June 1917.

(R)

To

The (Asstt.) Secretary, Balasaraswati Library, Angalur, Kistna Dt.

VCP 17.7.17

T.R. 17.7.17

[illegible] 19.7.17

[illegible] 20/7/17

When given for copying
When copied
When examined
When signed
191

Read again G.O. No. 191 . , dated

Current No.

Enclosures to C. No.

Order of Government .. .. .. A A A A A A A

Letter of Government.

Statement with ditto.

Papers not filed up, being meant for despatch in original.

*N.B.*—
A = Copy in full.
B = Not to be copied.
P = Copy abstract only.
Q = Copy heading only.